ఆర్య విజ్ఞానం—౯ ప్రచురణం-౧౦

భారతీయ శకములు

గ్రంథకర్త అండ్ ప్రకటనకర్త:

కోట వెంకటాచలం

గాంధినగరం :: విజయవాడ-2

అద్వైతబోధినీ, నిర్విచార జీవనం, బ్రహ్మాండసృష్టి విజ్ఞానం, మానవసృష్టివిజ్ఞానం, కలిశకవిజ్ఞానం, ఆభాసక్రైస్తవం, ఆంధ్రులెవరు? జంబూద్వీపం, ధృవనివాసఖండనం, భారతీయశకములు, గుప్తరాజులెవరు?, అగ్నివంశపు రాజులు, అశోకునికాలము ఇత్యాది గ్రంథముల గ్రంథకర్త:

వికృతి సంవత్సర ఆశ్వయుజ మాసము

కలి 5050 క్రీ. శ. 1950 అక్టోబరునెల

వెల 2-8-0

హక్కులన్నియు
గ్రంథకర్తకే

ప్రథమముద్రణ
1000 ప్రతులు

*

శుద్ధపత్రము

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
7	26	మానవ సంవత్సరమున	మాన సంవత్సరమున
9	23	ప్రమాణ	సప్రమాణ
56	28	జ్యోతిర్విద్యా భరణము	జ్యోతిర్విదా భరణము
60	25	రాజులను	రాజులవని
61	13	అంతమంచిదని హైకోర్టు	అంత మంచిదని
	14	న్యాయమూర్తిగా పనిచేసిన	
76	10	9	2

*

సాహిణీ ప్రెస్, విజయవాడ - 3

IPL-A128 B29

విషయసూచిక

*

పీఠిక	...	1
గ్రంథ ప్రారంభం	...	5
కాలమానము	...	6
శకములు	...	8
ఇప్పుడు లెక్కింపబడగిన శకములు	...	9
౧. యుధిష్ఠిర శకము	...	10
౨. కలిశకము	...	,,
భారత యుద్ధకాలము	...	15
3. జయాభ్యుదయ యుధిష్ఠిరశకము	...	16
౪. యుధిష్ఠిరకాలశకము	...	,,
౫. మాలవశకము	...	17
౬. సెరసుశకము	...	,,
౭. శ్రీ హర్ష శకము	...	21
అలెగ్జాండరు దండయాత్ర	...	22
గుప్తవంశ కథనం	...	26
గుప్తరాజుల శాసనములు	...	27
మాలవగణ శకము	...	29
మాల్వాకాష్ట్రి ప్రాచీన చరిత్ర	...	34
గుప్త మహార్య చంద్రగుప్తులను పోల్చుటలో పొరబాటు		41
౮. గుప్తశకము	...	43
గుప్త చక్రవర్తులు	...	44
గుప్త వంశవృక్షము	...	45
మాల్వారాష్ట్రిమును పాలించిన గుప్తులు	...	46
మగధలో ఆఖరు గుప్తరాజులు	...	,,
స్కందగుప్తుని విజయగీతికలు	...	47

౯.	విక్రమశకము	...	50
౧౦.	క్రీస్తుశకము	...	57
౧౧.	శాలివాహనశకము	...	,,
	శాలివాహనుడు	...	58
	ఆర్యభట్టుకాలము	...	63
	బుద్ధభగవానునికాలము	...	64
	కాళిదాసాది నవరత్నములకాలము	...	71
	కలియుగరాజ వంశములు	...	73
1.	బార్హద్రథ వంశము	...	73
2.	ప్రద్యోత వంశము	...	,,
3.	శిశునాగవంశము	...	,,
4.	నందవంశము	...	74
5.	మౌర్యవంశము	...	,,
6.	శుంగవంశము	...	,,
7.	కాణ్వవంశము	...	,,
8.	ఆంధ్ర శాతవాహనవంశము	...	,,
9.	గుప్తవంశపు రాజులు	...	,,
10.	ప్రమరవంశము	...	78
11.	యవనమ్మదీయ, మహారాష్ట్ర, బ్రిటిషు	...	,,
	కలియుగరాజ వంశావళికాలము	...	78
	(సప్తర్షిచలనము ననుసరించి)		
	సప్తర్షిచలనము	...	79
	సప్తర్షిమండల చలనమును గుర్తింపు(తేదీలతో)	...	84
	ప్రసిద్ధ చారిత్రకకాలములు	...	90
	ప్రాచీన అవతారముల కాలములు	...	95
	ప్రాచీన చక్రవర్తుల కాలములు	...	,,
	ప్రాచీన రాజులకాలములు	...	96

ఉపోద్ఘాతము

[ప్రఖ్యాత చరిత్రవేత్తలగు మహా మహోపాధ్యాయ, కళా ప్రపూర్ణ శ్రీ చిలుకూరి నారాయణరావు పంతులుగారు యం. ఏ. పి. హెచ్. డి. యల్. టి., అనంతపురం, గారిచే వ్రాయబడినది]

ఇంతవరకును భారతదేశ చరిత్ర నిర్మాణము పాశ్చాత్యుల వ్రాతల కనుకరణముగా మాత్రముండి అదియే మన విద్యాలయములలో విద్యార్థులకు బోధింపబడుచుండుటచేతను, చరిత్రను బోధించు ఉపాధ్యాయులు చరిత్రను గ్రుడ్డిపాఠముగా బోధించుచుండుటచేతను తాము బోధించు విషయములనుగూర్చి తగిన విమర్శలేక గతానుగతిక ముగా చరిత్ర విద్యాబోధ సాగుచుండుటచేతను సత్యమైన దేశచరిత్ర మనకింకను లభింపలేదు. ఇంగ్లీషు డిగ్రీలను సంపాదించిన విద్యాధికులు తగిన పరిశీలనలేక వ్రాసిన పాఠ్యచరిత్ర గ్రంథములే ఉపాధ్యాయులకార్హ యములగుచున్నవి. భారతదేశ చరిత్రనుగూర్చిన పరిశోధనలలో విద్యాధికులైనవారు వ్రాసిన వ్రాతలలో పరస్పరపొందిక కానవచ్చుటలేదు. ఇది యిట్లుండగా చరిత్ర నిర్మాణమునకు వలయు మూలగ్రంథములు, శాసనాదికములుగాక అనాదిగా సంప్రదాయసిద్ధముగా వచ్చుచున్న పురాణములమీది దృష్టిని పాశ్చాత్యులు గర్హించి యుండుటచే వానిపై మన వారికిని ప్రమాణదృష్టి తప్పినది. అయినను ప్రాచీన గ్రంథముల నామూలాగ్రముగా పరిశోధించి అందలి సత్యములకును యితరాధారములకును సమన్వయమును కల్పించి సిద్ధాంతముల నేర్పరుపగల ధీశాలులు ఆంగ్ల విద్యాధికులు కాని వారు దేశమున లేకపోలేదు. అట్టి వారిలో ఆంధ్రులలో అగ్రస్థానమును వహింపగలవారు బెజవాడ వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కోట వెంకటాచలం పంతులుగారు. వీరితో నాకు మూడేండ్లు

నుండియు దగ్గర పరిచయమేగాక స్నేహముకూడ నేర్పడినది. భారతీయ విజ్ఞానము, భారతీయుల చరిత్ర, భారతీయుల సంప్రదాయములను గురిం చిన సత్యములను లోకమున కెరుకజేయ వీరు చేయుచున్న కృషి అపా రము, అగాధమునైనది. పౌరాణిక విజ్ఞానమునంతటిని అవలోడనముచేసి మనకు పాఠకులకు సులభముగా అవగాహన మగునట్లు (శ్రీ) వెంకటా చలంగారు వ్రాసిన కలికిక విజ్ఞానము మూడుభాగములు, ఆంధ్రులెవరు? ఆర్యుల ధ్రువనివాసఖండనము, మానవసృష్టి విజ్ఞానము మొదలైన గ్రంథములను చదివి ఆనందించగల భాగ్యము నాకు లభించినది. శ్రీ వెంకటాచలంగారుఫర్గీటరు వ్రాసిన "The dynasties of the kali Age" ను గ్రంథములో తెలియకచేసిన పొరబాట్లను నేకములను సవరించి ఫర్గీటరు తానాధారపడిన ఆ పురాణములనుండియే సరియైన భాగముల నుద్ధరించి చక్కగా వ్యాఖ్యానించి ఫర్గీటరుచేసిన ప్రమాదభూయిష్టమునైన నిర్ణయమును సవరించి సత్యమును ప్రకటింపగలిగిరి. కలికిక విజ్ఞాన మును సమస్తాంధ్రులును పఠించి తీరవలయునని నా అభిప్రాయము. అస్మే మనము నివసించు జంబూద్వీప విభాగనిర్ణయంలో శ్రీవారు చేసిన నిర్ణయము సర్వథాశ్లాఘ్యముగా నున్నది. ఆంధ్రులెవరు? అనవ్యానము యింతకపూర్వము చరిత్రకారులందరును త్రొక్కిన త్రోవను త్రొక్కక క్రొత్తదృక్పథమును వెల్లడించుచున్నది. ఆంధ్రుల నిజస్వరూప మిట్టిదని శ్రీ వెంకటాచలంగారీగ్రంథమున నిరూపించిరి. ధ్రువనివాస ఖండనమను గ్రంథము శ్రీ తిలక్‌గారు రచించిన "The Arctic Home" అను యింగ్లీషు గ్రంథములోని విషయమునకు సప్రమాణమైన విమర్శనమై యున్నది. శ్రీ తిలక్‌గారి గ్రంథములోని పాండిత్య విలంబమునకు వేదవిజ్ఞానపు లోతు తెలియని హూణపండితులు ముగ్ధులై జేజేలు పెట్టుచుండ అది కాదని అనేక ప్రమాణములతో నిరూపింప సాహసించి నిలిచిన ధీరులింతవరకును శ్రీ వెంకటాచలం గారొక్కరే. "భారతీయశకము" లనెడి యీగ్రంథము చరిత్ర నిర్మాణ

మున కత్యంతోపయుక్తమైనది. వివిధ శకకాలములలో యిదివరకుండిన పొరబాట్లను చూపుచూ సరియైన కాలనిర్ణయములు సప్రమాణముగా యిందు నిరూపింపబడినవి. లోకములో ప్రబలముగ వ్యాపించిన అసత్య సిద్ధాంతముల నరికట్టి సత్యచరిత్ర నిరూపణమునకు కంకణము కట్టిన శ్రీ వెంకటాచలంగారి పాండిత్య గౌరవ మసాధారణమైనదని చెప్పుట కెట్టి సందేహమును లేదు. ఈ ధోరణిలో శ్రీవారు వ్రాసిన గ్రంథము లెన్నియో గలవు. అవన్నియు నచిరకాలములో ప్రకటితములై ఆంధ్ర లలో చరిత్రవిజ్ఞానవ్యాప్తికి తోడ్పడగలవని విశ్వసించుచున్నాను.

ఇట్లు,

చిలుకూరి నారాయణరావు వ్రాలు

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ,
M. A. P. H. D. L. T.,
అనంతపురము, 14-10-1950.



పీఠిక

*

భారతీయ శకములలో కొన్ని పాశ్చాత్య పండితులచే తప్పు శకములుగా నారోపింపబడి యుపేక్షింపబడినవి. కొన్ని తమ ఊహా గానముచే చేయబడిన దురారోపణలతో విచారణకు రాకుండ చేయ బడినవి. అసలు అన్నిశకములకు ముఖ్యమైన కలిశకము విచారణకు తేబడియుండలేదు. భారతయుద్ధకాలము సక్రమముగా నిర్ణయింపబడ లేదు. యుధిష్టిరశకము, విక్రమాదిత్యాది శకములు మూలములేని విగా నిర్ణయింపబడి ప్రోసివేయబడుచున్నవి. ఈ శకములలో చాలా భాగము పురాణాది గ్రంథములలో స్పష్టమైన వాక్యములతో చెప్పబడి యున్నను ఆ వాక్యములు బయటకు రాకుండ చేయబడినవి. పాశ్చాత్య పండితులు మొదట పురాణములను పరిశోధించి చరిత్రలను పేరున తమ ఊహాగానముచే గ్రంథములువ్రాసి పాఠశాలలలో మనచే చదివించి యున్నందున మన మనములయందీ సంస్కారములు రూఢమై స్థిరత్వమును పొంది యున్నవి. ప్రాచీనచారిత్ర కాధారములుగల పౌరాణికాది వాఙ్మయము నుపయోగించుకొనకపోగా వాటియందు నిర్లక్ష్య భావము కలుగునట్లు చేయబడినది. పాశ్చాత్య పండితులచే వ్రాయబడిన చరిత్ర లను మాతృకగా తీసుకొని వానిదృష్ట్యా భారతీయ వాఙ్మయమును నిరాకరించుచు వారి భావముల కనుగుణముగా నుండులాగున పరిశోధ నల పర్యవసానమును తేల్చుచు గ్రంథముల నల్లుచుంటివి. భారతీయ సాంప్రదాయానుసారముగా పురాణాది వాఙ్మయమును పరిశోధించి వ్రాయబడిన గ్రంథములు బహుస్వల్పముగా నుండుటయేగాక పాశ్చాత్య పండితుల ననుకరించి వికల్పములనుచేయు విద్యాధికులకు విశ్వాస పాత్రములుగాకున్నవి. పాశ్చాత్య భావదాస్యమునువీడి విశ్వాసముతో గూడిన హృదయములు గలవారలమై, భక్తిశ్రద్ధలతో భారతీయ వాఙ్మయమును తరచిననాడే సత్యము గోచరించగలదు.

గుప్త శకమునుగురించి అనేక వాదములున్నవి. అవి యొకదాని కొకదానికి సంబంధించుట లేదు. సాధారణముగా చరిత్రలలో తాత్కాలికముగా అనుసరింపబడిన తేదీ ఆల్బెరూనిపండితు డూహించిన క్రీస్తుశకము 319–20 సంవత్సరమై యున్నది.

డాక్టరు ఫ్లీటుపండితుడును, ఆర్. యన్. దండేకారుగారును ఆల్బెరూని పండితుననుసరించిరి. యం. జి. పాయిపండితుడు క్రీ. శ. 272–73 గా నిర్ణయించెను డి. యన్. ముఖర్జీ పండితుడు పైపండితుల వాదములన్నిటిని త్రోసిపుచ్చి గుప్తశక ప్రారంభము క్రీ॥ శ॥ 419–20గా నిర్ణయించుచున్నాడు. శ్యామశాస్త్రి యను పండితుడు క్రీ॥శ॥ 200–20 యనెను. ఈ ప్రకారము పండితులంద రనేకవిధముల తర్క–వితర్కములు జేయుచు తమ యూహాగానముచే యేదియే నొక తేదీని నిర్ణయించి యుండిరి. ఇందెవరును పురాణ వాక్యములతో సమన్వయించిన వారు కారు. భారతయుద్ధకాలమును నిర్ణయించి అప్పటినుండి వరుసను రాజ వంశావళి కాలనిర్ణయముల చేసినవారును కారు. మన నిర్ణయములకు పూర్వచారిత్ర కాధారములుండవలెను గాని అట్టి ప్రమాణము లేవియు లేకుండ చేయబడు ఊహాగానములు సరిగానుండజాలవు. సరియైన చరిత్రలు వ్రాయబడుట కవి యుపయోగింపవు. ఇప్పటికిని "గుప్తశకము" సంశయస్థితిలోనె యుండియున్నదిగాని స్థిరనిర్ణయమునకు వచ్చియుండ లేదు——

"భారతీయ" శకముల నిర్ధారణ సప్రమాణముగా చేసి చూప వలయు ననెడి యుద్దేశమున బహుగ్రంథ సమాలోకనముచేసి అట్టి ప్రమాణములతోసహా నీ గ్రంథమున యిచ్చి ఋజువుపరచియుంటిమి. సహృదయులందరు దీని నాదరించి విచారణకు పెట్టి అందలి సత్యమును గుర్తించి రాబోవు చరిత్రకారులకు మార్గము నేర్పరుప సోదర చరిత్ర కారులందరిని వేడుచుంటిమి. ఇందు లోపమున్నట్లు కనిపెట్టినగాని, సందేహములు గలిగినగాని వ్రాసినవారికి మా చేతనైనంతవరకు సమాధానము చేయ ప్రయత్నింతుము. లోపములను దెలిపిన వందనములతో అందుకొని సవరించుకొందుము. ఆధునిక భారతదేశ చరిత్రలో రాజ

వంశావళి కాలములు చాలా పొరబాట్లతో గూడియున్నవి. వాటి నన్నిటిని భారతీయ వాఙ్మయ పరిశోధనతో సరిచేసుకొనవలసియున్నది.

చరిత్రలో ఇప్పటివరకు వాడబడినట్టి ప్రాముఖ్యతగల శకము లన్నియు సందర్భానుసారముగా యిందు చర్చింపబడి సప్రమాణముగా పురాణ వాక్యముల నిచ్చుచు ఋజువుపరచబడినవి. భారత యుద్ధ కాలము నిర్ణయింపబడి అప్పటినుండి రాజవంశావళుల కాలములు సప్రమాణముగా నిశ్చయింపబడినవి. రాబోవు తరముల చరిత్రకారు లందరికి యుపయోగించునదగుటచే భారతదేశ చరిత్రకారులందరు దీనిని పరిశోధించి దయతో వారి వారి అభిప్రాయములను పంప ప్రార్థన.

లోగడ మాచే పంపబడిన "మానవసృష్టి విజ్ఞానము" మొదలు గాగల గ్రంథములు అభిప్రాయముల కొరకనేకమంది చారిత్రక పరిశోధ కుల కంపబడినను దరిమిలా వారి కుత్తరములు ప్రాయబడినను వారెట్టి అభిప్రాయముల నీయకుండుటకు విచారించుచుంటివి. ఇట్టి యుపేక్షా భావము ఆంధ్రమహాజనులకు శ్రేయోదాయక ముకాదు. విజ్ఞాన వ్యాప్తికి ప్రబల ప్రతిబంధక మని మనవి చేయుచుంటిమి.

గ్రంథ సమీక్షకొరకు వార్తాపత్రికలకు పంపియుంటిమి. హెచ్చు మంది సమీక్ష యే చేయుటలేదు. సమీక్ష చేసినవారిలో కొందరు సమీక్షచేయబడిన పత్రిక ప్రతిని గ్రంథకర్తకు పంపుటలేదు. గ్రంథ సమీక్షచేయబడి, గ్రంథకర్తకు సమీక్షచేయబడిన పత్రికప్రతి నంద జేయబడిన వానిలో కొన్ని సమీక్షలు గ్రంథస్థ విషయమునకు సంబం ధించకపోగా గ్రంథములో లేని విషయములున్నట్లుగా భ్రమించి వ్యతి రేక ప్రాతలతో వెలువడగా వారికి వెంటనే వారు చూపిన విషయ మందు లేదనియు దయచేసి తిరిగి చదివించి న్యాయమైన సమీక్ష చేయుచు లోగడ చేయబడిన సమీక్షలో పడిన పొరబాట్లుపసంహరించుకోబడ వలయునని సూచించుచు వారికి ప్రాసియుంటిమి. కాని వారివద్దనుండి సమాధానము లేదు. సరిచేసి ప్రాయబడనులేదు. పొరబాటు ఉపసంహా రింపబడనులేదు – త్వరలో సరిచేసి ప్రకటించగలందులకు వినయపూర్వ కముగా వారిని ప్రార్థించుచుంటిమి.

గ్రంథస్థ విషయమును న్యాయముగా చదివి విషయము నవగా హనము చేసుకొని చక్కని సమీక్షలు చేసిన పత్రికాధిపతులకు మా కృతజ్ఞ తా వందనములు. పొరపాటభిప్రాయము లుండిన వాటిని తెల్లుసుకొని పత్రికా ముఖమునగాని లేక ప్రత్యేకముగా గాని గ్రంథ కర్తకు తెలిపినవాటిని వందనములతో అందుకొని గ్రంథములో సవరణలు చేసుకొందుము. దేశములోని పండితులు, చరిత్రకారులు, పరిశోధకులు వారివారికి తోచిన విధమున గ్రంథస్థ విషయములమీద సమీక్షలు వ్రాయగలందులకు ప్రార్థింపబడుచున్నారు.

గాంధినగరం,
విజయవాడ. } 15 అక్టోబరు 1950 సం॥

ఇట్లు విధేయుడు,
గ్రంథకర్త.

ఓమ్.

భారతీయ శకములు

గ్రంథప్రారంభము

భారతీయశకములలో ప్రస్తుతకాలమున మన ముపయోగించు కొన గలిగినదియు, ఐదువేల సంత్సరముల పైకాలమునుండి తెంపు లేక మన భారతీయులందరచే తమ నిత్యధర్మకార్యాదికములందు సంకల్ప రూపమునను, భారత జ్యోతిష్కులచే ప్రతిసంవత్సర పంచాంగములలో వాడబడుచూ లెఖ చూపబడుచున్నదియు నైన "కలిశకము" అంద రెరింగినదైయున్నది. కలిశకము "కలియుగ" ప్రవేశకాలమున ప్రారం భింపబడి నాటినుండి నేటివరకు తెంపు లేకుండ వాడబడుచున్నది. ఈ కలి శకమునకు పూర్వము కూడను కొన్ని శకములుండియున్నవి. కాని అవి మన జ్ఞాపకశక్తిని మించి యున్నందుననునూన్నా గ్రహించుటకు కష్టముగా నుండి యున్నందుననునూన్నా వాటిని నామమాత్రముగా స్మరించుచుంటిమి. ఇప్పటి యీ యిరువదెనిమిదవ మహాయుగములోని "కలియుగ" ప్రారంభము నుండి మాత్రము ప్రతినిత్యము స్మరింపబడుచు, పంచాంగ ములలో, శాసనములలో, గ్రంథములలోను వాడబడుచుండిన కలిశకము నాధునిక భారతదేశచరిత్రను వ్రాసియుండిన చరిత్రకారు లుపేక్షించి యుండిరి. భారతదేశచరిత్ర వ్రాయబడుటకీ కలిశకమునకు పూర్వముండిన శకములు, కలిశకప్రారంభము, కలిశకమునకిటీవల రాబడిన శకములును ఇవి ప్రారంభింపబడిన వివరములతో స్మరింపబడుట యత్యవసరము. కనుక వాటి నీదిగువ వివరించుచుంటిమి.

భారతీయులు కాలమును లెక్కించువిధము గొప్ప విశిష్టతను గలిగియున్నది. భారతీయ శకములన్నియు ఖగోళములోని గ్రహచల నాదులమీద ఆధారపరుపబడిన కాలమునకు సరిపుచ్చబడి ప్రారంభింపబడి యున్నవి. అవన్నియు "బ్రహ్మ" యనెడి యొక కాలమాన లెక్కలో అంతర్భాగములుగా చేయబడియున్నవి. అందువలన అవియన్నియు ఒకే

గొలుసులోని వుంగరములవలె అంతర్భాగములై ఏకముగా నాయా కాల విభాగములను దెలుపుచుండును. అనంతమైన కాలమును కొలుచుటకు భారతీయ ఋషులవలంబించిన యిట్టి లెక్క యింతవర కితరదేశీయు లెఱుగరు.

కాలమానము:

ఆఱు ప్రాణముల కాలము = 1 విఘడియ
అరువది విఘడియలు = 1 ఘడియ
అరువది ఘడియలు = 1 అహోరాత్రము

ఈ అహోరాత్రము మానవుల రోజు.

15 రోజులు = ఒక పక్షము
2 పక్షములు = ఒక నెల.

మానవుల వక నెల అనగా ముప్పది అహోరాత్రములు పితృ లోకములో ఒక అహోరాత్రమగును. మన శుక్లపక్షము పిత్రులోక వాసులకు వకపగలు. మన కృష్ణపక్షమువారి కొక రాత్రి యగును.

12 మానవుల నెలలు = దేవలోకములోని దేవతలకొక అహో రాత్ర మగును

అనగా మన ఉత్తరాయనము ఆఱుమాసములు వారికి పగలు. మన దక్షిణాయనము ఆఱుమాసములు వారికి రాత్రి.

30 మానవ సంవత్సరములు = దేవతలకు ఒక నెల.
360 ,, = ,, ఒక సంవత్సరము.
4800 దేవ సంవత్సరములు లేక 17,28,000 మానవ సంవత్సరములు = ఒక కృతయుగము. (సంధి, సంధ్యాంశలతో).
3600 దివ్య సంవత్సరములు లేక 12,96,000 మానవ సంవత్సరములు = ఒక త్రేతాయుగము (సంధి, సంధ్యాంశలతో).
2400 డిటో లేక 8,64,000 మానవ సంవత్సరములు = ఒక ద్వాపరయుగము (సంధి, సంధ్యాంశలతో).
1200 డిటో లేక 4,32,000 మానవ సంవత్సరములు = ఒక కలియుగం (సంధి, సంధ్యాంశలతో).

పై నాలుగు యుగములు సంధి, సంధ్యాంశలతో కలిసి పండ్రెండు వేల దివ్య సంవత్సరములు లేక 43,20,000 మానవ సంవత్సరములగును. అది ఒక దివ్యయుగము లేక మహాయుగము అనబడును. అట్టి వేయి దివ్యయుగములు లేక 432 కోట్ల మానవ సంవత్సరములు "బ్రహ్మ" యను నెడి కాలమానమున ఒక "పగలు" అగును. దీనికి "ఉదయకల్పము" అనిపేరు.

అట్టి 432 కోట్ల మానవసంవత్సరములు "బ్రహ్మ" అనెడి కాల మానమున ఒక "రాత్రి" అగును. దీనికి "క్షయకల్ప" మనిపేరు. ఉదయకల్ప, క్షయకల్పములు రెండును చేరి రెండు వేల మహాయుగములు (లేక దివ్యయుగములు) లేక 864 కోట్ల మానవ సంవత్సరములు "బ్రహ్మమానము"న ఒక అహోరాత్ర మగును. దీనికి "మహాకల్పమని" పేరు. అట్టి ముప్పది అహోరాత్రములు లేక మహాకల్పములు బ్రహ్మనెల. అట్టి 12 నెలలు బ్రహ్మ సంవత్సరం. అట్టి బ్రహ్మ సంవత్సరములు నూరైన బ్రహ్మమానము పూర్తియగును. ఇట్టి "బ్రహ్మ" కాలములనేక మిప్పటికి గడచియున్నవి ప్రస్తుతం లెక్కచూడబడు చుండిన ఇప్పటి "బ్రహ్మమానము"న యేబది సంవత్సరములు గడిచిపోయినవి. ఏబది యొకటవ బ్రహ్మ మానవసంవత్సరమున మొదటిరోజున పగటి కాలమున పదమూడు ఘడియల నలుబది రెండు విఘడియలు యిప్పటికి గడిచి యున్నవి. అనగా 195,58,85,050 మానవ సంవత్సరములు గడిచి యున్నవి. ఒక బ్రహ్మయొక్క పగటికాలము 432 కోట్ల మానవ సంవత్సరములు పదునాలుగు మనుకాలములుగా విభాగింపబడినది. ఒక్కొక్క మనువు కాలము డెబ్బదియొక్క మహాయుగములగును అనగా (71 × 43,20,000 =) 30,67,20,000 ముప్పదికోట్ల అరువది యేడు లక్షల యిరువది వేల మానవ సంవత్సరములగును.

ఇప్పుడు మనచే లెక్కింపబడుచుండిన బ్రహ్మమానములో ఆఱు మనుకాలములు గతించినది. ప్రస్తుతం ఏడవమనువు కాలములో యిప్పటికి పండ్రెండుకోట్ల అయిదులక్షల ముప్పది మూడువేల యేబది సంవత్సరములు (12,05,33,050 సంవత్సరములు, గతించినవి. అనగా 27 మహా యుగములు గడచి యిరువదెనిమిదవ మహాయుగములో కృత, త్రేత

ద్వాపరయుగములు గతించి యిప్పుడు యిరువదెనిమిదవ కలియుగములో 5050 సం॥రములు గడచి యున్నవి.

ఏడవ మనుకాల మింకను 18,61,86,950 సం॥రములు జరుగ వలసి యున్నది. (కలి 5050 క్రీ॥ శ॥ 1950 సం॥రమువరకు లెఖ చూప బడినది). ఈ ప్రకారము భారతీయ శకములన్నియు బ్రహ్మమాన శకములో అంతర్భాగములుగా చేయబడిన యొక మహా కాలగొలుసై యున్నది. అట్టి గొలుసులో నుండిన శకములలో ముఖ్యమైనవాటిని తీసుకొని కాలగణన చేయుచుంటిమి. అనంతమైన కాలమును కొలుచు టకు మానవ శక్తియుక్తులు చాలవు. అందువలన కాల మనంతమని గుర్తించి అందు మన బుద్ధికందతగిన యొకానొక ప్రాముఖ్య కాలము నుండి ప్రారంభించి శక నిర్మాణ మొనర్చుకొని కాలగణన చేసుకొను చుంటిమి. అట్టి ముఖ్య శకములను దిగువ నుదహరించుచుంటిమి.

శకములు

శకం పేరు	కలిశకం 5050 లేక క్రీ॥ శ॥ 1950 సం॥ వఱకు గడచిన కాలము
1. ఇప్పటి బ్రహ్మశకము.	బ్రహ్మమానము పుట్టినప్పటి నుండి బ్రహ్మమానము ప్రకారం 50 సం॥రములు. గడిచిన 51 సం॥ రములో 195,58,85050 సంవత్సర ములు గడిచినవి.
2. బ్రహ్మమానములో యిప్పుడు జరుగుచుండిన 18,001 కల్ప ములో జరిగిన కాలము.	195,58,85,050 సం॥
3. వైవస్వతమనువు శకములో గడిచిన కాలము.	12,05,33,050 సం॥
4. వైవస్వతమనువులో 28 వ మహాయుగములో గడిచిన కాలము.	38,93, 050 సం॥

ఇవి మనలెఖ్ఖకసాధ్యమైన పూర్వశకములు.

ఇప్పుడు లెక్కింపదగిన శకముల ప్రారంభం

శకములు	కలి సంవత్సరముల ప్రకారం ప్రారంభ సంవత్సరములు	క్రీస్తుశకం ప్రకారం ప్రారంభ సంవత్సరం
1. కలి పూర్వము 36 సంవత్సరములో జరిగిన మహాభారత యుద్ధ సంవత్సరమున యేర్పడిన యుధిష్ఠిర శకము. (ధర్మరాజు పట్టాభిషేక సం॥	కలిపూర్వం — 36	క్రీ॥ పూ॥ 3138
2. కలిశక ప్రారంభం (శ్రీకృష్ణ నిర్యాణ సంవత్సరం)	— కలి 1	3102
3. జయాభ్యుదయ యుధిష్ఠిర శకం.	—. ,, 1	3102
4. యుధిష్ఠిరకాలశకము లేక లోకకాలము లేక లౌకికాబ్దము లేక సప్తర్షిశకము అనుపెద్దలగల శకం.	— 26	3076
5. మాలవగణ శకము	— 2377	725
6. పైరసుశకము	— 2552	550
7. శ్రీహర్ష శకము	— 2645	457
8. సప్తశకము	— 2775	327
9. విక్రమశకము	— 3044	57
10. క్రీస్తుశకము	— 3102	క్రీశక ప్రారంభం
11. శాలివాహన శకము	— 3179	78

ఈ పైపదకొండు శకములు మన ప్రాచీనాధునిక చరిత్రలలో వాడబడియున్నవి. కనుక వాటి ప్రారంభకాల వివరములను ప్రమాణముగా తెలుసుకొందము.

౧. యుధిష్ఠిర శకము

కలి పూర్వం 36 సం॥ క్రీ॥ పూ॥ 3138 సం॥

భారతయుద్ధము కలి పూర్వము 36 సం॥రములో జరిగియున్నది. యుద్ధము 18 రోజులు మాత్రమే జరిగియున్నది. అందు జయించిన ధర్మరాజు ఆసంవత్సరమునసె హస్తినాపురమున భారత చక్రవర్తిగా అభిషేకింపబడెను. ఆ సంవత్సరమే ధర్మరాజు తమ్ముడైన అర్జునుని కుమారుడైన అభిమన్యునికి పరీక్షిన్మహారాజు జననమొందెను. అభిమన్యుడు భారతయుద్ధమందు నిహతుడయ్యెను అందువలన పరీక్షన్మహారాజు హస్తినాపుర సామ్రాజ్యమునకు వారసుడయ్యెను. ధర్మరాజాది సోదరులైదుగురు ఒక్క పర్యాయమె రాజ్యమును విడిచి తీర్థయాత్రలకు పోవుచు పరీక్షితుని భారత సామ్రాజ్యాధి నేతగా అభిషేకించి యుండిరి. ధర్మరాజు రాజ్యారంభ సం॥రము కలి పూర్వం 36 సం॥ క్రీ॥ శ॥ 3133 సంవత్సరం నుండి యీ శకము ప్రారంభింపబడి వాడబడుచున్నది. ధర్మరాజు 36 సంవత్సరములు రాజ్యముచేసి యుండెను. (భారతం మౌసల పర్వం ౧-౧) అటుపిమ్మట కలి 1 సం॥రములో శ్రీకృష్ణ నిర్యాణ మగుటయు ఆరోజుననె కలియుగప్రారంభమున కాదగిన గ్రహకూటమి ఆకాశమున సంఘటిల్లిటయు జరిగియున్నది ఆరోజునుండి కలిశకముప్రారంభింపబడి నేటివరకు మన వాడుకలోనుండి యున్నది. కనుక "యుధిష్ఠిర శకం" కలి పూర్వం 36 సం॥రము నుండి లెక్కింపబడుచున్నది

౨. కలిశకము

క్రీ॥ పూర్వం 3102 సంవత్సరము

కలిశకము ఖగోళములోని గ్రహచలనాదుల మీద ఆధారపడియున్నది. 1. శని, 2. గురువు, 3. కుజుడు, 4. సూర్యుడు, 5. శుక్రుడు, 6. బుధుడు, 7. చంద్రుడు అనెడి గ్రహములేడును మేషరాశియందు కూడిన కాలమునుండి కలిశకము ప్రారంభింపబడి లెక్కింపబడుచున్నది. అట్టి సంఘటన క్రీ పూర్వం 3102 సం॥ ఫిబ్రవరి 20 తేదీ 2'-27"-30 శెకండ్ల కాలమున యేర్పడినది. ఆక్షణమునుండి కలి ప్రవేశమగుటయు

కలికము వాడుకలోనికి వచ్చుటయు జరిగినది. అప్పటినుండి నేటివరకు ప్రతిసంవత్సరము వరుసగా లెక్కింపబడుచు మన పంచాంగములలో యుదహరింపబడుచు వచ్చుచున్నది. భారతవర్షములోని ద్విజులచే ప్రతి నిత్యము సంధ్యావందనాదులలో విధిగా స్మరింపబడుచుండినది. దీనిని కాదనుట కెవరికిని వీలులేదు మేషములో సప్తగ్రహములు కూడుటయే గాక మందోచ్చలు మొదలగు యితర వివరములెన్నియో ఆకాశమునం దేక కాలమున సంఘటితము కావలయును. అట్లయిన సమయమునను కలి ప్రవేశమగును. ఇట్లే ప్రతి యుగప్రవేశకాలమునకు చానికి నిర్ణయింప బడిన గ్రహకూడలి గలదు. అట్టి వివరములలో కూడిన గ్రహకూటమి ప్రతియుగ ప్రవేశకాలమునకు పిమ్మట 43,20,000 సంవత్సరములకు తిరిగి వచ్చుచుండును.

కౌంటుజారన్‌స్టర్నా (Count Bjornstjcrna) కలియుగ ప్రవేశకాలమును గురించి యిట్లు చెప్పుచున్నాడు.

"According to the astronomisical calculations of the Hindus, the present period of the world, Kaliyug commenced 3,102 years before the birth of Christ on the 20th February at 2 hrs. 27 min 30 seconds, the time being thus calculated to minutes and seconds. They say that a conjunction of the planets took place, and their tables show the conjunction, "Bailly" states that Jupiter and Mercury were then in the same degree of the ecliptic, Mars at a distance of only eight, and saturn of seven degrees; whence it follows, that at the point of time given by the Brahmins as the commencement of Kaliyug, the four planets above mentioned must have been successfully concealed by the rays of the sun (first Saturn, then Mars, afterwards Jupiter and lastly Mercury). They thus showed themselves in conjunction, and although Venus, could not then be seen it was natural to say that a conjunction of Planets then took place. The calculations of the Brahmins is so exactly confirmed by our own Astronomical tables that nothing but an

actual observation could have given so correspondent a result. (Vide Hindu Superiority P. P. 283, 284) &

(కలిశకవిజ్ఞానం 2 భాగం. కలిరాజ వంశావళి — By కోట వెంకటాచలం, పేజీ 28,29)

తా॥ హిందువుల జ్యోతిషపరికర్మములనుబట్టి గుణింపగా వర్తమాన యుగము కలియుగము, క్రీ॥ పూ॥ 3102 సం॥రం. ఫిబ్రవరి నెల 20 తేదీన 2 గంటల 27 నిముసముల 30 సెకండ్లకు ప్రారంభమయ్యెనని తేలినది. ఇట్లు నిమిసములతో, సెకండ్లతో కాలము గుణింపబడినది. తత్కాలమందు గ్రహముల యోగము సంభవించినది. వారి పథకములలో నీయోగముగాన నగును. క్రాంతి వృత్తమునందు బృహస్పతి, బుధులకంటే యంశములోను, కుజుడు యెనిమిది యంశముల దూరమునను, శని యేడంశముల దూరమునను యుండెనని బెయిలీ చెప్పుచున్నాడు. (ఈ బెయిలీయను నాయక యొక గొప్ప సుప్రసిద్ధ ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు.)

"కలియుగారంభ సమయమని బ్రాహ్మణులు నిర్ణయించినవేళ పూర్వోక్తములైన నాలుగు గ్రహములును వరుసగా ముందు శని, తరువాత కుజుడు పిదప గురువు చివర బుధుడు సూర్యరశ్మిచే గుప్తపరుపబడిరి. అనగా యిది యోగమందుండెను. అప్పుడు శుక్రుడు గన్పింప జాలక పోయినప్పటికి, ఆసమయమున గ్రహయోగము జరిగెనని చెప్పుట సహజము. బ్రాహ్మణులు గుణించినది మన జ్యోతిషపథకములతో సరిగా తూచినట్లు సరిపోవుచున్నది. కాబట్టి అట్లు తు. చ. తప్పకుండ జెప్పిరనిన వారు తప్పక ప్రత్యక్షముగ వేధలువేసి ఖగోళము నవలోకించి యుండిరని గ్రహింపవలయును." అని వ్రాసియున్నాడు.

సుప్రసిద్ధ ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడైన బెయిలీ (Bailly) పండితు డీవిధముగా వ్రాసియున్నాడు :—

"The motion calculated by the Brahmins during the long space of 4383 years (the period elapsed between these calculations and Bailly's) varies not a

single minute from the tables of "Cassini" and "Meyer" and as the tables brought to Europe by Laubere in 1687, under Louis XIV, are older than those of Cassini and Meyer, the accordance between them must be the result of mutual and exact astronomical observations." Then again, "Indian tables give the same annual variation of the moon as that discovered by Tyco - Brahe, a variation unknown to the school of Alexandria, and also to the Arabs, who followed the calculations of this school."

(Hindu Superiority, P. 284.)

తా॥ బ్రాహ్మణులు వీనినిగుణించునది మొదలు (బెయిలీగుణించు వఱకు) గతించిన కాలము 4383 నాలుగువేల మూడువందల యెనుబది మూడు సం॥రములు. ఇంత దీర్ఘ కాలమునకు బ్రాహ్మణులు గుణించిన గమనకాలమును "కాశిని" "మేయరు"ల పథకములలోని కాలము లతో సరిచూచినప్పుడు ఒక్క నిముసమైనను తారతమ్యము గను పింపదు. పదునాలుగవ 'లూయీ' యొజ్ఞానున రియె 'లాబెరె' క్రీ॥శ॥ 1687 సం॥రమునందు ఐరోపాకు (ఇండియానుండి) దెచ్చిన పథకములు కాశిని, మేయరులకు పూర్వపు వగుటంజేసి ఆ పథకము లొండొంటితో సరిపుచ్చ బడెననియు, వారు వేధలు చేయుటలో నించుకైనను తప్పాకుండ నవలోకించిరనియు దెలియనగును."

"చంద్రగ్రహణములో నేకేట నెంతెంత చూర్ణుండునని భారతీయ పథకములలో చెప్పబడినదో అనంతరం "కైకోబ్రాహి" యీ మార్పును కనుగొనినప్పుడు గుణించి చెప్పినదియునంతే, అలెగ్జాండ్రియా జ్యోతిష సాంప్రదాయము వారికిని వారిగణితము ననుసరించిన అరబ్బులకును యీ మార్పునుగురించి యేమియు తెలియదు."

ఆల్బెరూని పండితుడు "క్రీ॥ శ॥ 1031 సం॥రము కలిశకము 4132 సం॥రముకు సమానమని" తనచే వ్రాయబడిన ఇండియాచరిత్రలో వ్రాసి యున్నాడు.

అనగా 4132 – 1030 = క్రీ. పూ. 3102 సం॥రం అగును.

(Alberuni India IInd. Vol. 5–7 Pages.)

"The Kaliyug Era is the principal astronomical reckoning of the Hindus. It is frequently, if not generally, shown in the Almanacs..... Its initial point lay in 3102 B. C. and the year 5002 began in A. D. 1900."

(Encyclopaedia Brittanica 14th Edition 5th Vol. Page 658.)

తా॥ కలియుగశకము హిందువులకు ఖగోళశాస్త్రముపై నాధార పరచబడిన ముఖ్యమైన శకము. అది పంచాంగములలో తరుచుగా యుదహరింపబడుచునే యుండును. ఆ శకప్రారంభము క్రీ॥ పూ॥ 3102 సం॥రం. దానిప్రకారము 5002 సం॥ క్రీ॥శ॥ 1900 సం॥రములో ప్రారంభమైనది. నేపాలురాజ వంశావళిప్రకారం నేపాలుదేశమును పరిపాలించిన ఐదవవంశము సూర్యవంశములో మొదటిరాజు పరిపాలించిన కాలము కలిశకం 1389 సం॥రము అని కలిశక సం॥రములలో చెప్పబడినది. అది క్రీ॥పూ 1713 సం॥ అగును. ఆ వంశములో 27 వ రాజు "శివదేవవర్మ" కలిశకం 2764 సం॥రం అనగా క్రీ॥ పూ॥ 338 సం॥ అగును. శివదేవవర్మ శాసనములో శివదేవవర్మ పట్టాభిషేకము హర్ష శకము 119 సం॥రం అని వ్రాయబడియున్నది. హర్ష శక ప్రారంభం క్రీ॥ పూ॥ 457 సం॥రం. 457 − 119 = క్రీస్తుపూర్వం 338 సం॥ అగును.

శివదేవవర్మ పట్టాభిషేకము కలిశకం ప్రకారం 2764;
శ్రీహర్ష శకం ప్రకారం 119.

పై రెండు శకముల సం॥రములు క్రీస్తుకుపూర్వము 338 సం॥రం అగును.

క్రీస్తుపూర్వము 3102 సం॥ కలిశక ప్రారంభం. ఇందులో శివదేవ వర్మ పట్టాభిషేక కాలము క్రీస్తుపూర్వం 338 సం॥ తీసివేయగా 3102 − 338 = 2764 కలిశకం వచ్చును. శివదేవవర్మ శాసనములలో వాడినది క్రీస్తుపూర్వము ఐదవ శతాబ్దములోవున్న శ్రీహర్ష శకముగాని శాలివాహన శకముకాదు క్రీస్తుశకము ఏడవ శతాబ్దములో శ్రీహర్ష శక మేదియులేదు. ఉన్నట్లు చెప్పబడినది కల్పితముగాని నిజమైనదికాదు.

పైన చూపబడిసట్టియు యింక అనేక కారణములచే కలిశకము క్రీస్తుపూర్వము 3102 సంగరమున ప్రారంభమైనట్లు ఋజువుపడుచున్నది. ధర్మరాజు భారత యుద్ధమందు జయించి పట్టాభిషిక్తుడైనట్లు భారతము చెప్పుచున్నది. ధర్మరాజు పట్టాభిషిక్తుడైన పిమ్మట 36 సంగరములు రాజ్యము చేసియున్నట్లు భారతం మౌసలపర్వము 1 వాక్యములో చెప్పబడియున్నది. ధర్మరాజు రాజ్యకాలము 36 సంగరములు గడిచిన పిమ్మట ద్వారకానగరములో శ్రీకృష్ణ నిర్యాణము జరిగియున్నది.

శ్లో॥ "యస్మిన్ కృష్ణోదివం యాత స్తస్మిన్నేవ (హ్నివత్సరే) తదాహని
ప్రతిపన్నం కలియుగం ప్రమాణం తస్యమేశృణు."
(మత్స్య పురాణం 271 అధ్యా. 51,52 శ్లో)

తా॥ ఏ దినమున శ్రీకృష్ణుడు స్వర్గమును చేరెనో ఆ సంవత్సరము ఆ దినమునకె కలియుగము ప్రారంభమైనది. అని చెప్పబడియున్నందున కలి ప్రవేశదినము శ్రీకృష్ణ నిర్యాణదినమును యొకటియేయైయున్నవి.

భారత యుద్ధకాలము

శ్రీకృష్ణ నిర్యాణం క్రీ॥ పూర్వం 3102 సంగరం అగును. అంతకు ముందు ధర్మరాజు రాజ్యకాలము 36 సంగరములు క్రీ॥ పూ 3102 + 36 క్రీ॥ పూ॥ 3138 ధర్మరాజు పట్టాభిషేకము. ఆ సంగరమె భారతయుద్ధము జరిగియున్నది.

భారతయుద్ధ సంవత్సరం క్రీ॥ పూర్వం 3138 — కలి పూర్వం 36 సం॥
ధర్మరాజు పట్టాభిషేకమున్నూ
యుధిష్ఠిరశక ప్రారంభమున్నూ } క్రీ॥పూ॥ 3138 — డిటో

కలిశకప్రారంభం—క్రీ॥ పూర్వం 3102 సంగరం అని ఋజువు పడినది. స్వతంత్రభారతము యీ కలిశకమును ప్రాతిపదికగా చేసుకొని రాజకీయములన్నిటియందు దీని ననుసరించుట శ్రేయము.

3 జయాభ్యుదయ యుధిష్ఠిర శకము

కలి 1 సం॥ క్రీ॥ పూ 3102 సం॥

"భారతము"నకు ప్రథమమున భారతరచనా కాలమున వ్యాస మహర్షిచే "జయ" యనిపేరు పెట్టబడినది. అట్టి "జయ" యనెడి పేరుగల మహాభారత రచనాకాలము కలి 1 సం॥రమైయున్నది. ఈ శకమును జనమేజయుడు దానశాసనములో వాడియున్నాడు (ఇండియన్ ఆంటిక్వేటి 333–334 చూడుడు (శ్రీ కో॥ వెం॥గారి కలిశకవిజ్ఞానం ద్వితీయభాగం. కలిరాజ వంశావళి 41,42 పుటలు చూడుడు.)

4. "యుధిష్ఠిరకాల" శకము

కలి 26 సం। క్రీ॥ పూ 3076 సం॥

ఈశకము "యుధిష్ఠిరకాల" శకమనియు, "లోకకాల" శకమనియు "లౌకికాబ్ద" శకమనియు, సప్తర్షి శకమనియు నాలుగుపేర్లతో పిలువబడుచున్నది. ఇది ధర్మరాజు స్వర్గారోహణ మొనర్చిన కలి 26 సం॥రమునకు పిమ్మట సప్తర్షి ముఠలం మఖానక్షత్రమునుండి తరువాత నక్షత్రములో ప్రవేశించిన కాలమునుండి కలి 26 సం॥రమునుండి (క్రీ॥పూ 3076) లోకులచే (అనగా ప్రజలచే) ధర్మరాజు జ్ఞాపకార్థమేర్పరుపబడి వాడబడినది.

శ్లో॥ "తదైవ లౌకికాబ్దేపి సప్త వింశశతాత్మకః।
ధర్మపుత్ర జ్ఞాపకార్థం లోకేతావత్ప్రవర్తితః॥
(కలియుగరాజ వృత్తాంతం 3వ అధ్యాయం)

తా॥ అపుడు (ధర్మరాజు స్వర్గారోహణ మొనర్చెనని తెలిసినపుడు కలి 26 సం॥రములో) లోకమునందు ధర్మజుని జ్ఞాపకార్థము ఇరువదియేడు వందల సంవత్సరములు కాలపరిమాణముగల "లౌకికాబ్ద" మేర్పాటు కాబడి తదాది ప్రచారములో నుండును. అని చెప్పబడినది.

ఋ. మాలవగణశకము

కలి 2877 సం॥ క్రీ॥ పూ 725 సం॥

ఈ శకమునుగురించి డాక్టరు ఫ్లీటు, డాక్టరు పి. పీటర్సన్ (శ్రీ భండార్కరు మహాశయులున్నూ గొప్ప విచారణ జరిపియుండిరి. కాని వారి పర్యవసానము పొరబాటుగానే పరిణమించినందున దానిని విక్రమశకముగా గుర్తించి దాని ప్రారంభం క్రీ॥ పూ 57-58 సం॥ అని పర్యవసానమును తేల్చియుండిరి. కనుక దానివిషయములో మనము సంపూర్ణవిచారణ చేయుటత్యవసరం. దీనినిగురించి యీ గ్రంథమున రాబోవు పుటలలో గుప్తవంశకథనమనెడి ప్రస్తావమున సందర్భాను సారముగా శాసనముల ప్రమాణముతో విస్తారముగా విచారింపబడి యుండినందున యిచ్చట హెచ్చుగా విచారణచేసి యుండలేదు. అచ్చట చూచుకొననగును.

ఌ. సైరసు శకము

కలి 2552 సం॥ క్రీ॥ పూర్వం 550 సంవత్సరం

ఈ శకము "సైరసుద్గ్రేటు" అను పారశీకరాజుచే స్థాపింపబడిన శకము. దీనిని శకకాలము, శకేంద్రకాలము, శకనృపకాలము, శకభూప కాలము అను పేర్లతో మన భారతీయ జ్యోతిష్కులు ఉత్తరభారతమున వాడియుండిరి. వరాహమిహిరునిచే "బృహత్సంహిత" యనెడి జ్యోతిష గ్రంథములో చెప్పబడినది. ఈ శకము మీడియన్ సామ్రాజ్యమును జయించి పారశీక సామ్రాజ్యంలో సమ్మేళనమొనర్చిన సైరసుద్గ్రేటు అనువానివలన క్రీ॥పూర్వం 550 సం॥రములో ప్రారంభింపబడినది.

వరాహమిహిరుడు "యుధిష్ఠిరకాలశక" ప్రారంభమును తెలుసు కొనుటకొక విధానమును తన బృహత్సంహితలో యుదహరించి యున్నాడు.

క్రీ॥ "ఆసన్ మఘాసుమునయః శాసతిపృథ్వీం యుధిష్ఠిరే నృపతౌ
షడ్ద్వికపంచద్వియుత (2526) శ్శక కాలః తస్యరాజ్ఞశ్చ (కాలః")
(బృహత్సంహిత 13-3)

తా॥ యుధిష్ఠిరమహారాజు భూమిని పాలించుచుండిన కాలమున సప్తర్షులు మఖానక్షత్రమందుండిరి. 2526 సంవత్సరములు శకకాలమునకు (అప్పుడు ప్రవర్తితమగుచుండిన శకకాలము అని అర్థము). కలిపిన ఆరాజు కాలము అనగా "యుధిష్ఠిరకాల"ము (యుధిష్ఠిరకాలశకము) లేక "లౌకికాబ్దము" వచ్చును. అని చెప్పియున్నాడు.

శకకాలము కలుపుటయన శాలివాహన శకమని మనవారలు భ్రాంతిపడిరి. ప్రస్తుత శాలివాహనశక సంవత్సరములు 1872 సం॥రములకు వరాహమిహిరునిచే పై శ్లోకమున చెప్పబడిన 2526 కలుపగా (1872 + 2526 =) 4398 వచ్చును. ఇదియే యుధిష్ఠిరుని పట్టాభిషేక సంవత్సరమనియు, ఆ సంవత్సరమునసే భారతయుద్ధము జరిగియుండినదనియు కాశ్మీరదేశపు చరిత్ర "రాజతరంగిణి" గ్రంథకర్తయగు "కల్హణ పండితుడు" పొరపాటుపడి 12 వ శతాబ్దములో వ్రాసియుండెను. దానిలోని పొరపాటును గ్రహించలేని కొందరు చరిత్రకారులు కలి 652 సం॥రములో భారతయుద్ధము జరిగినట్లు వ్రాసియుండిరి. వరాహమిహిరునిచే చెప్పబడిన శకకాలము శాలివాహనశకముకాదు. అది అప్పటికింకనూ పుట్టియుండలేదు. అది "సైరసుద్రగేటు" అను పరిషియాదేశపు చక్రవర్తి పేరున యేర్పడిన శకకాలమైయున్నది. దాని ప్రారంభము క్రీ॥పూ॥ 550 సంవత్సరము. (ఎక్ సైక్లోపేడియా బ్రిటానికాలో చూడుము) పర్షియన్ సామ్రాజ్య మాకాలమున పంజాబువరకు వ్యాపించియున్నది. పంజాబులో కూడా కొంతభాగము పరిషియన్ సామ్రాజ్యములో చేరియున్నది. అదిగాక భారతదేశమును పరిపాలించుచుండిన మగధచక్రవర్తులకు, పరిషియన్ చక్రవర్తికిగల స్నేహసంబంధముచే నా శక మీదేశమున ఉత్తరభాగమున వాడబడినది యుధిష్ఠిరుని కాలమనునది యుధిష్ఠిరుని పట్టాభిషేక సం॥రముకాదు. ఆతడు రాజ్యముచేయుచుండిన కాలమున్నూ కాదు. యుధిష్ఠిరుడు స్వర్గారోహణ మొనర్చిన సంవత్సరము. ఆ సంవత్సరమున యుధిష్ఠిరుని జ్ఞాపకార్థము లోకులచే యొక శకము ఏర్పరచబడినదని లోగడ చెప్పియున్నాము. దీనికి "యుధిష్ఠిరకాల" మనియు "లోకకాల"మనియు పేర్లు గలవు. దీని ప్రారంభము కలి 26 సం॥రము

(క్రీ॥ పూ॥ 3076 సం॥రము) వరాహామహిరుడు చెప్పిన సైరసు శక కాల సం॥రము క్రీ. శ. 1950 సం॥రమునకు (క్రీ. పూ. 550 + 1949 =) 2499 సంవత్సరములగును. దానికి 2526 కలుపగా 2499 + 2526 = 5025 సం॥రములు వచ్చును. ఇవియే యుధిష్ఠిరకాలశక సం॥రములు. ఇప్పుడు కలిశకం 5050 నుండి 5025 తీసివేయగా కలి 25 సం॥రము వచ్చును. కలి 26 సం॥రమున "యుధిష్ఠిరకాల శక" ప్రారంభ సంవత్సరము. దీనినిబట్టి వరాహమిహిరునిచే చెప్పబడిన శకకాలము సైరసు శక మనుట స్పష్టము. మన పంచాంగములలో చెప్పబడుచుండిన కలిశకము లెఖ్ఖ సైరసు శకము సరిపోవుచున్నది. శాలివాహనశకము తప్పు చున్నది. ఈ పొరబాటును గ్రహింపలేని సిద్ధాంతులు బృహత్సంహితలో ఆ శ్లోకము తప్పై యుండవచ్చునని కొందఱును, ప్రక్షిప్తము కావచ్చు నని కొందఱును చెప్పుచు నా శ్లోకము నుపేక్షించుచుండిరి. కొందరు దాని ననుసరించి దానికి శాలివాహనశక సం॥రములు కలిపి కలియుగ ములో 653 సంవత్సరములకు భారతయుద్ధము జరిగియుండునని నిర్ణ యించుచుండిరి. సైరసు శకముగా తీసుకొనిన కలి 26 లో యేర్పడిన యుధిష్ఠిరకాల శకమునకు సరిపోవును. అప్పుడు యీ వికల్పములన్నియు అంతరించి సత్యమైన కాలనిర్ణయమును చేయగలుగుదుము. ఈ సైరసు శకమునే కాశ్మీరములోను ఆ చుట్టుప్రక్కలను శాసనములలో వాడి యుండిరి. దానిని గుర్తించలేక పాశ్చాత్య పండితులు 1. "చాస్తనుని" శక మని కొందరు "కడ్‌ఫిశన్ II" (Kadphises II) దని కొందరును "విమకాడ్‌ఫిశన్" (Vima - Kadphises) శకమని డాక్టర్. "స్టెన్ కోనో" (Dr. Sten Konow) అను నాతడును, "కానిష్క-వాసిష్క-హువిష్క" కావచ్చునని కొందఱు అనేక విధముల వికల్పములను జేయుచు దేనికో యొక దానికి తగిల్చి రాజవంశావళి తేదీలను తారుమారుచేయుచుండిరి.

(Vide Ancient History of the Deccan. P. 34. By G. Jouveau Dubreuil. Ed. 1920).

అదిగాక అలెగ్జాండరుకాలమునకు వున్న మగధరాజు మౌర్య చంద్రగుప్తుడని యెంచబడుటచే కాలములన్నియు తారుమారై కల్లో

లమునకు కారణమైనది. అలెగ్జాండరుకాలమున నున్నది గుప్త చంద్ర గుప్తుడనియు ఉత్తర భారతమున దొరుకబడిన శాసనములు, నాణెము లలో వేయబడియున్నవనే శక సంవత్సరములుండియుండిన అవి సైరసు శకమునకు సంబంధించినవని యెంచి లెక్కవేసిన సర్వము సులభముగా పరిష్కారమునకు రాగలదు.

మజీయు ((ప్రాగెసు రిపోర్టు ఆర్చియా లాజికలో నర్వేఆఫ్ ఇండియా; వెస్టరన్ సర్కిల్‌లో 1914–1915,67) లోగల శాసనములో యుదహరింపబడిన 52 అంకె క్రీ॥ శ॥ 78 లో ప్రారంభమైన శకసంవత్స రముగా భ్రాంతిపడుటవలన రాజవంశావళికి సరియైన కాలనిర్ణయము చేయలేకుంటిమి. ఆ శాసన మందిట్లున్నది—

"Rajna Chaistanasa Ysamotikaputrasa Rajna Rudradamasa Jayadamaputrasa Varsha dvipachase 52.". అని వున్నది.

(Ancient His. of the Deccan By G. J. Dubreuil P. 26.)

దీనికిట్లు అర్థము చేయబడినది.

"In the 52nd year, in the reign of Rudradaman, son of Jayadaman, grandson of Chastana and great grandson of Ysamotica." (Do Page 26).

ఈ 52 అంకె శక సం॥రముగా నెంచబడినది. ఇది పొరబాటు.

సరియైన తెలుగు అర్థము :—

"సామోతిక పుత్రుడైన రాజాచాస్తనునియొక్క పుత్రుడైన జయదమనునియొక్క కుమారుడైన రాజా రుద్రదమనునియొక్క యేబది రెండవ సంవత్సరమందు" అని అర్థము. ఇందులోని సంవత్సరములు శకసంవత్సరములని చెప్పదగిన దేమియులేదు. రుద్రదమనుని రాజ్య కాలమున యేబది రెండవసంవత్సరమని స్పష్టముగా తెలియుచుండగా పాశ్చాత్య పండితులు అది శక సంవత్సరమని కల్పనచేసి శకసంవత్సర ప్రారంభము క్రీ॥ శ॥ 78 కి 52 సం॥రములు కలిపి రుద్రదమనుడు క్రీ॥ శ॥

78 నుండి 130 సంll రము వఱకు రాజ్యము చేసినట్లు చెప్పియుండిరి. ఇది పొరబాటు. పై శాసనములో యే శక ము చెప్పబడి యుండ లేదు.

" డూ బ్రాయిలో" పండితుడిట్లు చెప్పుచున్నాడు.

" రాజన రుద్రదామస జయదామ పుత్రస వ్షే "

(Vide P. 27 of His. Book).

Can mean only one thing: " the reign of Rudradaman "

అనగా " రుద్రదమనుని రాజ్యకాలము" అని మాత్రమే అర్థము కాగలదని వ్రాసియున్నాడు. కాని శక సంవత్సరములని వున్నట్లు అంగీకరించ లేదు. ఆ కాలమున ఉత్తరభారతములోని శాసనములయం దెచ్చట నైనను శకసంవత్సరములని స్పష్టముగా చెప్పబడిన యెడల అట్టిశకము సైరసుశకముగా యెంచబడవలయునుగాని ఇతర శకము లేమియు కావు. అట్టి యితరశకము లున్నటుల కనుబడుట లేదు.

2. శ్రీ హర్ష శకము

కలి 2645 క్రీll పూll 457 సంllరం

పాశ్చాత్య పండితులు భారతదేశ ప్రాచీనతను తగ్గించుట కనేక విధముల పాటుపడిరి. భారతయుద్ధకాలమును కలిశక నిర్ణయమును భారతీయుల సంస్కృత వాఙ్మయమునందు చెప్పబడినవిధము ననుసరించిన సరియైన కాలనిర్ణయము జరిగియుండేది. అట్లు చేయుటకు వారికిష్టము కానందున భారతయుద్ధ కాలమును, కలిప్రవేశకాలమును త్యజించి యుండిరి. కలిశక సంవత్సరములలో చెప్పబడి యుండిన హాంశములుగల శ్లోకము లుపేక్షింపబడి అసందర్భమైన ఊహాగానము చేయబడినది. శకకాలము చెప్పబడినచోట్ల సైరసుశకము నొదిలి యిటీవల రాబడిన శాలివాహన శకమున కంటగట్టిరి. కలి 2645 సంllరం క్రీll పూll 457లో శ్రీహర్ష శకము ప్రవర్తితమై యుండగా దానిని ఆల్బెరూని మొదలైన అన్యదేశ ఖగోళ శాస్త్రపండితులు గుర్తించి దాని ప్రారంభం క్రీll పూll 457 అని చెప్పియుండగా దాని నుపేక్షించి క్రీll శకమున కిటీవల

606 లో వున్న శ్రీహర్ష శిలాదిత్యుని కాలమున యొకశకము ప్రవర్తితమైనటుల కల్పించిరి. శ్రీహర్ష శిలాదిత్యుని కోర్టులో 15 సంవత్సరములుండి పూజింపబడుచుండిన బౌద్ధభిక్షువు "హవునిత్సాంగు"గాని శ్రీహర్ష శిలాదిత్యుని చరిత్ర వ్రాసిన "బాణకవి" గాని, పిమ్మట నాలుగువందల సంవత్సరములకీ దేశమునకు వచ్చిన అల్బెరూనిగాని గుర్తించని, వున్నట్లు మాటమాత్రముగానైనను చెప్పబడని-శ్రీ హర్ష శిలాదిత్యుని శకమొకటి క్రీ॥ శ॥ 606 వున్నటుల కల్పించిరి. శ్రీహర్ష శకమని చెప్పబడిన విషయముల నన్నిటిని యీ కల్పితశకమున కంటగట్టి రాజుల కాలములను తారుమారొనర్చిరి.

అలెగ్జాండరు దండయాత్ర

కలి 2776 సంవత్సరము (క్రీస్తుపూర్వం 326 సం॥)రమున గ్రీసుదేశపు రాజైన "అలెగ్జాండరు" భారతదేశముపైకి దండెత్తి పశ్చిమోత్తర భారతమున ప్రవేశించి కొందరు కొండనాయకులను, పురుషోత్తముడనెడి "చిన్న" రాజును యోడించెను. అటు పిమ్మట నాతడు తూర్పురాజ్యము మీదికి పోవలయునని ప్రయత్నించి అచ్చటి రాజు లెవరనియు, వారి బల మెంతనియు విచారించుచుండ మగధచక్రవర్తియైన "చంద్రశ్రీ" యను ఆంధ్ర రాజు గలడనియు నాతనికి బహుళసైన్యములు గలవని విని తన దండయాత్రను విరమించుకొని వెనుకకు మళ్లెను.

Alexandar was told "King Agrammes or Xandrames kept in the field an army of 20,000 cavalary, 200,000 infantry, 2000 chariots and 3000 or 4000 elephants." (Vide Rapson's Ancient India P. 469).

తా॥ అగ్రేమ్సు జాంద్రేమ్సు అను రాజువద్ద యిరువదివేల అశ్వికసైన్యమును, రెండులక్షల కాల్బలమును, రెండువేల రథములును, మూడులేక నాలుగువేల యేనుగులును యెల్లపుడును యుద్ధమునకు సన్నద్ధమై యుండునని అలెగ్జాండరు వినెను. అని గ్రీకు చరిత్రకారులును, రాప్సను మహాశయుడును వ్రాసియున్నారు.

"Alexandar had learned from Phegeus that beyond the Indus was a vast desert of twelve days journey, and at the furthest borders thereof ran the Ganges. Beyond this river dwell the Tabenians and the Gangaridae whose king's name was "Chandramas", who had an army of 20,000 horse, 2,00,000 foot, 2000 chariots and 4000 elephants."

(The Glories of Magadha. By T. N. Samaddar. P. 23).

తా॥ సింధునదిని దాటిన పండ్రెండు దినములు ప్రయాణించ వలసిన యెడారి (రాజపుటానా యెడారి) యున్నటులను, దాని కావల సరిహద్దున గంగానది ప్రవహించుచున్నదనియు, దానికి పిమ్మట దానిని అంటి 'తబినియనులు' గంగాతీరవాసులయిన బంగాళీయులును నివసించు చుండిరనియు, వారి రాజుపేరు "చంద్రమాస్" (చంద్రశ్రీ) అనియు, అతనికి యిరువదివేల గుఱ్ఱపుదళమును, రెండులక్షల కాల్బలమును, రెండువేల రథములును, నాలుగువేల యేనుగులును గలవని "ఫెగియసు" అను వానివలన అలెగ్జాండరు తెలుసుకొనెను. అని "సమద్దారు" మహా శయుడు తన హిందూదేశచరిత్రలో ప్రాసియుండెను.

ఈ కాలమున గంగాకూల ప్రదేశములకేగాక కొంచె మెంచు మించుగా భారతదేశమున కంతకును ఆంధ్రుడగు మైనరు "చంద్రశ్రీ" యను ఆఖరు పులోమునికుమారుడు చక్రవర్తిగా నుండెను. ఈతనికి గార్డియనులుగా గుప్త చంద్రగుప్తుడును ఆతని కుమారుడగు సముద్ర గుప్తుడును రాచకార్యములను చక్కబెట్టుచు మంత్రులుగాను, సైన్యాధ్య క్షులుగాను పనిచేయుచుండిరి ఈ సందర్భమును పురస్కరించుకొని గ్రీకు చరిత్రకారులు మగధయందానా డుండిన రాజులను ప్రాయుటలో మూడుపేర్లను పేర్కొనియుండిరి. ఆ ముగ్గురు తండ్రి, కుమారుడు, మనుమడుగా వారు భావించి ప్రాసియుండిరి.

అందు "చంద్రశ్రీ" అను రాజును "అగ్రేమ్సు" అని "కర్టియసు" (Curtius) అను చరిత్రకారుడును, "జాండ్రేమ్సు" అని "డియోడో రసు" (Diodorus) అను చరిత్రకారుడును ప్రాసియుండిరి. ఈ గ్రీకు

పదములకు సరియైన సంస్కృతపేరు "చంద్రమాస్"గా నుండునని "ఇ. జె. రాప్సన్" మహాశయుడు తన కేంబ్రిడ్జి హిస్టరి వాల్యూం I ప్రాచీన భారతవర్ష ము. 1922 సం॥ కూర్పు 469–470 పుటలలో వ్రాసి యున్నాడు :

"Chandramās would be the equivalent of his Greek appellative". (P. 469–470).

తా॥ (ఆగ్రేమ్సు లేక జాంద్రేమ్సు) అను గ్రీకు నామముకు "చంద్రమాస్" అను శబ్దము సమానముగా నుండును అని వ్రాసి యున్నాడు.

"చంద్రమాస్ = చంద్ర శ్రీ" దీనిలోనుండెడి "శ్రీ" కారము నుచ్చరింపలేక "శ్రీ" యనునది "మాస్"గా మార్చబడి యుచ్చరింప బడినది.

కనుక అలెగ్జాండరుకాలమున "మగధ" యందు రాజ్యముచేయు చుండిన రాజు మైనర్గైన ఆంధ్రరాజు "చంద్ర శ్రీ"గాని మహాపద్మనంద కాడు. మైనరుకు గార్డియనులుగా రాజ్యాధికారమును చలాయించు చుండినవారు "గుప్త చంద్రగుప్తుడు"ను యీతని కుమారుడు "సముద్ర గుప్తుడు"నై యుండిరి.

1. చంద్రశ్రీ 2. చంద్రగుప్తుడు 3. సముద్రగుప్తుడు ఈమూడు పేర్లకు 1. జాంద్రేమ్సు లేక చంద్రమాస్, 2. శాంద్రొకొట్టసు, 3. శాంద్రొసిట్టసు అని గ్రీకులు వాడియుండిరి.

ఇందు రెండవ గ్రీకుపేరు శాంద్రొకొట్టసు = చంద్రగుప్తుడుగా గుర్తింపబడినది. ఈ చంద్రగుప్తుడు మౌర్య చంద్రగుప్తుడైన యెడల యీతనికి ముందు రాజ్యము చేసినవాడు "మహాపద్మనంద". యీ పేరుకు జాంద్రేమ్సు" అను పేరుకు యెట్టి పోలిక లేదు. "జాంద్రేమ్సు" అను గ్రీకు పదము సంస్కృతమున "చంద్రమాస్"గా నుండును. "చంద్రమాస్" "చంద్ర శ్రీ"గా గుర్తించుటకెట్టి యాక్షేపము లేదు. "చంద్రమాస్" "మహాపద్మనంద"గా గుర్తించుటకెట్టి సావకాశము గనుపింపదు. మూడవ

పేరు "శాండ్రొసిప్టసు" మౌర్య చంద్రగుప్తుని కుమారుడు "బిందు సారుడు" ఇతనికి "అమిత్రఘాతుడ"ని బిరుదునామము. బౌద్ధగ్రంథము లలో "అమిత్రఘాతుడ"నియే తరుచుగా వాడబడినది. "శాండ్రొసిప్టసు" పదము "బిందుసారుడు" అనిగాని "అమిత్రఘాత" అనిగాని గుర్తించుట కెట్టి పోలిక కనుపించదు. "అమిత్రఘాత" యనుదానికి గ్రీకు భాషలో "అమత్రోఛేట్సు" అని ప్రయోగములుండియున్నవి. గ్రీకులు "అమిత్రో ఛేట్సు" అనియే వాడియుండిరి.

"Chandragupta's son Bindusara or Amitrochates to give him his Greek name."

(Chambridge His. By E. J. Rapson Vol. I P. 433)

తా॥ మౌర్య చంద్రగుప్తునియొక్క కుమారుడు "బిందుసారుడు". ఆతని గ్రీకు పేరు "అమిత్రోఛేట్సు" అని స్పష్టముగా చెప్పబడి యున్నది.

గ్రీకుపేరు	పొరబాటుగా ఇదివఱకు గుర్తింప పడినపేరు	న్యాయముగా గుర్తింప బడవలసిన పేరు
1. జాండ్రేమ్సు లేక చంద్రమాన్	మహాపద్మనంద	చంద్రశ్రీ
2. శాండ్రో కొట్టసు	(మౌర్య)చంద్రగుప్తుడు	(గుప్త) చంద్రగుప్తుడు
3. శాండ్రోసిప్టసు	బిందుసార లేక అమిత్రఘాత	సముద్రగుప్తుడు

పై 1,3 పేర్లను పోల్చిచూచిన యిదివరకుపోల్చి చరిత్రలలో యెక్కించిన పేర్ల కెట్టిపోలికయు కనుపించుటలేదు. 1వ పేరు "చంద్రశ్రీకిని" 3వ పేరు "సముద్రగుప్తునికి"ని సరిగా సరిపోలుచున్నవి. రెండవపేరు చంద్రగుప్తుడు రెంటికి సమానమే కాని మౌర్యుడుకాదు. గుప్తవంశము వాడు.

గుప్తవంశకథనము

నేపాలురాజ్య పరిసరములయందు "లిచ్ఛవీ" శాఖకు చెందిన సూర్యవంశ క్షత్రియ కుటుంబము గలదు. లిచ్ఛవీశాఖకు చెందిన కుటుంబములవారందరు రాజులని పిలువబడుచుందురు. (మన ఆంధ్ర దేశములో ఉభయగోదావరిజిల్లాలలో "రాజు"లని పిలువబడు కుటుంబములున్నవి.) రైతులవలన పన్నులు రాబట్టుకొనదగిన భూములున్న వారందరు రాజులని పిలువబడుచుండెడివారు. ఈ విషయము యీ గ్రంథ కర్తగారిచే వ్రాయబడిన "గుప్తరాజులెవరు?" అనెడిగ్రంథమున సప్రమాణముగా నీయబడినది. ఈ గుప్త కుటుంబము లోకములో ప్రఖ్యాతికి రాగల కాలముకుముందు "శ్రీగుప్త" యను పేరున యొక సంపన్న గృహస్థుగలడు. అతడా ప్రాంతములయందుగల "లిచ్ఛవీ క్షత్రియశాఖ" వారికి కులపెద్ద. ఈతని కుమారుడు "ఘటోత్కచగుప్త". ఇతనికి "చంద్ర గుప్తుడు" అనెడి కుమారుడు గలడు. గుప్త కుటుంబము "లిచ్ఛవీ" శాఖకు చెందినదగుటయేగాక కులపెద్దగానుండి గొప్ప భూస్వామి యగుటవలన లిచ్ఛవీశాఖకు చెందిన నేపాలురాజు తన కుమార్తె "కుమారదేవి"ని చంద్రగుప్తుని కిచ్చి వివాహ మొనర్చి యుండెను. అప్పటికి చంద్రగుప్తుడు మగధచక్రవర్తులలో ఆఖరివాడగు పులోమాయి వద్ద సైన్యాధికారిగా నుండెను. వివాహమైన పిమ్మట "చంద్రగుప్తుడు నేపాలురాజుల సహాయముతో ఉత్తరబీహారు ప్రాంతమున రెండు జిల్లాలను, (బీహారుజిల్లా, టిర్హూటుజిల్లాలు) అయోధ్యను జయించెను. చంద్రగుప్త, కుమారదేవి దంపతులకు "సముద్రగుప్తు"డను కుమారుడుదయించెను ఈ తండ్రి కుమారులిద్దరు మగధలోని ఆంధ్ర శాతవాహన చక్రవర్తుల కొలువులో మంత్రి, సైన్యాధ్యక్ష పదవులాక్రమించి యుండిన సందర్భములో ఆఖరు ఆంధ్ర చక్రవర్తి యగు పులోమాయి చనిపోవుటయు పులోమాని కుమారుడు "చంద్రశ్రీ" యను నాతడు మైనరుగా నుండుటయు, చంద్రగుప్త, సముద్రగుప్తులు మైనరు చక్రవర్తికి గార్డ్డియనులుగా నేర్పడుటయు తటస్థించినది. ఆ కాలమునసే పరదేశీయులు దేశముమీదకు దండెత్తి ప్రజలను దోచుకొనిపోవుచుండిరి.

అలెగాండరు దండయాత్రయు నా కాలమందే వచ్చియున్నది. ఈసందర్భమును పురస్కరించుకుని మైనరు చక్రవర్తియగు "చంద్రశ్రీ"ని సంహరించి గుప్త చంద్రగుప్తుడు రాజయ్యెను. (క్రీ॥ పూ 327–320) గుప్త చంద్రగుప్తుని పట్టాభిషేక కాలము క్రీ॥ పూ॥ 317 సం॥నుండి "గుప్త శకము" ప్రారంభింపబడి ప్రచారములోనికి వచ్చియున్నది. కాని సామంత రాజుల భయమున నాతడు మగధయందు చక్రవర్తిగా ప్రకటించుకొనక బాలక తన స్వంతరాజ్యమగు పాటలీపుత్రమున పట్టాభిషిక్తుడైనందున సామాన్య రాజుగానే పరిగణింపబడినాడుగాని మగధ చక్రవర్తిగా పరిగణింపబడియుండలేదు. ఆతని కుమారుడు "సముద్రగుప్తుడు" చక్రవర్తి కాగోరి దేశముపైకి దండెత్తి సామంతరాజులను లోబరుచుకొని, శక, హూణాదిరాజులను దేశమునుండి వెడల నడచి వారిస్థానే పూర్వపు ఆర్యరాజులను నిలిపియుండెను. సముద్రగుప్తుడు చక్రవర్తియై "అశ్వమేధయాగ" మొనర్చెను. (క్రీ॥ పూ॥ 320–269)

గుప్తరాజుల శాసనములు

సముద్రగుప్తుని జయములను గురించి అశోకుని శాసనము వ్రాయించబడియుండిన "అలహాబాదు రాతిస్తంభము" మీద చెక్కబడి యున్నది. (డాక్టరు ఫ్లీటుగారి "గుప్తశాసనములు నెం. 1)

ఆ వివరములన్నియు యీ గ్రంథకర్తగారిచే వ్రాయబడిన "కలి శక విజ్ఞానము" తృతీయభాగము 31 లగాయతు 34 వరకు గల పుటలలో చూడగలరు. సాగరుజిల్లా "ఇరాను" అను ప్రదేశమున వేరొక శాసనముగలదు. అందు ఆతని రాజ్యము సాగరుజిల్లావరకు వ్యాపించి యున్నట్లు గలదు. (ఫ్లీటు గుప్తశాసనములు నెం. 2)

ఆతని కుమారుడు రెండవ చంద్రగుప్తుడు (క్రీ॥ పూ॥ 269–233) భిల్సావద్దగల ఉదయగిరిలో (తూర్పుమాల్వా) వేసిన శాసనమొకటి గలదు. అది గుప్తశకం 82 వ సం॥రములో వేయబడినది.

(ఫ్లీటు గుప్తశాసనములు నెం. 3)

(గుప్తశక ప్రారంభం క్రీ॥ పూ॥ 327 సం॥ అని యీ గ్రంథమున సప్రమాణముగా ఋజువుచేయబడి యున్నది) గుప్తశకం 82 సం॥ క్రీ॥పూ॥ 245 సం॥కమునకు సమానము. రెండవ చంద్రగుప్తుని "మధుర" రాతి శాసనములో కుషానులక్రిందనుండిన రాజ్యమును తాము జయించి నట్లును గుప్తరాజ్యమంతవరకు వ్యాపించి యున్నటులను గలదు.

(డా॥ ఫ్లీటు గుప్తశాసనములు నెం. 4)

రెండవచంద్రగుప్తుని అలహాబాదువద్దగల "గధ్వా" శాసనములో గుప్తశకం 88 వేయబడినది. (క్రీ॥పూ॥ 327–88 =) క్రీ॥పూ॥ 239 సం॥ సమానము

(గుప్తశాసనములు నెం. 5)

ఆతనిచే వేయబడిన "సాంచీ" శాసనములో గుప్తశకం 93 సం॥ వేయబడినది. ఇది క్రీ॥ పూ॥ 234 సం॥రములకు సమానము.

(ఫ్లీటుగుప్త శాసనములు నెం. 6)

ఆతనిచే వేయబడిన వేఱొక శాసనము "ఉదయగిరి" యందు గలదు. దానిలో తేదీలేదు. (ఫ్లీటు గుప్తశాసనములు నెం. 7)

ఈ పై శాసనములవలన రెండవ చంద్రగుప్తునికాలమున పశ్చిమోత్తరరాష్ట్రములు, మాల్వా, మధ్యప్రదేశములు జయింపబడి ఆతని రాజ్యములో చేర్చుకొనబడినవి. ఈతడు మాల్వా (ఉజ్జయిని ముఖ్య పట్టణం) రాష్ట్రమును క్రీ॥ పూ॥ 245 కు ముందే జయించియుండినట్లు ఉదయగిరి శాసనమువలన తెలుసుకొనవచ్చును. ఉజ్జయినీ మహాక్షత్రపుల కాలమున ఆఖరు తేదీ శక సం॥ 310. ఈ శకము సైరసు శకముగాని శాలివాహన శకముకాదు. దానిని శాలివాహన శకముగా నెంచి లోగడ చరిత్రకారులు (310 + 78 =) క్రీ॥ శ॥ 388 సంవత్సరముగా నిర్ణయించిరి. ఇది పొరబాటు. సైరసుశకం క్రీ॥ పూ॥ 550 నుండి 310 తీసివేయగా క్రీ॥ పూ॥ 240 సంవత్సరము వచ్చును. ఈ సంవత్సరములోగాని లేక దీనికి ఒకటి రెండు సం॥రములలోగాని మహాక్షత్రపులను రెండవ చంద్రగుప్తుడు నాశనముచేసియున్నాడు రెండవ చంద్రగుప్తునికి పిమ్మట ఆతని కుమారుడు "కుమారగుప్తుడు" రాజ్యమునకు వచ్చియుండెను. (క్రీ॥ పూ॥ 233 – 191). ఈతని కాల

మున వేయబడిన శాసనములు ఆఱుగలవు. అందు రెండు "గధ్వా" లోను, ఒకటి పశ్చిమోత్తర పరగణాలలోని "ఈటా" జిల్లాలోగల "బిల్సాదు" వద్దను, ఒకటి అలహాబాదుజిల్లాలోని "మంకువారు"లోను, ఒకటి "మధుర" వద్దను, వేరొకటి పశ్చిమ మాల్వారాష్ట్రమునగల "మంద సార్"లోను గలవు. "గధ్వా"లోని యొక శాసనములో 93 సంవత్సరము వేయబడియున్నది. అది క్రీ॥పూ॥ 229సంవత్సరముకు సమానము. "బిల్సాదు" శాసనములో 93 వున్నది. ఇది క్రీ॥ పూ॥ 231 సంవత్సరముకు సమానము.

"మధుర" శాసనములో గు॥ శ॥ 113 సం॥ వేయబడినది. ఇది (327 – 113 =) క్రీ॥ పూ॥ 214 సంవత్సరముకు సమానము. "మంద సార్"లోని శాసనములో వేయబడిన 493 సం॥ మాల్వాశకమనియు, అదియే విక్రమశకముగా పరిగణింపబడినదనియు, క్రీ॥ పూ॥ 57 సం॥ దానికి ప్రారంభమనియు శ్రీ భండార్కరు మహాశయుడు వ్రాసి యున్నాడు. అది "మాలవగణ"శకముగాని "మాలవ" శకముకాదు. దానిని "విక్రమశకము"గా నెంచుట పొరబాటు. ఈవిషయమున వారిచే చేయబడిన విచారణ పద్ధతిని వారి మాటలలోనే దిగువ చూపుచుంటిమి.

౫. మా ల వ గ ణ శ క ము

కలి 2377 క్రీ॥ పూ॥ 725 సం॥

"మాలవానాంగణస్థిత్యాయాతే శతచతుష్టయె।
త్రినవతి అధికేబ్దానాం" అని వున్నది.

డాక్టరు ఫ్లీటు శాసనమును కనుగొన్నను డాక్టరు పి. పీటర్సన్ (Dr. P. Peterson) అను నాతడు దానిని విక్రమశక సంవత్సరముగా ప్రథమమున ప్రకటించియున్నాడు. దాని కాత డిట్లు అర్థము చెప్పి యున్నాడు:

"When four hundred and ninty-three years from the establishment (in the country?) of the tribes of Malavas had passed away."

(Vide Jour. B. B. R. A. S. Vol. XVI P. 381).

తా॥ మాలవజాతివారలు (దేశమున) స్థిరపరుపబడిన కాలము మండి 493 సం॥రములుకు,

భండార్కారుగారి Commemoration Vol. P. 190.)

Dr. Fleet చేసిన అర్థము :—

"When, by the reckoning from the tribal constitution of the Malavas, four centuries of years, increased by ninty-three, had elapsed."

(Indian Antiquities Vol. XV Page 201. Gupta Insc. P. 87).

తా॥ మాలవజాతివారల రాజ్యకూట మేర్పడినది లగాయతు 493 సంవత్సరం జరిగిన కాలమున—

"మందసార్"లో దొరికిన యింకొక శాసన మందిట్లున్నది.

"పంచసు శతేషు శరదాం యాతేష్వేకాన్న నవతి సహితేషు
మాలవ-గణ-స్థితి వశాత్॥" దీనికి ఫ్లీటుచేసిన అర్థము.

"from (the establishment of) the supremacy of the tribal constitution of the Malavas."

(Gupta Insc. P. 158).

అని వ్రాసి "వశాత్" అను దాని అర్థముచెప్పుట కష్టమని వ్రాసి యున్నాడు.

పై డాక్టర్గిద్దరు అర్థముచేసినట్లు "స్థితి" అనుదానికి "స్థాపన" అని అర్థము చేయరాదనియు, కీల్‌హార్న్ పండితుడు "గణ" = "గణన" అని అర్థము చేసియున్నాడుగాని అది సరికాదనియు భండారుకారుగారనుచున్నారు.

పై వాక్యముకు సరియైన అర్థము :—"మాలవగణ" మేర్పడినది లగాయతు 589 సం॥రములు గడచినదగుచుండగా అని అర్థము. గణ మనగా "సమూహము" "మాలవగణ" అనగా మాలవ జన సమూహము.

శాసనములోని పూర్తివాక్యము

" పంచసు శతేషు శరదాం యాతేష్వేకాన్న నవతిసహితేషు
మాలవ గణస్థితి వశాత్ కాలజ్ఞానాయ లిఖితేషు॥ "

(గుప్తశాసనములు 154 పుట)

తా॥ " మాలవజాతి ప్రజలలో కాలజ్ఞానము కొరకు యేర్పరుప బడి సాంప్రదాయ సిద్ధమై పరంపరా వచ్చుచుండిన కాలమునుండి అయిదువందల యెనుబది తొమ్మిది సంవత్సరములు జరిగినకాలమందు " లేక " కాలజ్ఞానముకొరకు యేర్పరపబడిన "మాలవగణ" అనెడి శకము ననుసరించి 589 సంవత్సరములు జరిగిన కాలమున " అని అర్థముచేసిన యెక్కువ సమంజసముగా నుండును. పై వాక్యములో " కాలజ్ఞానాయ లిఖితేషు " అను చివరవాక్యము వదిలివేయబడినందున స్పష్టముగా అర్థముచేయుట కవకాశము తగ్గిపోయినది. " కాలజ్ఞానాయ లిఖితేషు " అనగా కాలజ్ఞానముకొరకు లిఖింపబడిన లేక యేర్పరుపబడిన అని అర్థమిచ్చును. ఈ వాక్యముకూడా చేర్చబడిన " కాలజ్ఞానముకొరకు మాలవదేశ ప్రజలచే (గణ) యేర్పరుపబడి పరంపరా సాంప్రదాయ సిద్ధముగా వచ్చుచుండిన కాలమునుండి 589 సంవత్సరములు జరిగినట్లు స్పష్టముగా తెలియుచున్నది. అది మాలవదేశ ప్రజలచే యేర్పరుపబడిన " మాలవగణ " అను పేరుగల శకమైయున్నది. కాని అది యే రాజు వలనను యేర్పరుపబడి యుండలేదు. అది యెట్టి రాజుకు సంబంధించినది కాదు. మాలవదేశ ప్రజలు తమ స్వాతంత్ర్య స్థాపన దినమునుండి ప్రారంభించి పరంపరా లెక్కించుకొనుచుండిన సంవత్సరములై యున్నవి. దానిని "మాలవగణ" శకమనుటయే న్యాయము. విక్రమశకంకాదు.

"1912–13 సంవత్సరమున " మందసార్ "లో మూడవశాసనము నావల్ల (భండార్కరుగారివల్ల) కనుగొనబడినది. దానిలో యిట్లున్నది.

"శ్రీ మాలవగణామ్నాతే ప్రశస్తే కృతసంజ్ఞితే।
ఏకషష్ఠి అధికేప్రాప్తే సమాశత చతుష్టయే॥ "

తా॥ "కృత" మనుపేరు గల్గి ప్రశస్తమై సాంప్రదాయ సిద్ధముగా రాబడిన "మాళవగణ" శకమున 461 సంవత్సరము ప్రాప్తించిన దగుచుండగా" అని అర్థము. దీనినిగురించి శ్రీ భండారుకారు మహాశయులిట్లు వితర్కించి యుండిరి.

ఇందులోని "మాలవగణామ్నాతే" అను వాక్యముపై రెండు మందసార్ శాసనములలోని "మాలవానాం గణస్థిత్యా" "మాలవ గణస్థితి వశాత్" అనువానికి సమానము ఇప్పుడు "మాళవగణా మ్నాతా" అనగా అర్థమేమి? "ఆమ్నాయ" మనగా అమరకోశ ములో "సాంప్రదాయ" మని అర్థముగలదు. గనుక దానికర్థము "మాళవజాతి వారివలన సాంప్రదాయ సిద్ధముగా రాబడిన" అని

చెప్పబడవలయును. "స్థితి" అనగా "స్థిరమైన వాడుకగలది" అని అర్థము నిచ్చును.

పై వాక్యములో "కృతసంజ్ఞితే" అనునది తేదీకి విశేషణము. రెండవ పాదములో చెప్పబడిన 461 తేదీకి విశేషణముగనుక "కృత సంజ్ఞితే" అనగా "విక్రమ శకమని అర్థము చేయబడవలెనని శ్రీ భండా ర్కారుగా రనుచున్నారు ఇంకను ఆయన యిట్లనుచున్నారు.

1915 సంవత్సరములో రాజపుటానా, ఉదయపూరు రాజ్యమున "చిటోర్ ఘర్"కు వుత్తరముగా ఏడుమైళ్ళ దూరములోగల "నాగరి" అనుచోట నాలుగవ శాసనమును కనుగొంటిని. అందిట్లున్నది.

"కృతేషు చతుర్షువర్ష శతేషు ఏకాశీత్యుత్తరే స్వస్యామ్
మాలవపూర్వ్యాయాం 400.80.1 కార్తిక శుక్లపంచమ్యాం"

అనియున్నది ఇందులోగల "కృతేషు" పదమునకు "విక్రమ శకము" అని అర్థముచేసి యుండిరి. "విక్రమశక 481 సంవత్సరం కార్తిక శుక్ల పంచమి" అని చెప్పిరి. "మాలవపూర్వ్యా" అనగా "మాళవ

జాతివారికి సాంప్రదాయముగా వచ్చుచుండిన అని అర్థము చేసియుండిరి. "కృత" అనెడి పదమునకు అర్థమేదియైనను అది విక్రమశకమని

పూర్వము పిలువబడు చుండవచ్చునని శ్రీ భండార్కరు మహాశయు డనుచున్నాడు. (పేజీ 193–194)

పై వాక్యమునకర్థము—"సాంప్రదాయ సిద్ధముగా మాలవ జాతి వారికి వచ్చుచుండిన యీ మాలవగణమున 481 సంవత్సరం కార్తీకశుక్ల పంచమియందు అని అర్థము.

"మందసార్" శాసనములు మూడింటిలోను, "నాగరి"శాసనము లోను చెప్పబడిన (1) "మాలవానాంగణస్థిత్యా" (2) "మాలవగణ స్థితి వశాత్" (3) "మాలవగణామ్నాతే" (4) "మాలవపూర్వ్యాయాం" అను నాలుగు వాక్యములు యొకే అర్థమును సూచించుచున్నటుల శ్రీ భండార్కరు మహాశయులభిప్రాయపడియున్నారు.

"Malava purva" thus means "established or customary among the Malavas."

(Bhandarkar Commemoration Vol. P. 193)

"మాలవపూర్వా" అనగా "మాళవదేశస్థులచే స్థాపింపబడిన లేక సాంప్రదాయసిద్ధమైన"అని అర్థము చేసియుండుట సమంజసముగానే యున్నది. కాని దానిని విక్రమశకమనుట సరికాదు.

మాలవదేశస్థులకు సాంప్రదాయసిద్ధమైన అని చెప్పుటవలన మాలవజాతివారి ఉత్పత్తికాలముతోగాని లేక వారు స్వతంత్రరాజ్యము స్థాపించియుండిన కాలముతోగాని యేదియో ఒక ప్రాచీనకాలమున ప్రారంభింపబడి అప్పటినుండి సాంప్రదాయసిద్ధముగా వచ్చుచుండిన ఆచారమైన యెడలనే జాతికంతకు సమన్వయమగులాగున చెప్పబడును. ఒక రాజుతో సంబంధించియుండిన యెడల జాతికంతకు సమన్వయమగు లాగున చెప్పబడనేరదు. అటులనే మనమిప్పుడు కనుచుండిన శకము లన్నియు రాజుల పేరుననే చెప్పబడుచున్నవి. యుధిష్ఠిరశకము; సైరసు శకం; శ్రీహర్ష శకం; విక్రమార్క–శకం; శాలివాహనశకం యిత్యాదులు రాజుల పేరున పిలువబడుచున్నవి. "గుప్త"శకం – గుప్తరాజుల వంశము పేరున పిలువబడుచున్నది. లోకకాలము లేక లౌకికాబ్దము లోకులు అనగా దేశప్రజలవలన స్థాపింపబడినందున లోకుల పేరున పిలువబడినది.

అటులనే మాలవదేశస్థులందరికి సమన్వయించులాగున "మాలవానాం గణస్థిత్యా" "మాలవగణస్థితివశాత్" "మాలవగణామ్నాతే" "మాలవ పూర్వ్యాయాం" అనువాక్యములతో చెప్పబడినదిగాని ఒక రాజుకు సంబంధించినట్లు చెప్పబడియుండలేదు. "మాలవపూర్వ్య" అను దానిలోకూడను "గణ" శబ్దముచేర్చి చదువబడవలయును. అట్లు చేర్చిన "మాలవగణపూర్వ్య" యగును. పై నాలుగు శాసనములలోని వాక్యములలోను "గణ" శబ్దము చెప్పుటవలన అది మాలవజాతి నుద్దేశింపబడి యేర్పరుపబడిన శకమని అర్థమిచ్చుచున్నదిగాని యెవరో యొక మాలవరాజు నుద్దేశించినదికాదు. అందువలన దానిని "విక్రమశక"మని యెంచకూడదు. అది "మాలవగణ" శకమని పై వాక్యములలో స్పష్టము చేయబడినది. మాలవజాతికంతకు సంబంధించిన యొక గొప్ప సుదినమున ఆ శక మేర్పడియుండవచ్చును. దానిని తెలుసుకొనుటకు మనము మాలవరాష్ట్ర ప్రాచీన చరిత్ర నొక్కమారు తిలకించుదము.

మాల్వారాష్ట్ర ప్రాచీనచరిత్ర

మాల్వారాష్ట్రము భారత యుద్ధమునకు పూర్వము స్వతంత్ర రాజ్యము. భారతయుద్ధము లగాయతు హస్తినాపుర సామ్రాజ్యములో చేరిన సామంతరాజ్యముగా నుండి యున్నది. హస్తినాపుర సామ్రాజ్య మంతరించిన కలి. 1468 (క్రీ॥ పూ॥ 1634 సం॥) సం॥రములో మహా పద్మ నందుడు మగధలో భారతదేశ చక్రవర్తి యయ్యెను. ఆతడు సామంతరాజులనుగాదకు దండెత్తి క్షత్రియరాజు లందరను వధించి క్షత్రి యేతరుల రాజులనుగా చేసియుండెను.

అందువలన ఆతడు "సర్వక్షత్రాంతకోనృపః" సర్వ క్షత్రియులను నాశనముచేసిన రాజని పురాణములు వర్ణించినవి అటు పిమ్మట క్రీ॥ పూ॥ 850 సం॥రమున "ధుంజి" యనెడి బ్రాహ్మణుడు మాల్వాదేశ ప్రజా సహాయమున మాల్వారాష్ట్రమున ఒక బలమైన రాజ్యమును స్థాపించి దానికి తాను రాజయ్యెను. కాని మగధ సామ్రాజ్యమునకు

సామంతరాజ్యముగా నుండక తప్పినదికాదు. క్రీ॥ పూ॥ 730 సం॥ర ములో ధుంజీ వంశములోని యొక రాజు స్వతంత్రుడై "మాల్వా రాష్ట్ర ము" స్వతంత్ర రాజ్యముగా ప్రకటించుకొనెను.

"In Indian Manuscripts we find Malwa noticed as a seperate province eight hundred and fifty years before the Christian Era, when Dunji, to whom a divine origin is attributed, is said to have established the power of the Brahmins, and to have been the founder of a powerful dynasty."

"The family of Dunji is said to have reigned three hundred eighty seven years when Putraj, the fifth in descent, dying without issue, Alab Panwar a prince of a Rajput clan still numerous in Malwa, ascended the throne, establishing the Ponwar dynasty which continued to held sway for upwards of one thousand and fifty eight years."

"During the period that Dunji's family held Malwa, we find no particular mention of them until about seven hundred and thirty years before Christ, when Dunji's successor is said to have shaken off his dependence on the sovereign of Delhi. From this time we lose all trace of Kingdom of Malwa until near our own era, when Vikramaditya, a prince whom all Hindu authors agree in describing as the eucourager of learning and the arts, obtained the sovereignty."

(Memoir of Central India. By Ch. Payne M. A., P. P. 7, 8).

తా॥ హిందువుల ప్రాత గ్రంథములలో క్రీ॥ పూ॥ 850 సం॥ర ముకు చాలా పూర్వమునుండి "మాల్వా" రాష్ట్రము ప్రత్యేక రాష్ట్ర ముగా నున్నట్లును, దైవాంశసంభూతుడైన "ధుంజి" యను బ్రాహ్మ ణునివలన బలిష్ఠమైన యొక బ్రాహ్మణ రాజ్యము స్థాపింపబడినట్లును చెప్పబడినది శక్తివంతమైన యొక బ్రాహ్మణ రాజ్యమునకు "ధుంజి" మూలపురుషు డయ్యెను. ధుంజి వంశమువారు మూడువందల యెనుబది యేడు సంవత్సరములు రాజ్యము చేసిరి.

ధుంజినుండి ఐదవతరము రాజైన "పుత్రాజ" అను రాజు చని పోయెడి సమయమున తనకు సంతానములేనందున మాల్వారాష్ట్రములో యిప్పటికిని నివసించుచుండిన "అదాత్ పాన్వారు" వంశములోని యొక పిల్లవానిని పెంచుకొని రాజ్యము నిచ్చియుండగా అతడు రాజై "పాన్వారు" వంశమును రాజ్యమున స్థిరపరచెను.

ఈ పాన్వారు బ్రాహ్మణవంశమువారు వేయి యేబదియెనిమిది (1058 సం॥) సంవత్సరములు రాజ్యముచేసిరి. ధుంజీవంశములోని యొక రాజు ఢిల్లీ చక్రవర్తుల (లేక మగధ చక్రవర్తుల) సార్వభౌమత్వమునుండి తప్పించుకొని స్వతంత్రమును పొందిన క్రీ॥ పూర్వము ఏడువందల ముప్ప దవ సంవత్సరము వఱకు యెచ్చట నుదహరింపబడి యుండలేదు. ఈ కాలమునుండి క్రీ॥ పూర్వము మొదటి శతాబ్దములో విద్యాకళా పోషకుడైన విక్రమార్కుడను రాజు రాజ్యమునకు వచ్చువరకు మాల్వా రాష్ట్రమును గురించి మనకేమియు తెలియవచ్చియుండలేదు. అసి వ్రాసి యున్నాడు. (కోట వెంకటాచలంగారి "కలిశకవిజ్ఞానం" తృతీయ భాగం 40 వ వుట చూడుడు)

మాల్వారాష్ట్రము స్వతంత్రమైనట్లు ప్రకటింపబడిన క్రీ॥ పూ॥ 730 సం॥రములో మగధ చక్రవర్తిగా నుండిన ఆంధ్ర శాతవాహన చక్రవర్తి "శ్రీశాతకర్ణి"తో తగాదా యేర్పడినది. ఆతనిచే "మాల్వా రాష్ట్ర స్వాతంత్ర్యము" నంగీకరింపచేయుటకు కొంతకాలము పట్టియుండ వచ్చును. క్రీ॥ పూ॥ 725 సం॥రములో మాల్వారాష్ట్రము స్వతంత్ర రాజ్యముగా యేర్పడి మగధచక్రవర్తులతో అంగీకారమునుపొంది వారితో స్నేహసంబంధములు కలిగియుండెను. అప్పటి లగాయతు మాల్వా ప్రజలు "మాల్వారాష్ట్ర ప్రజల" నుద్దేశించిన యొక శక మును స్థాపించి యుండినట్లు యెంచవచ్చును. అది "మాళవగణ" శకమని పిలువబడినది. దాని ప్రకారం 493 అనగా క్రీ॥పూ॥ 242 సం॥రం గుప్త శకం 95 సం॥రం అగును. ఆ సంవత్సరమున మొదటి కుమారగుప్తునిచే "మందసార్" శాసనము వేయబడి యుండవచ్చును. సప్తర్షిమండల చలనము ననుసరించి చెప్పబడిన పురాణవాక్యముల ప్రకారము ఆంధ్ర

శాతవాహనులకు పిమ్మట క్రీ॥ పూ। 327 సం॥రం గు ప్తచక్రవర్తులు రాజ్యమునకు వచ్చియుండిరి. గనుక "మందసార్" శాసనములోని 493 సం॥రం (క్రీ॥ పూ॥ 232 సం॥) "మా లవగణశకము" అయివున్న ది. అది క్రీ॥ పూ 57 సం॥రంలో ప్రారంభింపబడిన విక్రమశకముకాదు. విక్రమశకమును "విక్రమశక"మనియు "సంవత్" అనియు పిలచెదరు. "మాళవగణశక"మని యెచ్చటను లేదు. విక్రమార్కుడుకలి మూడువేలు సం॥రం నిండినపిమ్మట జనన మొందినట్లు "పూర్ణే త్రింశచ్చ తేవర్షే" అను పురాణ వాక్యప్రమాణ మీ గ్రంథమున రాగల పుటలలో యిచ్చి యుంటిమి చూడుడు. "విక్రమార్కుడు" అనుపేరుగల రాజు క్రీ॥ పూ॥ 101 లో జన్మించి యున్నాడు. ఆతడుజ్జయినీ యందు క్రీ॥ పూ॥ 82 లో పట్టాభిషిక్తుడై శకుల నీదేశమునుండి వెడలగొట్టి క్రీ॥పూ 57 లో శక స్థాపనచేసి యుండెను.

క్రీ॥ పూ। 57 సం॥రములో విక్రమార్క శకస్థాపన జరిగి వ్యవహారములోనికి రాజువలన తేబడినందున దానికి పూర్వశకమైన "మాలవ గణ" శక మంతరించినది. విక్రమార్కశకమునకు పిమ్మట దానిని వాడినట్లెచ్చటను కనుబడుటలేదు.

"మంకువార్" శాసనములో గు. శ. 129 సం॥రం వేయబడినది. అనగా క్రీ॥ పూ॥ 198 సం॥రం అగును. కుమారగుప్తుడు గు. శ. 94 లగాయతు 136 సం॥రం వరకు రాజ్యము చేసియుండెను. మొదటి కుమార గుప్తుడు అశ్వమేధయాగ మొనర్చెను. ఆతని కుమారుడు స్కందగుప్త క్రీ॥ పూ॥ 191–165. ఈతని తాలూకు అయిదు శాసనములు దొరికినవి. అందు వకటి కథియవారులోని "జునగడ్" వద్ద దొరకినదానిలో "సుదర్శన" సాగరమనెడి చెరువుకట్ట గు. శ 136 సంవత్సరములో తెగిపోయినట్లును గు. శ. 137 సం॥ లో దానిని బాగుచేయించినట్లును గలదు. గుప్తశకం 136 సం॥ క్రీ॥పూ॥ 191 కిన్ని గు. శ. 137 సం॥ క్రీ॥పూ॥ 190 సంవత్సరములకున్నూ సమానము. రెండవశాసనము పశ్చిమోత్తర పరగణాలలోని గోరక్‌పూరుజిల్లా "కహాము" వద్ద దొరకినది. అందులో గు. శ. 144 సం॥రం గలదు. అది క్రీ॥ పూ॥ 183 సం॥రము అగును.

మూడవశాసనము రాగిరేకులమీద గలదు. ఇది బులందసాహార్ జిల్లాలో "ఇండోరు" వద్ద యొక చిన్న సెలయేటిలో దొరికియున్నది. గు. శ. 146 సం॥ వేయబడియున్నది. క్రీ॥ పూ॥ 181 సంవత్సరం అగును. నాలుగవది బీహారులోను, ఐదవది గాజీపూరుజిల్లాలో (పశ్చిమోత్తర పరగణాలు) "భిటారి"వద్దగల రాతిస్తంభముమీద చెక్కబడినది. (డాక్టరు ఫ్లీటు శాసనములు. ప్రారంభ గుప్తరాజులు నె 12-16 ర్లు వరకు చూడుడు.)

ఈ చివర శాసనములో హూణులను జయించి, పుష్యమిత్రులనెడి యొక జాతివారిని స్కందగుప్తుడు లోబరచుకొనినట్లు గలదు. స్కందగుప్తునికి పిమ్మట గుప్తరాజ్యము బలహీనము కా ప్రారంభించినది. "భిటారిసీలు" శాసనములో స్కందగుప్తునికి పిమ్మట వచ్చిన ఆతని సోదరుడు "పురగుప్త (లేక స్థిరగుప్త క్రీ॥ పూ॥ 166-161) యీతని కుమారుడు "నరశింహగుప్త" (క్రీ॥పూ॥ 161-126) యీతని కుమారుడు "రెండవ కుమారగుప్త" (క్రీ॥ పూ॥ 126-8?) అని గలదు.

"సారనాథు"లోని శాసనములో వేయబడిన గు. శ. 154 సం॥ క్రీ॥పూ॥ 173సం॥ అగును. ఇది స్కందగుప్తునిచే వేయబడినదై యున్నది. స్కందగుప్తుడు గు. శ. 136-161 క్రీ॥ పూ॥ 191-166 సం॥ వరకు రాజ్యము చేసియుండెను. ఇంకను "సారనాథ్" లోని రెండు శాసనములలో గు॥ శ॥ 157 వేయబడియున్నది. అది క్రీ॥ పూర్వం 170 సం॥రము అగును. ఈ శాసనములు కూడను "స్కందగుప్తుని" రాజ్యకాలములోనివైయున్నవి. సాగరుజిల్లా "ఇరాను" వద్ద యొక శాసనముగలదు. అందు "బుధగుప్త"ని పేరున్నూ, గు॥ శ॥ 165 సం॥రమున్నూ వేయబడియున్నది. ఈ బుధగుప్తుడు స్కందగుప్తునికి కనిష్ఠ సోదరుడు. ఈతడు అల్పరాజ్యమును పాలించియున్నాడు. సాగరుజిల్లా యీతని రాజ్యములోనిదై యుండవచ్చును. ఈతనిచే వేయబడిన "ఇరాను" శాసనములోని 165 గుప్తశక సం॥రం క్రీ॥ పూ॥ 162 సం॥రం అగును.

(ఫ్లీటు గుప్తశాసనములు నె 19 రు.)

బుధగుప్తునిచే వేయబడిన గు॥ శ॥ 165 సంవత్సరం (క్రీ॥ పూర్వం 162) గల "ఇరాను" శాసనములో "మాత్రివిష్ణు" యీతని సోదరుడు "ధన్యవిష్ణు" అను యిద్దరు బ్రాహ్మణరాజ సోదరులు "జనార్దను"నికి ధ్వజస్తంభ మెత్తించినట్లు వ్రాయబడియున్నది. తోరమానుని మొదటి సంవత్సరమున వేయబడిన వేరొక శాసనములో తన అన్నగారగు "మాత్రివిష్ణు చనిపోయినట్లును, తాను "వరాహమూర్తికి" దేవళము కట్టించుచున్నట్లును వ్రాయబడియున్నది. (గుప్తరాజుల శాసనములు నె 36 రు) "గ్వాలియరు"లోని యొక శాసనములో మిహిరగులుని పదిహేనవ సం॥రము వేయబడినది. అందు తోరమానుని కుమారుడు "మాత్రిచేత" యను వానిచే సూర్యదేవాలయ మొకటి కట్టించినట్లు వ్రాయబడియున్నది. (గు. రా శా. నె 37 రు).

తోరమానుడు హూణుడు. హూణులు గు. శ. 174 సం॥ క్రీ॥ పూ॥ 153 నాటికి మధ్యపరగణాలవరకు వ్యాపించి రాజ్యము చేసినట్లు కనుబడుచున్నది. బుధగుప్తుని యొక నాణెములో గు. శ. 174 సం॥ వేయబడియున్నది. క్రీ॥ పూ॥ 153 కు సమానము. ఆ పై సం॥రము గల తోరమానుని నాణెములుగాని శాసనములుగాని దొరికియుండలేదు. తోరమానుడు, అతని కుమారుడు యిద్దరు హూణరాజులు. స్వల్పకాలము మాత్రమే రాజ్యముచేసియుండినట్లు కనుపించుచున్నది. పశ్చిమ మాల్వాలోని యొక శాసనములో "యశోధర్మన్" అనురాజు "మిహిరగులుని" లోబరచుకొన్నట్లున్నది. (గుప్తశాసనములు నె 33) "యశోధర్మన్" యొక్క వేరొక శాసనములో "మాలవగణ" శకం 589 సం॥ వేయబడియున్నది. (గు. శా. నె 35) "మాలవగణ" క్రీ॥ పూ. 725 సం॥ ప్రారంభం (725 – 589 =) క్రీ॥ పూ॥ 136 సం॥రముకునూ గు. శ. 191 సం॥రముకునూ సమానము. నరసింహగుప్త గుప్తశకం 166–201 వరకు రాజ్యమేలెను. (క్రీ॥ పూ॥ 161 – 120). యశోధర్ముడు హూణరాజును జయించి వెడలగొట్టినందున హూణుల పరిపాలన హెచ్చు కాలము సాగియుండనట్లు కనుబడుచున్నది.

ద్వితీయధారసేనుని "భట్టకపాత్ర" దానశాసనములో గుప్తశకం 257 వేయబడినది. డాక్టరు ఫ్లీటు, యం. జి. పాయి, డి. యన్. ముఖర్జీ, ఆల్బెరూని, ఆర్. యన్. దండేకారు మొదలుగాగల పండితుల లెక్క ననుసరించి క్రీ॥ శ॥ 320 + 257 = క్రీ॥ శ॥ 577 అయినది. క్రీస్తు శకం 515 సం॥రము కే గుప్తరాజ్యము అంతరించినందున క్రీస్తుశకం 557 సం॥రములో దానమిచ్చుట అసంభవము. పై శాసనములోని గుప్తశకం 257 సు॥ అనగా క్రీ॥ పూ॥ 327 – 257 = క్రీ॥పూ॥ 70 సం॥రమగును.

"శకోనృపా"లోని "ఖో" శాసనము (Khoh plates) లలో "గుప్తశకరాజ్యభుక్తౌ 209"అని వ్రాయబడియున్నది. పై పండితుల లెక్కప్రకారం గుప్తశక ప్రారంభమైన క్రీ॥శ॥ 320 + 209 = క్రీ॥శ॥ 529 సం॥ అగును. వారి లెక్కప్రకారమప్పటికి అనగా క్రీ॥ శ॥ 515 సం॥రము కే గుప్తరాజ్య మంతరించినందున "ఖో" శాసనముల తేదీ క్రీ॥ శ॥ 529 సం॥రమనుట న్యాయముకాదని డాక్టరు ఫ్లీటు నిర్ణయము త్రోసి వేయబడినది. కాని గుప్తశక ప్రారంభం క్రీ॥ పూ॥ 327 సం॥రమునుండి గుప్తశక సం॥రము 209 తీసివేయగా (327–209 =) క్రీ॥ పూ॥ 118 సం॥రములో "ఖో" శాసనములు వేయబడినట్లు తెలియుచున్నది. శశాంకుని గంజాం శాసనములలో గుప్తశకం 300 వేయబడినది. గుప్తశకం 300 సం॥ క్రీ॥ పూ॥ 27 సం॥ అగును.

"హర్జవర్మయొక్క ఫెజిపూరులోని రాతి శాసనములో గుప్తశకం 510 సం॥రము అని వేయబడినది. కామరూప రాజవంశములో పై "హర్జవర్మ" "సాలస్తంభునినుండి తొమ్మిది లేక పదవ తరమువాడు. సాలస్తంభుని కాలమితర మార్గములచ్చారా పై పండితుల అభిప్రాయముల ననుసరించి విచారింపబడి క్రీ॥ శ॥ 650 గా నిర్ణయింపబడినది. సాలస్తంభ – హర్జవర్మల మధ్య పదితరములకు 179 సం॥రము లుండవచ్చునని యూహించబడి (క్రీ.శ. 650 + 179 =) క్రీస్తుశకం 829సం॥రమనియు, ఫ్లీటు పండితుని ప్రకారం గుప్తశక ప్రారంభం 319 + 510 = 829 సం॥రమగుననియు, ఆ ప్రకార మూహించిన సరిపోవచ్చుననియు దండేకారుకా రూహించిరి. కాని యీలెక్క సరియైనదికాదు. సాల

స్తంభుని కాలనిర్ణయ మెట్లు చేయబడినదియు చెప్పబడలేదు. అందువలన దానిని సరిచూచుట కవకాశము కలుగలేదు. అది వారి యూహా ప్రపంచములోనిదేగాని – ఎట్టి లెఖ్ఖ ననుసరించియు నిర్ణయింపబడినది కాదు. హర్జవర్మయొక్క ఖైజిపూరు రాతిశాసనములోని గుప్తశకం 510 సం॥రం (క్రీ॥ పూ 327 – 510 =) క్రీ॥ శ. 183 సం॥రమునకు సమానమగును. కనుక "హర్జవర్మ" కాలము క్రీ॥ శ. 183 సం॥రము అగును. హర్జవర్మకు సాలస్తంభుడు పదితరముల ముందువాడు. తరమునకు సగటున ముప్పది సం॥రములుగా తీసికొనిన 300 సం॥రముల ముందువాడై యుండును. హర్జవర్మ క్రీ॥ శ. 183. అతనికి ముందు అనగా (300 – 183 =) క్రీ॥ పూ. 117 సం॥రములో సాలస్తంభుడుండి యుండవలెను. లేక పై పండితుల అంచనా ప్రకారం పదితరములకు 179 సం॥రములు గానే తీసికొనిన 183 – 179 = క్రీ॥ శ. 4 సం॥ అగును

గుప్త, మౌర్యచంద్ర గుప్తులను పోల్చుటలో పొరబాటు

కలి 2775 సం॥ లోగల (క్రీ॥ పూ 327) గుప్తవంశములోని చంద్రగుప్తునికి బదులు కలి 1568 సం॥లోని (క్రీ॥పూ॥ 1534) మౌర్య చంద్రగుప్తుని పోల్చుటచే గలిగిన పొరబాటువలన కలిరాజవంశావళి కాలములోనుండి 1207 సంవత్సరములు మౌర్యవంశము, గుప్తవంశ ములమధ్య తగ్గించబడినది. ఆంధ్రవంశము ఆఖరున అరాచకమను పేరున 646 సంవత్సరములు ముందుకు త్రోయబడి క్రీ॥ పూర్వము 327 సం॥ రములో ప్రారంభమైన గుప్తశకము, గుప్తరాజ్యము క్రీ॥ శ॥ 320 సం॥ రమునకు తేబడినవి. పాశ్చాత్య పండితులు అలెగ్జాండరు దండయాత్రా కాలమున నున్న మగధరాజు మౌర్యచంద్రగుప్తుడని గుర్తించునాటికి గుప్త చంద్రగుప్తుని వంశము నెఱుగరు ఇటీవల దొరకబడిన శాసనముల వలన గుప్తవంశ మొకటున్నదని తెలుసుకొనగలిగిరి. ఆంధ్ర సామ్రా జ్యము విచ్ఛిన్నమై అయిదు, ఏడు శాఖలుగా చీలిపోవునని యు అటు పిమ్మట అరాచకము ప్రబలునని యు పురాణములలో చెప్పబడినదిగాని యీ గుప్తవంశము చెప్పబడలేదు. ఆంధ్రవంశములో ఆఖరువాడైన

మైనరు "చంద్రశ్రీ"ని చంపి గుప్త చంద్రగుప్తుడు మగధలో మాత్రము నామమాత్ర రాజైనాడుగాని ఆతడు మగధయందు పట్టాభిషిక్తుడుగాక దాని విడిచి తన స్వంతమైన అల్పరాజ్యముగా నుండిన పాటలీపుత్రమున అభిషిక్తుడయ్యెను. ఆతని కుమారుడు "సముద్రగుప్తుడు" "అయోధ్య"లో పట్టాభిషిక్తుడైనాడు. అందువలన "మగధరాజ వంశావళి" చెప్పబడునని ప్రారంభించిన పురాణములు ఆంధ్ర రాజవంశముతో ఆగి ఆంధ్రవంశము ఐదు, ఏడు శాఖలగునని చెప్పి పిమ్మట సమకాలికులుగా రాజ్యములు చేయుచుండిన అల్పరాజ్యములను బేరొక్కని శక, హూణాది దండయాత్రలవలన మగధ సామ్రాజ్య మరాజకముగా నున్నందున దాని నరాజక కాలముగా వర్ణించినవి. అదియుగాక గుప్తరాజైన చంద్రగుప్తుడు అల్పరాజ్యమునకు రాజుగాని చక్రవర్తికాడు. అందువలన పురాణములు గుప్తరాజులను మగధ చక్రవర్తులలో చేర్చియుండలేదు. మగధ సామ్రాజ్యమును చంద్రగుప్తుడు యెప్పుడును పరిపాలించి యుండ లేదు. అందువలన చక్రవర్తిత్వము నిమిత్తము సముద్రగుప్తుడు దండ యాత్ర జరిపి మగధ సామ్రాజ్యమును యింకనుగల అల్పరాజ్యములను జయించి అశ్వమేధ మొనర్చి చక్రవర్తి కావలసి వచ్చినది.

౯. గుప్తశకము

క్రీ. 2775 క్రీ॥ పూ॥ 327 సం॥రం

గుప్తశక ప్రారంభ మెప్పుడని పాశ్చాత్యపండితు లనేక విధముల విచారించిరి. అందు డాక్టరు ఫ్లీటు పండితుడు క్రీ॥ శ॥ 319–320 సంవత్సరముగా నిర్ణయించెను. యం. జి. పాయిపండితుడు క్రీ॥ శ॥ 272–73 సంవత్సరముగా యెంచెను. డి. యన్. ముఖర్జీ పండితుడు క్రీ॥ శ॥ 419–20 సం॥గా నిర్ణయించెను శ్యామశాస్త్రి పండితుడు పై వారి వాదముల నన్నిటిని త్రోసివైచి క్రీ॥ శ॥ 200–201 సం॥రమని నిర్ధారించెను ఆల్బెరూని పండితుడు క్రీ॥ శ. 319–320 గా ప్రాసియుండెను. కన్నింగ్ హాంపండితుడు క్రీ॥ శ. 167 సం॥ అని చెప్పెను. బైలీ పండితుడు క్రీ॥ శ 190 సంవత్సరముగా తలచియుండెను. ఆర్. యన్.

దండేకారు పండితుడు అల్బెరూనితో యేకీభవించి క్రీ॥ శ. 319-320 సంవత్సరములుగా స్థిరపరచెను. కాని ఇందెవరును మన పురాణములలో చెప్పబడినటుల భారతయుద్ధము లగాయతు రాజవంశావళుల కాలము లను వరుసను గుర్తించుచూ వచ్చియుండలేదు. అలెగ్జాండరు దండ యాత్రా కాలము క్రీ॥ పూ॥ 326 సంవత్సరమునమగధచక్రవర్తిగా నుండిన రాజు మౌర్యచంద్రగుప్తుడని పొరబాటభిప్రాయపడి ఆ తేదీనుండి వెనుకకు, ముందుకు రాజవంశావళుల కాలములను నిర్ణయించుచుండి నందున విస్తారము కాలవ్యత్యాసము కలుగుటకు హేతువైనది. అట్లు గాక భారతయుద్ధమునుండి వరుసను కాలగణనచేసి యుండినయెడల సరియైన కాలనిర్ణయము చేయగలిగి యుండెడివారు. ఇప్పుడు నిర్ణయించబడి యుండిన కాలనిర్ణయములోని లోపమును గ్రహింప గలిగి యుండెడివారు. తమ పొరబాటు తెలియబడినప్పుడైనను విచారణకు దేబడి సవరింపబడి యుండవలసినది. కాని అట్లు జరిగియుండలేదు.

ఈ పొరబాటును సూచించుచు "ట్రాయరు" (Troyar) పండితుడును కుప్పయ్య యనెడి ఆంధ్ర పండితుడును వివరముగా చర్చించి అలెగ్జాండరుకు సమకాలికుడు మౌర్య చంద్రగుప్తుడని పోల్చుట పొరబాటనియు, ఆతడు గుప్త చంద్రగుప్తుడనియు బుజువుపరచియుండిరి. కాని వారి పొరబాటును సవరించుకొని యుండనులేదు లేక వారి వాదనకు సమాధానమీయబడియుండనులేదు. ట్రాయరు పండితుని వాదమును మాక్సుమూలరు పండితుడు తెలిసికొని దానికెట్టి సమాధానమును చెప్పక మౌనమును వహించినాడుగాని తన వాదమును మార్చుకొని చరిత్రలలో సవరించియుండలేదు. అందువలన ఆ పొరబాటు పొడుగునా అడ్డు వచ్చుచున్నందున రాజులకాలము లొకదానితో నొకటి సరిపోవుటలేదు.

ఈ ప్రకారము రాజవంశావళుల కాలములు తారుమారు చేయబడిన తమ తప్పును సవరించుకొనుటకు మారుగా పురాణములు తప్పులనియు వానిలోని రాజవంశావళిని మాత్రము తీసుకొని కాలములను వదిలి

వేయుడనియు "వి. ఎ. స్మిత్" "డూబ్రయిల్" చరిత్రకారులు దిగువ ప్రకారం సలహా యిచ్చుచున్నారు.

"If we compare the information given in the Puranas with what is contained in the historical documents we possess, we find that it is only the Matsya that deserves to engage the attention of the historian. We shall not however attach any value to the durations of the reigns given in the Matsya Purana, for each time we proceed to verify these dates, "the Puranas are proved to be in error."

(Early History of India, 2nd Edition, P. 194. By V. A. Smith & Ancient History of the Deccan By G. Jouveau - Dubreuil. P. 41 Ed. 1920)

మౌర్యచంద్రగుప్తుని అలెగ్జాండరుకు సమకాలికుడుగా చేసి రాజుల పరిపాలనా కాలములను అలెగ్జాండరునుండి వెనుకకు ముందుకు

లెక్క వేయుటవలన కలిగిన పొరబాటు సవరింపబడక యెంతకాలము చరిత్రలు వ్రాయబడుచుండునో అంతకాలము మనకీ తప్పుడు చరిత్రే గతియని గ్రహించవలెను - గుప్తరాజులు రెండువందల నలుబదియైదు సం॥రములు పరిపాలించిరి.

గుప్తరాజుల కాలము కలి 2775-3020 (క్రీ॥ పూ. 327-82)

గుప్తశక ప్రారంభం - కలి 2775 సం॥ (క్రీ॥ పూ. 327 సం॥) ఆపిమ్మట కూడను అల్పరాజ్యములను పొంది ఎనిమిదివ శతాబ్దము మధ్య వరకు యేలియుండిరి.

గుప్త చక్రవర్తులు

	గుప్తశకం	కలిశకం	క్రీ॥ పూ॥
1. మొదటి చంద్రగుప్తుడు లేక విజయాదిత్య	1- 7	2775-2782	327-320
2. సముద్రగుప్తుడు లేక అశోకాదిత్య	7- 58	2782-2833	320-269

	గుప్తశకం	కలిశకం	క్రీ॥ శ॥
3. ద్వితీయ చంద్రగుప్త లేక విక్రమాదిత్య	58- 94	2833-2369	269- 33
4. మొదటి కుమారగుప్త లేక మహేంద్రాదిత్య	94-136	2869-2911	233-191
5. స్కందగుప్త లేక ప్రతాపాదిత్య	136-161	2911-2936	191-166
6. నరసింహగుప్త మైనరు. గార్డియన్ స్థిరగుప్త లేక ప్రకాశదిత్య	161-166	2936-2941	166-161
7. నరసింహగుప్తమేజరై పరిపాలించెను. బాలాదిత్య బిరుదు	166-201	2941-2976	161-126
8. ద్వితీయ కుమారగుప్త లేక క్రమాదిత్య	201-245	2976-3020	126- 82

కలి 3020 సంవత్సరమున హూణులు మిడుతల దండునలె వచ్చిపడి గుప్తరాజ్యము నంతమొందించిరి. హతశేషులైన గుప్తరాజులు అల్ప రాజ్యములను సంపాదించి కలి 3900 వరకు పరిపాలించుచుండిరి.

గుప్తవంశవృక్షము

1. శ్రీగుప్త, 2. ఈతనికుమారుడు ఘటోత్కచ, 3. ఈతనికి చంద్రగుప్త, 4. ఈతనికి ఘటోత్కచగుప్త సముద్రగుప్త, ఘటోత్కచుడు చంపబడినాడు. 5. సముద్రగుప్తుడు రాజ్యమును పరిపాలించెను. సముద్రగుప్తునికి దత్తదేవియను భార్యయందు రామగుప్త, రెండవ చంద్రగుప్త యను యిద్దరుకుమార్తెలలో రెండవ చంద్రగుప్తుడు రాజ్యమునకు వచ్చెను. ఇతనికి 1, గోవిందగుప్త, 2. కుమారగుప్త, 3. ఘటోత్కచగుప్త, 4. ప్రభావతీగుప్త యనెడి కుమార్తెలలో కుమారగుప్త రాజైనాడు. ఇతనికి 1. స్కందగుప్త, 2. పురగుప్త, 3. బుధగుప్త

యనెడి పుత్రులు ముగ్గురిలో స్కందగుప్తుడు రాజ్యమునకు వచ్చెను. ఇతనికి సంతానము లేనందున యితని తమ్ముడైన పురగుప్తుని కుమారుడు నరసింహగుప్త రాజ్యమేలెను. ఆపిమ్మట ద్వితీయకుమారగుప్త రాజై పరిపాలించెను. ఈతనితో గుప్తరాజ్య మంతరించినది. కాని మగధలోను ఆ చుట్టుప్రక్కలను అల్పరాజ్యములను పొంది పరిపాలించుచు వచ్చిరి. మొదటికుమారగుప్తుని మూడవకుమారుడు బుధగుప్తుడు అల్పభాగమును పరిపాలించెను. ఈ తనికుమారుడు వైన్యగుప్తుడు, ఈతనికి తథాగతగుప్త యీతనికి భానుగుప్త బలాదిత్య.

మాల్వారాష్ట్రమును పాలించిన గుప్తులు

1. కృష్ణగుప్త, 2. ఈతనికి హర్షగుప్త, 3. ఇతనికి జీవితగుప్త, ఉపగుప్త యను యిద్దరుకుమారులు అందు జీవితగుప్తునకు, 4. కుమారగుప్త I. 5. ఇతనికి దామోదరగుప్త, 6. ఇతనికి మహాసేనగుప్త యను కుమార్తెకు భర్త ఆదిత్యవర్ధనుని వలన 1. దేవగుప్త, 2. మాధవగుప్త, 3. కుమారగుప్త II. అను ముగ్గురు కుమార్లు అందు మాధవగుప్త రాజ్యపాలన మొనర్చెను. ఇంతటితో మాల్వాలోని గుప్తశాఖ అంతరించినది.

మగధలో ఆఖరున పాలించిన గుప్తరాజులు

1. ఆదిత్యసేనగుప్త, 2. ఇతనికి దేవగుప్త, 3. ఈతనికి విష్ణుగుప్త II. 4. ఇతనికి జీవితగుప్త ఇతనితో మగధలోని అల్పరాజ్యమును పాలించెడి గుప్తవంశ మంతరించినది.

తెలిసినంతవరకు యీ యబడినది. మధ్యమధ్య అనేక తరముల రాజులపేర్లు తెలియబడ లేదని తోచుచున్నది. ముందుముందు శాసనాదుల వలన తెలియవచ్చినయెడల సరిచేసుకో వచ్చును.

గుప్తరాజుల పరిపాలనమున వైదికధర్మము వృద్ధిబొందెను. ప్రజలు వర్ణాశ్రమధర్మముల ననుసరింపుచుండిరి. సంస్కృతము రాజభాషయైనది.

వేదశాస్త్రాధ్యయన మెడతెగక సాగుచుండినందున గొప్ప పండితులు, కపులు, గాయకులు యుద్భవించియుండిరి. అగ్నిహోత్రాదికర్మల ప్రజలు యథావిధిగా నాచరించుచు సత్యము, దయ, శౌచములుగలవారలై సంసారయాత్ర సాగించుకొనుచుండిరి పరమత సహనముగలిగి బౌద్ధ, జైనమతములకుకూడను దానధర్మాదుల జేయుచు వాని నాదరించు చుండిరి. గుప్తరాజుల కాలమున అన్నవస్త్రములులేని దరిద్రుడుగాని, దొంగతనముచేయువాడుగాని, త్రాగుబోతుగాని లేడు. ప్రజలందరు సంతృప్తులై సుఖముగా వారి వారి వృత్తులయందు సంచరించుచు, వృత్తి సాంకర్యముగాని, వర్ణసాంకర్యముగాని లేకయుండిరి.

స్కందగుప్తుని విజయగీతికలు

గుప్తరాజులు బహుప్రతాపశాలులు, శక హూణాదులనోర్చి వారిని రెండున్నర శతాబ్దములకాలము దేశమందు జొరనీయక తరిమి వేసి దేశప్రజలకు శాంతిసౌఖ్యముల నొసంగిరి. అందు ఐదవ రాజగు "స్కందగుప్తుని జీవితమంతయు హూణుల నెదిరించి యుద్ధము చేయుటతో సరిపోయినది. తుదకా మహారాజు హూణులతో చేయు యుద్ధమున హతుడై దేశీయులకు జయమును గూర్చెను. హూణబలము చితికిపోయి తిరిగి నూఱు సంవత్సరములవరకు కోలుకొనలేకపోయినది. స్కందగుప్తుని విజయములను ప్రజలానాడు గీతములుగా పాడుచుండెడివారు. వాని అర్థమిపుడిగువ యుదహరింపబడినది. వాసవి పత్రిక మాఘ మాసము తొమ్మిదవసంపుటం 374 – 376 పుటలలో ప్రకటింపబడిన దాని నెత్తి వ్రాయుచుంటిమి.

"నాగరికులారా! ఈ విచారములన్నియు మానుడు! హూణులు మరల వచ్చుచున్నారు. గాంధార పర్వతపంక్తిని దాటి హూణసైన్యము మరల ఆర్యావర్తమును చేరినది. నాగరికులారా! వ్యసనముల బాసి శరముల గవచముల ధరింపుడు!

"మరల హూణులు వచ్చుచున్నారు. ఇపుడా స్కందగుప్తుడులేడు. కుమార కార్తికేయునిం బోలిన యీ కుమారగుప్తనందనుడు లేడు ! శత్రువులనుండి మిమ్ము రక్షించుటకు"

"దూరమున–చాలాదూరమున – గంగా యమునా సంగమము కడ – ప్రతిష్ఠానదుర్గమున – ఆ చక్రవర్తి మీ్ొరకే ప్రాణవిసర్జనము గావించెను ! వితస్తానదీతీరమున, శతద్రూనదీకావల, మధురలోని శోణితదుర్గతటమున, బ్రహ్మావర్త భీకరరణాంగణమునందు సామ్రాజ్య గౌరవమును, దేవతాగౌరవమును, ఆర్యావర్తగౌరవమునుగూడ, నెవడు గాపాడెనో యాతడిప్పుడులేడు. ఆ స్కందగుప్తుని సైన్యమున భీరులు లేరు ! కాపురుషులులేరు ! కృతఘ్నులులేరు ! విశ్వాసఘాతుకులులేరు! కావుననే వారు తిరిగిరాలేదు. వారు తమ ప్రభుసన్నిధిని నిలిచి యాతని రక్షించునపుడు; కాళిందీ నీలసలిలంబులను రక్తమయంబులుగా జేసివైచిరి. కాని వారు స్వదేశమునకు తిరిగిరాలేదు. వారు భీకర ప్రతిష్ఠానదుర్గము నెదుట నిలిచి తోరణ గమనము నడ్డగించిరి. వారే స్కందగుప్తునికి నిజమైన యనుచరులు. తుదకాతనితో వారును జీవనపరతీరమునకు వెడలి పోయిరి. హూణులు వచ్చుచున్నారు నాగరికులారా ! త్వరపడుడు ! నడుములు గట్టిలెండు ! హూణులు వచ్చుచున్నారు ! !"

"స్వర్గ రమణీయదుర్లభమగు తరుణీరూపమున విమోహితుడై వృద్ధచక్రవర్తి యాత్మక్షేమమును ప్రజాక్షేమమునుగూడ విస్మరించి యున్నపుడు ఆర్యావర్తమును రక్షించిన వారెవ్వరు ? బ్రాహ్మణులను (బౌద్ధ) శ్రమణులను, స్త్రీ, బాలికలను, దేవాలయ ధాన్యక్షేత్రములను, యెవ్వరు రక్షించిరో మీరు వినియుంటిరా ? నాగరికులారా ! వాలు కాస్తంభముంజేకొని యీ ప్రచండకల్లోల మహాసాగరము నెవ్వరడ్డ గించిరో యాతని నామమైన మీరెన్నడైన వినియుంటిరా ? కుమార కార్తికేయతుల్యుడగు నా ప్రతాపశాలి స్కందగుప్తుడు ! నాగరికులారా! లెండు. అలసట వీడుడు. హూణులు వచ్చుచున్నారు."

"హూణులు వచ్చుచున్నారు ! ఆత్మరక్షణమునకైన మీరు నడుముగట్టుకొనుడు! లేకున్న హూణ మహాప్రవాహమున సకలదేశము

లును గొట్టుకొనిపోవును! అజ్ఞానబాలలు, అశక్త వృద్ధులు, అనాథ స్త్రీలు, ఎవ్వారును రక్షింపబడుట కవకాశములేదు. ఇప్పటికైన గృహ కలహాలమును మానుడు! దేవబ్రాహ్మణ సంరక్షణము సేయుడు! గృహ కల్లోలముల వలననే నేటివఱి కెన్నియో రాజ్యములు నశించినవి. కుమారగుప్తునకు సుబుద్ధియే యున్నయెడల నీ సామ్రాజ్యము నశించియే యుండదు. వితస్తా తీరమున సేనలుండినయెడల హూణులు కురుక్షేత్ర మున బ్రవేశింపగలరా? నడుములు బిగగట్టుడు ధ్యానమంతయు నాత్మ సంరక్షణ మందుంచుడు! హూణులు వచ్చుచున్నారు."

"ఎవ్వడు పదివేలసైన్యముతో మాత్రమే శతద్రూతీరమున లక్ష సైన్యము నెదిరింపగలిగెనో యీ వీరశ్రేష్ఠుని నామము స్కందగుప్తుడు. ఆ స్కందగుప్తుడు శౌరసేన దుర్గమున వేయిసైనికులతో లక్షలకొలది సైనికులను బ్రతిరోధించెను. కోసలము నందాతని యే నూరు సైనికులను హూణరాజెదిరింపజాలక పోయెను. నాగరికులారా! లెండు. చిరస్మర ణీయంబగు నాతని నామమును జపింపుడు! చరాలున నొరలనుండి కటారులను దీయుడు. హూణులు వచ్చుచున్నారు."

"చూడుడు – చక్కగా చూడుడు." కేవల మొక్క క్షణము మాత్రమే సూర్యుడు మేఘములనుండి ముక్తుడైయున్నాడు. వృద్ధ సమ్రాట్టు స్వర్లోకమును జేరెను! గోవిందగుప్త, స్కందగుప్త లింకను దమ నిశ్శక్తహస్తములను ఖడ్గముల ధరింపలేదు. సామ్రాజ్యమునకు బూర్ణోచ్ఛదశ మరల వచ్చినది. హూణవాహిను లెక్కడి వక్కడనే యింకి పోయినవి. బ్రహ్మావర్తమందలి గంగాతీరమున బడియుండు హూణుల తెల్లని యెముకలే యిందులకు సాక్ష్యులు! గోపాద్రిపాదమున నాసికా విహీనములై పడియున్న హూణుల శిరములే యిందులకు నిదర్శనములు! ఉత్తర ప్రదేశముల శాంతిస్థాపనమైనది. హూణులు దేశమును వీడి చాల దవ్వుపోయిరి. స్కందగుప్తుడు సింహాసనారూఢుడ య్యెను. కనుడు! ఇట్లు గనుడు!!"

ఈ స్కందగుప్త చక్రవర్తి గుప్తశకం 161 సం॥ (క్రీ॥ పూ 156 సం॥) కములో స్వర్గస్థుడయ్యెను.

మహాగుప్త చక్రవర్తుల రాజ్యము కలి 3020 సం॥ క్రీ॥ పూ॥ 82 సం॥రముతో అంతరించినది. పిమ్మట విక్రమార్క మహారాజు (అగ్ని వంశం) దిగ్విజయముచేసి చక్రవర్తి యయ్యెను.

౯. విక్రమ శకము

(కలి 3044. క్రీ॥ పూ॥ 58-57

వి. ఎ. స్మిత్ మహాశయుడు విక్రమ శాలివాహన శకములను గురించి యిట్లు వ్రాసియున్నాడు—

"The popular belief which associates the Vikrama Era of 58-57 B. C. with a Raja Vikramaditya or Bikram of Ujjain at that date is erroneous. There was no such person then. It is, however, true that the earliest known use of the era was in Malwa and probably it was invented by the astronomers of Ujjain. The first name of it was the Malwa Era. The term Vikrama - kala used in latter times must refer to one or other of the many Kings with the title of Vikramaditya or Vikrama, who was believed to have established the era. The King referred to may be presumed to be Chandra Gupta II, Vikramaditya who conquered Ujjain about A. D. 390. The Gupta and Saka eras changed their names similarly, becoming known in after ages as the Valabhi and the Salivahana eras respectively."

(The Oxford Students' His. of India. P. P. 80, 81. By A. V. Smith Ed. 1915.)

తా॥ క్రీ॥ పూ 58–57 గల విక్రమశకమునకు సంబంధించిన ఉజ్జయినీ విక్రమాదిత్య డొకడు కలడని లోకు లనుకొనునది పొర బాటుతో కూడియున్నది. ఆ కాలములో అట్టి పేరుగల పురుషుడు లేడు. ప్రాచీన కాలమున మాలవాలో వాడుకలోనున్న శకము అచ్చట జ్యోతిష్కులచే యేర్పరుపబడిన మాట నిజము. దానికి మొదటి పేరు మాల్వాశకము. ఇటీవలి కాలమున విక్రమాదిత్యుడను బిరుదుగల

రాజెవరో యొకరాశకము నేర్పాటు చేసియున్నట్లు నమ్మబడుచున్నది. ఉజ్జయినీని క్రీ॥ శ॥ 390 సంవత్సరములో జయించిన విక్రమాదిత్య యని బిరుదు వహించిన రెండవ చంద్రగుప్తునివలన యేర్పాటై యుండవచ్చునని ఊహింపబడుచున్నది. ఇటీవలి కాలమున గుప్త, శాక అను శకములు పేర్లు మార్పుచేయబడి వల్లభి, శాలివాహన శకములుగా పేర్లు తబ్దీలు చేయబడినవి. అని స్మిత్ మహాశయుడు వ్రాసియున్నాడు.

Commemoration Volume P. 192. Vikrama Era. By D. R. Bhandarkar.

"కమ్మెమొరేషన్ వాల్యూం" అను గ్రంథమున 192 పుటలో శ్రీ భండార్కరు మహాశయు డిట్లు విక్రమశకమును గురించి తర్కించి యున్నాడు.

1 విష్ణువర్ధనుని బిజయగడ రాతిస్తంభ శాసనములో—

"కృతేషు చతుర్ష వర్ష శతేష్వష్టా వింశేషు॥"

(=428) (గుప్తశాసనములు 253 పేజి)

2. విశ్వవర్మయొక్క గంగాధర రాతిస్తంభ శాసనములో—

"యాతేషు చతుర్ష కృతేషు శతేషు సంయేశ్వాసిత

సోత్తరపదేష్వాహవత్సకేషు॥" (గు.శా. 75 పుట II. 19-20)

పై 2 వ వాక్యములో "కృతేషు" అను పదమునకు Dr. Fleet "పూర్తియైన" (fully complete) అని అర్థము చేసియున్నాడు. కాని "యాతేషు" అను పదముండగా "కృతేషు" అనడం పునరుక్తి యను చున్నాడు. భండార్కరుగారు "యాతేషు" అని వుండి యున్నందున "కృతేషు" అను వానికి "విక్రమ" శకమునకు పేరు అని కనుబడుచున్నట్లు చెప్పుచున్నాడు.

"But now that we know that krta was the name of Vikrama Samvat, the occurrence of the term in the Bijayagadh and Gangdhar records becomes perectly elear and intelligible." (P. 192).

విక్రమశకమును గురించి డా॥ భండార్కారు మహాశయుడు పైప్రగంథము 189 పేజీలో యిట్లనుచున్నాడు.

"The theory that Vikramaditya was the originator of the Vikrama Samvat must, therefore, be given up, and the sooner we consign it to the region of oblivion, the better.

"విక్రమాదిత్యుడు విక్రమశక స్థాపకు డనెడి వాదమును వదిలి దాని నెంత త్వరగా మరచిపోయిన వానిలో జమకట్టిన అంత మంచిది" అని వ్రాసియున్నాడు.

డాక్టరు రొమేష్‌చంద్ర మజుందారుగారు తన "ప్రాచీన హిందూ దేశ చరిత్ర అండ్ నాగరికత" అనెడి గ్రంథం 322 పుటలో యిట్లు వ్రాసియున్నాడు.

"He (Chandra Gupta II son of Samudra Gupta) is usually identified with the King Vikramaditya of Indian legends who is credited with having defeated the Sakas and established the famous Vikrama Samvat in 58 B. C., and whose court is said to have been graced by Navaratna (nine gems) including the famous Kalidas.....But it is difficult to explain his connection with the Vikrama Samvat which was current for about five centuries before his time." It has been suggested that the Era was not originally founded by any Vikramaditya, but later on associated with a King of that name. Convining proofs, are, however, lacking on this point, and the origin of the Vikrama Samvat and the identity of King Vikramaditya must still be reckoned among the insoluble problems of Indian History."

(Vide Outline of Ancient Indian His. and Civilisation. P. 322. By Dr. Ramesh Chandra Majumdar, M. A. P. H. D. Ed. 1927.)

తా॥ సముద్రగుప్తుని కుమారుడైన రెండవ చంద్రగుప్తుడు శకులను యోడించి క్రీ॥ పూ॥ 58 సం॥రములో శకస్థాపన మొనర్చినట్టిన్ని

హిందువులకథలలో విక్రమార్క-నికథలకు నాయకుడైన విక్రమార్క-నిగా సాధారణముగా (ఆధునిక చరిత్రకారులు) గుర్తించుచున్నారు. అతని ఆస్థానమందునే నవరత్నములనబడు కాళిదాసాది కవులున్నట్లు యెంచుచున్నారు. ఆతనికి (రెండవ చంద్రగుప్తునకు) ముందు అయిదు శతాబ్దములనుండి వచ్చుచుండిన విక్రమశకము తో ఆతనికుండిన సంబంధమును వివరించుట కష్టముగా నున్నది. విక్రమ శకస్థాపన చేసిన విక్రమాదిత్యుడను రాజెవరును పూర్వము వుండి యుండలేదనియు, ఆ శకము పిమ్మట రాబడిన "విక్రమాదిత్యుడనెడి రాజుకు తగిలించబడినదనియు (ఆధునిక చరిత్రకారులచే) నమ్మబడుచున్నది. ఒప్పుకొనదగిన బుజువులేవియు యీ విషయములో యింతవరకు వచ్చియుండలేదు. విక్రమ శకస్థాపన విషయమున్నూ, విక్రమాదిత్యుడనెడి రాజెవరో గుర్తించుటయున్నూ, భారతదేశ చరిత్రలో పరిష్కారము కానట్టి విషయములుగా యెంచబడవలయును అని డాక్టరు రొమేషుచంద్ర మజుందారు యం. ఏ. పి, హెచ్. డి. మహాశయుడు తన ప్రాచీన భారతచరిత్ర, నాగరికత అనెడి 1927 సంవత్సరములో అచ్చు అయిన గ్రంథము 322 పుటలో వ్రాసియున్నాడు.

ఈ విక్రమశకము స్థాపింపబడిన క్రీ॥ పూ॥ 57 సంవత్సరములో విక్రమార్కుడనెడి రాజొకడునట్లు ప్రమాణవాక్యములుగల గ్రంథమును ప్రాచ్య, పాశ్చాత్య పండితులు చూచినటుల కనుబడదు. క్రీ॥ శ॥ నాలుగవ శతాబ్దములో గుప్తవంశపు రెండవచంద్రగుప్తుడను రాజు శకాదులగు అన్యదేశీయులను దేశమునుండి వెడలగొట్టి "విక్రమాదిత్యుడ"ను బిరుదునుపొందినట్లున్నూ క్రీ॥ పూ॥ 57 సంవత్సరంనుండి ప్రజలలో జ్ఞాపకముంచుకొనబడిన యొకానొక శకము క్రీ॥ శ నాలుగవ శతాబ్దములో రాబడిన గుప్తవంశములోని "విక్రమాదిత్య" అని బిరుదు వహించిన రెండవ చంద్రగుప్తుని కంటగట్టి క్రీ॥ పూర్వము 57 సంవత్సరము నుండి రాబడిన శకమునే సాగించుచు వచ్చుచుండిరనియు, క్రీస్తుకు పూర్వము మొదటి శతాబ్దములో విక్రమార్కుడనెడి రాజెవరును లేరనియు పాశ్చాత్య పండితులు వ్రాసియుండిరి. ఆ వాదమునే

హైందవ పండితులలో ముఖ్యులని చెప్పదగిన వారవలంబించి యుండిరి. వారందరికంటె శ్రీ భండారుకారుమహాశయుడు యింకొక అడుగు ముందుకువేసి విక్రమార్కుడనెడిరాజు యెవడును క్రీస్తు పూర్వము మొదటి శతాబ్దములో లేనేలేడనియు "విక్రమశకము"ను స్థాపించెనను వాదనను వదలవలసినదనియు, దానిని యెంతత్వరలో మరచిన అంత మంచిదనియు పై వాక్యములలో సలహా నిచ్చుచున్నాడు. ఇట్టి అభిప్రాయముగల చరిత్రకారులనేకు లుండియున్నారు. కనుక సందర్భాను సారముగా క్రీస్తుపూర్వము మొదటి శతాబ్దములో విక్రమార్కుడు పుట్టి రాజ్యముచేసి యున్నాడనే విషయమును చెప్పెడి పురాణవాక్యముల నిచ్చట నిచ్చుచుంటిమి.

అగ్ని వంశము లేక బ్రహ్మక్షత్రవంశములు నాలుగింటిలో నొక టగు ప్రమర లేక పాన్వారువంశములో "విక్రమాదిత్యుడు" జననమొంది యుండెను. ఇతని జననమును గురించి భవిష్యమహాపురాణమిట్లు చెప్పు చున్నది.

శ్లో॥ "పూర్ణే త్రింశచ్ఛతే వర్షే కలౌప్రాప్తే భయంకరే।
శకానాంచ వినాశార్థ మార్య ధర్మ వివృద్ధ యే।
జాతః శివాజ్ఞయాసోఽపి కైలాసా ద్గుహ్యకాలయాత్ ॥
(భవిష్య, 3 – 1–7–14, 15 శ్లో॥)

విక్రమాదిత్యనామానం పితాకృత్వాముమొదహా।
సబాలోపి మహాప్రాజ్ఞ పితృమాతృప్రియం కరః ॥ (16 శ్లో.)

తా॥ భయంకరమైన కలిలో మూడువేల సంవత్సరములు నిండిన కాలమున (క్రీ॥ పూ॥ 101 సం॥) శకులను నాశనముచేసి ఆర్యధర్మమును వృద్ధిపొందించునిమిత్తము, కైలాసమునగల గుహ్యకాలయమునుండి శివుని ఆజ్ఞవలన యొక పురుషుడు (ఉజ్జయినీ రాజగు "గంధర్వసేన మహారాజు నకు) జన్మించెను. ఆ పురుషుని తండ్రి సంతోషముతో అతనికి "విక్ర మాదిత్య" అని పేరు పెట్టెను. అతడు బాలుడైనను మహాప్రాజ్ఞుడును, తల్లిదండ్రుల కతిప్రియంకరుడునై యుండెను.

శ్లో॥ "పంచవర్షే వయఃప్రాప్తే తపసోఽర్ధే ధనంగతః !
ద్వాదశాబ్ద ప్రయత్నేన విక్రమేణ కృతంతపః ॥
(డిటో 12 శ్లో॥)

,, పశ్చాదంబావతీం దివ్యాంపురీం యాతః శ్రియాన్వితః ।
దివ్యం సింహాసనం రమ్యం ద్వాత్రింశన్మూర్తి సంయుతం ॥
(డిటో 17 శ్లో॥)

తా॥ ఆ విక్రమాదిత్యుడు అయిదు సంవత్సరముల యీడున తపస్సు నిమిత్తం వనముననుండి పండ్రెండు సంవత్సరములు తపస్సు చేసెను. అటు పిమ్మట "అంబావతీ" (ఉజ్జయిని) - యనెడి దివ్యమైన తన పురికి తపోశక్తితో గూడినవాడై వచ్చెను. ముప్పదిరెండు మూర్తులను గలిగి యుండిన దివ్యమైన సింహాసనము నధిష్ఠించెను.

విక్రమార్కుడు తన యిరువదవ సంవత్సరము లోపుననే సింహాసన మధిరోహించినట్లును ఆసింహాసనమును రక్షించుటకు బేతాళుడను వాడు శ్రీ పార్వతీదేవివలన నియమింపబడినట్లును, విక్రమాదిత్యుడు సింహాసన మధిరోహించు కాలమున భేతాళుడు బ్రాహ్మణరూపమున వానిని సమీపించి వానికి ముప్పదిరెండు కథలనుచెప్పి ఆతని మహా సాహసికునిగాజేసి పట్టాభిషేక మొనరింపజేసెననియు (కలి 3020 సంవత్సరం క్రీ॥ పూ॥ 82 సం॥) అటుపిమ్మట విక్రమాదిత్యుడు దేశములో అచ్చటచ్చట రాజ్యముల స్థాపించియుండిన శక రాజులనందరను జయించి వారిని వారి పరివారములతోసహా దేశమునుండి వెడలగొట్టినట్లును పురాణమున చెప్పబడినది. ఆ ముప్పదిరెండు కథలు ముప్పదిరెండధ్యాయములుగ పురాణమునను గలవు. ఆకథలు "ద్వాత్రింశత్పుత్తలభంజక కథలని" పిలువబడుచు ప్రచారమునందున్నవి. ఆ కథలకు పిమ్మట విక్రమార్కుడు రాజ్యము చేసినకాలమును గురించి యిట్లు చెప్పబడినది.

శ్లో॥ "గంధర్వ సేనశ్చనృపో దేవదూతాత్మజో బలీ।
శతార్ధాబ్దం పదం కృత్వా తపసే పునరాగతః॥
(భవిష్య 3-4-1-21.)

శ్లో॥ శివాజ్ఞయాచ నృపతి ర్విక్రమస్తన యస్తతః।
శతవర్షం కృతంరాజ్యం దేవభక్త స్తతోఽభవత్"॥
(భవిష్య 3-4-1-22)

తా॥ దేవదూత మహారాజు కుమారుడును బలవంతుడైన గంధర్వ సేన మహారాజు తపస్సునుండి వచ్చినపిమ్మట యేబది సంవత్సరములు రాజ్యము చేసెను. ఆతనికి శివాజ్ఞవలన జన్మించిన "విక్రమాదిత్య"డను పేరుగల కుమారుడు నూరుసంవత్సరములు రాజ్యముచేసెను. ఆతనికి "దేవభక్త" అనెడి కుమారుడు గలిగెను.

పై పురాణవాక్యములు క్రీ॥ పూ॥ 101 సం॥రములో విక్రమాదిత్యుడు జన్మించెనినియు, కలి 3020 సం॥రము (క్రీ॥ పూ॥ 82 సం॥రం) లో ఉజ్జయినీయందు పట్టాభిషిక్తుడైనట్లును, ఆతడు నూరు సం॥ములు రాజ్యముచేసినట్లును చెప్పుచున్నవి. ఇట్టి స్థితిలో క్రీ॥ పూ॥ ప్రథమ శతాబ్దములో విక్రమాదిత్యుడే లేడని క్రీ॥ పూ॥ 57 సం॥రముగల విక్రమ శకమాతనివలన యేర్పాటైనది కాదనియు, దానిని త్వరగా విసర్జించి మరువవలెననియు చెప్పుట న్యాయముగాలేదు. తెలియని విషయమును తెలుసుకొన ప్రయత్నించుట న్యాయముగాని సంస్కృతవాఙ్మయము పూర్తిగా చూడకనే తెలియని తమ యూహాపోహాలతో తర్క-వితర్కములచేసి న్యాయముగా భారతజాతియందు సాంప్రదాయసిద్ధముగా పరంపరా వచ్చుచుండిన చారిత్రక సత్యములను తారుమారుచేసి చివరకు వానిని త్యజింపజూచుట వివేకము కానేరదు. గుప్తవంశములో "విక్రమాదిత్య"యను బిరుదుగల రెండవ చంద్రగుప్తుడు క్రీ॥ పూ॥ 269 లగాయతు 244 సం॥వరకు రాజ్యముచేసియుండెను. ఆతనికి పిమ్మట క్రీ॥పూ॥ 57 సం॥రములో విక్రమశక స్థాపకుడైన "విక్రమాదిత్యుడ"ను పేరుగల రాజు వచ్చియుండెను. గుప్తరాజులు విక్రమశకమునకు పూర్వమే గతించియుండిరి. క్రీస్తుశకం నాలుగు, అయిదు, ఆరు శతాబ్దములలో విక్రమాదిత్యుడను పేరుగాని, బిరుదుగాని గల రాజు లేనేలేడు. క్రీ॥ శ॥ 688-694 వరకు "భోజరాజుండియున్నాడు. రెండవ కాళిదాసు ఈతని ఆస్థానమున గలడు. కావ్యత్రయము, జ్యోతిర్విద్యాభరణము వ్రాసిన

"కాళిదాసు" క్రీ॥ పూ॥ 57 సం॥రములో "విక్రమాదిత్యుని" ఆస్థానమున వున్నవాడేగాని రెండవ కాళిదాసు కాదు.

క్రీస్తుశకం మొదటి శతాబ్దములో అనగా క్రీ॥ పూ॥ 57 సం॥న శకస్థాపన మొనర్చిన "విక్రమాదిత్యుని ఆస్థానమందుండిన మొదటి కాళిదాసు తాను కలి 3068 సం॥రము (క్రీ॥ పూ॥ 33 సం॥) వైశాఖమాసములో "జ్యోతిర్విదాభరణ గ్రంథమును ప్రారంభించి ఆ సం॥ర కార్తీక మాసములో పూర్తిచేసినట్లు వ్రాసియున్నాడు. ఆ వాక్యము లీ గ్రంథమున రాగల పుటలలో యీయబడినవి. భవిష్యపురాణములో చెప్పబడిన కాలమే జ్యోతిర్విదాభరణములోను కలికాల సంవత్సరములలో చెప్పబడి సరిగా సరిపోవుచున్నది చూడుము.

౧౦. క్రీస్తుశకము

కలి 3102 సం॥ క్రీ॥ శక ప్రారంభము

ఈ క్రీస్తుశకము అందరికి తెలిసియే యున్నది. కనుక విస్తరించుటనవసరము—

ఈ శకము భారతీయ శకము కాకపోయినను కాలకర్మవశమున మనకు సంప్రాప్తించి నేడు మన చరిత్రలకు మూలభూతమై యుండి నందున దాని నీ జాబితాలో చేర్చియుంటిమి.

౧౧. శాలివాహనశకము

కలి. 3179 క్రీ॥ శ॥ 78 సం॥

శాలివాహనుడు విక్రమాదిత్యుని మనుమడు. అనగా కుమారుని కొడుకు. విక్రమాదిత్యుని కుమారుడు దేవభక్త. ఈతని కుమారుడు శాలివాహనుడు. శాలివాహన శాతవాహనుల లిద్దరు నొకటేనని యు, "శాలి" యనునది "శాతగా"మారిన దనియు అనేకులు చరిత్రకారులూహించుచున్నారు. ఇది నిజముకాదు.

క్రీ॥ పూ॥ 57 సంవత్సరములో శకస్థాపన మొనర్చిన విక్రమాదిత్యుని కీతడు మనుమడు. విక్రమశకం 135 సంవత్సరములకు

పిమ్మట శాలివాహనుడు శకులను సంహరించి యీ దేశమునుండి వెడల నడచుటయేగాక హిమాలయములను దాటి ఉత్తరమునవున్న "బాహ్లీకాది దేశములోని శకాదులను జయించి వారీదేశమునుండి కొల్లగొనిన ధనరాసులను తిరిగి తెచ్చియున్నాడు. ఈతనిచే క్రీ॥ శ॥ 78 సంవత్సరమున శకస్థాపన జరిగియున్నది. దానిని నేటివరకును మన పంచాంగములలో వాడుచున్నాము. శాలివాహనునికి పూర్వము తొమ్మిది శతాబ్దముల క్రిందట "ఆంధ్రశాతవాహన" సామ్రాజ్యమువచ్చి ఐదుశతాబ్దములుండి శాలివాహనునకు నాలుగు శతాబ్దములకు పూర్వమే అంతరించినవి. శాలివాహనుని వంశము ప్రమరవంశము. దీనికిని శాతవాహన వంశమునకును సంబంధము లేదు.

శాలివాహనశకమును గురించి వి. ఎ. స్మిత్ మహాశయుడిట్లభిప్రాయపడుచున్నాడు

"Opinions differ, but it is probable that the Saka Era of A. D. 78 dates from the accession or coronation of Kanishka, the Saka King.....In latter ages the era was known as that of Salivahana."

(The Oxford Students' Histosy of India P. 74, By V. A. Smith Ed. 1915).

తా॥ శాలివాహనశకమును గురించి అభిప్రాయభేదములున్నను క్రీ॥ శ॥ 78 సంవత్సరమగల శకము శకరాజైన కానిష్కుడు సింహాసనమెక్కిన లేక పట్టాభిషేకమును పొందిన సంవత్సరమునుండి ప్రారంభింపబడియుండుట సంభవము కావచ్చును. ఇటీవలి కాలమున ఆ శకము శాలివాహన శకముగా పెంచబడినది – అని స్మిత్ వ్రాసియున్నాడు.

శాలివాహనుడు

శ్లో॥ స్వర్గతే విక్రమాదిత్యే రాజానోబహుధాఽభవత్ ।
తథాష్టాదశరాజ్యాని తేషాం నామాని మే శృణు. ॥"

భవిష్యపురాణము (3-3-1-7)

శ్లో॥ పశ్చిమేసింధు నద్యంతే సేతుబంధేహిదక్షిణే ।
ఉత్తరే బదరీస్థానే పూర్వేచ కపిలాంతికే॥ (౧౦ శ్లో॥)

శ్లో॥ ఏవమబ్దశతంజాతం తతస్తే వై శకాదయః ॥

భవిష్య. (3-3-౫-౧౪ ల॥ ౫౧ వరకు చూడుడు)

,, శృత్వాధర్మ వినాశంచ బహుబ్యుండైః సమన్వితాః ।
కేచిత్తీర్త్వా సింధునదీ మార్యదేశం సమాగతాః ॥ (౧౫ శ్లో.)

,, హిమ పర్వత మార్గేణ సింధుమార్గేణ చా గమత్ ।
జిత్వార్యా న్లాశయిత్వా తా న్స్వదేశం పునరాయయుః ॥"

,, గృహీత్వాయోషిత స్తేషాం పరంహర్ష ము పాయయుః ।
ఏతస్మిన్నంతరే తత్రశాలివాహన భూపతిః ॥ (౧౭ శ్లో.)

,, "విక్రమాదిత్య పౌత్రశ్చ పిత్యరాజ్యం గృహీతవాన్ ।
జిత్వా శకాన్ దురాధర్షాం శ్చీన తైత్తిరి దేశజాన్ ॥ (౧౮ శ్లో.)

,, బాహ్లీకాన్ కామరూపాంశ్చ రోమజాన్ ఖురజాన్ చ్చకాన్
తేషాం కోశాన్ గృహీత్వాచ దండయోగ్యాన కారయత్ ॥

,, స్థాపితా తేనమర్యాదా న్లేచ్ఛార్యాణాం పృథక్ పృథక్ ।
సింధుస్థానమితి ఖ్యేయం రాష్ట్ర మార్యస్య చోత్తమం ॥ (౨౦ శ్లో.)

,, న్లేచ్ఛస్థానం పరంసింధోః కృతంతేన మహాత్మనా ॥

తా॥ విక్రమార్కుడు స్వర్గమును చేరిన పిమ్మట అనేకమంది రాజులు (అనామకులు, అసమర్థులు) పరిపాలించిరి. అట్టి కాలమున విక్రమాదిత్యుని సామ్రాజ్యము (భారతవర్షము) పదునెనిమిది స్వతంత్ర రాజ్యములుగా విడిపోయినది. పశ్చిమమున సింధునది అవలవరకు, దక్షిణమున సేతువు ఉత్తరమున బదరీనారాయణం మొక్కున కపిలస్థాన అంతము వరకు విక్రముని సామ్రాజ్యముండినది. (ఆ రాజ్యముల నామములు చెప్పబడినవి.....). ఈ ప్రకారం నూరు సంవత్సరములు గడువగా శకాదులైన న్లేచ్ఛజాతులు ఆర్యధర్మము నశించుచున్నదని విని అనేక గుంపులేక గుంపుగాగూడి సింధునదిని దాటి ఆర్యదేశముపైకి దండెత్తివచ్చిరి. హిమాలయముల మార్గములద్వారానున్నూ సింధుమార్గములగుండా

నున్నూ వచ్చి ఆర్యులను జయించి దేశములను కొల్లగొట్టి దోచుకొని స్త్రీలను చెఱిగొని యెత్తుకొనిపోవుచుండిరి. ఈ కాలములో ఉజ్జయినీ పట్టణమున విక్రమార్క పౌత్రుడైన "శాలివాహనుడు" పట్టాభిషిక్తుడై రాజ్యభారమును చేపట్టెను. ఆయన శకులను, చీనులను, తార్తారులను బాహ్లీకులను, కామరూపదేశీయులగు కిరాతాది మ్లేచ్ఛులను, రోమను లను (వీరికి రామథులసియు పేరు) శపులైన ఖొరాసానుదేశస్థులను జయించి వారు దోచుకొనిన ధనరాసులను తిరిగి వారివద్దనుండి లాగికొని వారిని దండించి దేశమునుండి కలి 3179 (క్రీ॥ శ॥ 78 సం॥) సంవత్సరమున పారద్రోలి సింధుకు తూర్పుగాగల భారతదేశమును ఆర్యులు నివసించెడి "సింధుస్థానమని"యు, సింధునదికి పశ్చిమముగాగల దేశమును మ్లేచ్ఛ స్థానమనియు హద్దు లేర్పరచెను. ఆ సంవత్సరము అనగా కలి 3179 (క్రీ॥ శ॥ 78 సం॥) సంవత్సరమునుండి "శాలివాహన శకము" ప్రారంభింపబడి విశేష వాడుకలోనికి వచ్చినది. విషయమిట్లు స్పష్టముగా విక్రమార్క శాలివాహనులను గురించి చెప్పుచుండగా శాలివాహనశకము కానిష్కుడు పట్టాభిషేకకాలము క్రీ॥ శ॥ 78 సం॥న ప్రారంభింపబడినట్లును, పిమ్మట కాలమున దానినే శాలివాహనశకమని లోకులెంచి వాడుకొనుచున్న ట్లును పాశ్చాత్య పండితులెందుకభిప్రాయపడవలసి వచ్చినదో తెలియుట లేదు. వారు భవిష్యపురాణమును క్షుణ్ణముగా చదివి అందలి రాజ వంశావళులనే మిగతా మత్స్య, వాయు, మొదలగు పురాణములన్నియు తీసుకొనినవనియు, పురాణములన్నిటికంటె భవిష్య పురాణము అతి ప్రాచీనమనియు చెప్పియుండియు దానిలోని ప్రమరవంశమునకు చెందిన విక్రమాదిత్యుని, శాలివాహనుల చరిత్రలను దెలుపు భాగము నెరుగ నటుల నటించి వాటి నుపేక్షించి వారి పేర్లతోగల శకములను అల్ప రాజ్యముల నెప్పుడో సంపాదించి రాజ్యముచేసిన కానిష్కుడు మొదలు గాగల శకాదిరాజులను గొప్పగా చెప్పుచు వారి చరిత్రలతో గ్రంథముల నింపి వాటిని పాఠశాలలో చదివించుచుండిరి. కాని భారతీయ చక్రవర్తు లగు విక్రమార్క, శాలివాహనుల చరిత్రలను బయటపెట్టి రానీయకపోగా విక్రమార్క శాలివాహనులసలే లేరనియు, ఆ శకములు శకరాజుల

పేరున పుట్టబడి పిమ్మట విక్రమ, శాలివాహనులపేరుల పిలువబడినవనియు చెప్పుచు చరిత్రలు నింపియుండిరి.

పాశ్చాత్యగురువ్రలయందుగల భక్తివిశ్వాసములతో అమాయకులగు మన విద్యార్థికులు, చరిత్రకారులను వారి పాటలనే పాడుచు వారి ననుసరించుచుండిరిగాని ప్రసిద్ధమై భారతీయులకు సాంప్రదాయసిద్ధముగా వచ్చుచు ఆ శకములు పుట్టినప్పటినుండి ప్రతి సంవత్సరము మన పంచాంగములలో నుదహరింపబడుచు ఆసేతుహిమాచలముగాగల ప్రజలందరిచే నిత్యము స్మరింపబడుచుండిన ప్రసిద్ధశకములకు మన వాఙ్మయమందు మూలములు దొరుకుకుండునా చూతమని యొక్కరును పూనుకొనకుండిరి. ఒకానొక రెవరైనను చూపియుండిన దాని నాదరింపక నుపేక్షించుచుండిరి. అంతటితో యూరకండక విక్రమార్కుడొకడు క్రీ॥పూ॥ మొదటి శతాబ్దములోనున్నట్లు చెప్పెడి మాటలను విశ్వసించక దాని నెంత త్వరలో మరచిపోయిన అంతమంచిదని హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన (శ్రీ) భండారాకరు మహాశయుడే సలహా చేసినాడనగా. ఇంక నితర భారతీయ చరిత్రకారుల విషయము చెప్పనవసరములేదు. ఇప్పటికైనను ఆ చరిత్రలను పరిశోధించి ముందు వ్రాయబోవు చరిత్రలలో వ్రాయుట శ్రేయస్కరమని భారతీయ చరిత్రకారులను వేడుచుంటిమి.

భవిష్యమహాపురాణము యొక్క శ్రేష్ఠత్వమును గురించి పర్గీటరు పండితునిచే వ్రాయబడి వి. ఎ. స్మిత్ మహాశయునిచే అంగీకరింపబడి "తన అర్లీహిస్టరీ ఆఫ్ ఇండియా" అను గ్రంథములో ఆయనగారిచే వ్రాయబడిన వాక్యములీదిగువ నిచ్చుచుంటిమి.

"Mr. F. E. Pargitar in his valuable work, "The Dynasties of the Kali Age (Clarendon Press 1913) has succeeded in obtaining more definite results. He suggests that the Bhavishya Purana in its early form was the original authority from which the Matsya, Vayu, Brahmanda derived their dynastic lists. The versions of the lists as now founed in the Matsya, Vayu, Brahmanda Puranas grew out of one and the same original text."

(Vide V. A. Smith's Early His. of India P. 23).

తా॥ పర్గిటరు మహాశయుడు తన విలువైన గ్రంథములో కలియుగ రాజ వంశావళుల నిచ్చటలో న్యాయుడై, నిష్కర్షయైన తేదీలను నిర్ణయించెను. భవిష్యపురాణము మొదట రాజవంశావళుల నిచ్చటలో మిగత పురాణములకు మాత్కకగా నుండెననియు, మత్స్య, వాయు బ్రహ్మాండపురాణములు దానినుండి యే రాజవంశావళులను తీసుకొన్నవనియు, యిప్పుడు మత్స్య, వాయు, బ్రహ్మాండ పురాణములలోని రాజవంశావళులకు భవిష్యపురాణమే మాత్కకయనియు చెప్పియున్నాడు.

అట్టి భవిష్యపురాణములో విస్తారముగా చెప్పబడిన చరిత్రలు గల విక్రమార్క, శాలివాహనుల పేర్లనైనను పాశ్చాత్య పండితులు యెత్తక వారసలేలేరని చెప్పుచుండుటలో గల విశేషమేమియో విచారించుకొనుము. భవిష్యపురాణం మూడవ పర్వమైన "ప్రతిసర్గపర్వము" మూడవఖండములో సఖభాగమునకు పైగా 6౯ అధ్యాయములలో చెప్పబడిన విక్రమార్క-నిచరిత్ర యనెడి, ప్రసిద్ధవిషయమే యుపబృంహింపబడినది. ఇందునుబట్టి భారతదేశచరిత్ర కెట్టిగతిపట్టినదో తెలిసికొనుడు.

మువ్వది మయిదు అధ్యాయములలో గొప్పగా వర్ణింపబడిన విక్రమార్క-చరిత్రను మించి చెప్పబడిన విషయమేమియు భవిష్య మహాపురాణములో వేరొకటిలేదు.

భాస్కరాచారి విక్రమ శాలివాహన శకములను గురించి యిట్లు చెప్పియున్నాడు.

తన సిద్ధాంతశిరోమణి కాలమానాధ్యాయము 28 శ్లోకమున సృష్ట్యాది లగాయతు తనవరకు జరిగిన కాలమును గుణించువిధమును చెప్పి సందర్భమున నిట్లు భాస్కరుడు చెప్పుచున్నాడు. దాని తాత్పర్యము నిచ్చట యిచ్చుచుంటిమి

(సిద్ధాంతశిరోమణి. కాలమానాధ్యాయము. 28 శ్లోకము చూడుడు)

"యాతాః షణ్ణవతిర్ యుగాని భమితాన్యస్య ద్యుగాంఘ్రిత్రయం" ఇత్యాది ఆఱుగురు మనువులు, యిరువదియేడు మహాయుగములు యిరువదెనిమిదవ మహాయుగములో కృతాది మూడు యుగములున్నా

కలియుగములో 3179 సంవత్సరములున్నూ విక్రమ నృపాంతమునకు (అనగా విక్రమన్నృప శకాంతమునకు) గతించినవి. అని చెప్పిన సందర్భమున విక్రమశకాంతమునకు కలియుగారంభము నుండి 3179 సంగ్రహములను చెప్పియున్నాడు. కలి 3179 అనగా క్రీ॥ శ॥ 78 సంవత్సరమును. క్రీ॥ శ॥ 78 సంవత్సరమున విక్రమశకము పోయి శాలివాహనశకము వచ్చియున్నది. ఈశాలివాహనశకము శకాబ్దము లేక "శాకే" అనువాడబడుచున్నది. శాలివాహనశకము ప్రారంభించునరకుగల విక్రమశకసంవత్సరము ఆఖరును అనగా శాలివాహనశక ప్రారంభమైన క్రీ. శకం 78 సంలం నాటికి కలిసంవత్సరములు 3179. ఇంచుమించు విక్రమశక ప్రారంభం వరకు జరిగిన కలి సంవత్సరములు 3044 అని మనము లోగడ వ్రాసికొనియున్నాము. 3179–3044 = 135 సంవత్సరములు విక్రమశకము జరిగినమ్మట శాలివాహనశకము ప్రారంభమైనట్లు ప్రతిసంవత్సర పంచాంగములలో నుదహరింపబడుచుండును. విక్రమశక ప్రారంభం క్రీ॥ పూర్వం 57 సంవత్సరం 135 – 57 = క్రీ॥ శ॥ 78 సంలం వచ్చును దీనిబట్టి కూడను విక్రమశకప్రారంభం కలిశక సంవత్సరములలో 3044 సంలం (క్రీ॥ పూ॥ 57) శాలివాహనశకప్రారంభం కలిశకం ప్రకారం 3179 సంగ్రహం" (క్రీ॥ శ॥ 78) అని స్పష్టముగా బుజువగుచున్నది. ఇంతే స్పష్టముగా ఖగోళశాస్త్రవేత్తలైన కాళిదాసు, భాస్కరాచార్యులవల్లనున్నూ. భవిష్యమహాపురాణములోనున్నూ చెప్పబడిన కలి సంగ్రహములు క్రీస్తుశకమునకు సరిపోవుచుండగా దాని నుపేక్షించి తర్క వితర్కముల జేసుకొందుకో తెలియకున్నది.

ఆర్యభట్టు కాలము

శ్లో॥ షష్ట్యబ్దానాం షడ్భి ర్యదావ్యతీతాస్త్ర యశ్చ యుగపాదాః।
త్యధికావింశతిరబ్దాస్త దేహ మమజ్ఞో త్రైరాశిః।
. (ఆర్యభటీయం. కాలక్రియాపాదం 10 శ్లోకం.)

తా॥ కలియుగము $60 \times 6 = 360$ సంవత్సరము నాటికి దాసినువది మూడు సంగ్రహముల వయసు గలిగియున్నట్లు చెప్పుకొనియున్నాడు.

కాని వ్రాతప్రతిని అచ్చువేయించు కాలమున సుధాకరద్వివేది పండితుడు పై శ్లోకపాఠమును కొంచెము మార్చి ("షడ్భి" అనుదానిని "షష్టి"గా చేసి) ఆర్యభట్టు కాలమును క్రీ॥ శ 500 సంవత్సరముకు వచ్చునట్లు చేసి అచ్చువేయించి యున్నాడు. దానినే సిద్ధాంతులందరు నిజమైన పాఠముగా భ్రమించి యనుసరించుచున్నారు.

"షష్ట్యబ్దానాంషష్టి" అనగా $60 \times 60 = 3600$. కలిలో 3600 సంవత్సరమునాటికి తా నిరువదిమూడు సంవత్సరములవాడనని చెప్పినట్లు అర్థము వచ్చినది పూర్వపు తాళపత్ర గ్రంథము లనేకము పరిశోధించితిననియు, అన్నిటిలోను "షష్ట్యబ్దానాం షడ్భిర్యదా" అనియే యున్నదనియు గనుక ($60 \times 6 = 360$) కలి 360 లో ఆర్యభట్టు కాలమని చెప్పుట సమంజసమనియు చెప్పుచు టి. యస్. నారాయణశాస్త్రిగారు Age of Sankara. Part I B. Page 161. Ed 1917 లో యీ విధముగా సవాలు చేయుచు వ్రాసియున్నారు.

"We challenge Sudhakara Dvivedi or any of his advocates to bring to our notice any genuine manuscript which give "షష్ట్యబ్దానాం షష్టిః" in place of "షష్ట్యబ్దానాం షడ్భిః" which we find in a number of old M. S. S. Copies of Aryabharatiyam in Southern India."

గనుక ఆర్యభట్టు కలి. 360 సంవత్సరము నందుండి యున్నాడు —.

అనగా క్రీ॥ పూ॥ 2743 సం॥ అయివున్నది.

(కోట వెంకటాచలంగారి కలిశకవిజ్ఞానం ప్రథమభాగం 56–58 వఱకు చూడుడు.)

బుద్ధభగవానుల కాలము

భారతయుద్ధము జరిగిన సంవత్సరము కలి పూర్వము 36 సంవత్సరము. (క్రీ॥ పూ॥ 3138 సం॥)న భారతయుద్ధములో గెలిచిన పాండవులలో జ్యేష్ఠుడైన "ధర్మరాజు" భారతవర్షమునకు చక్రవర్తిగా అభిషేకింప బడెను అయోధ్యయందు "బృహద్బలుడు"ను, మగధయందు "సోమాధి"

అనురాజులు పట్టాభిషిక్తులైరి. కలి 1468 సం॥రము నాటికి (క్రీ॥ పూ॥ 1634 సం॥) అయోధ్య రాజులలో ఆఖరు రాజగు "సుమిత్రుడును", హస్తినాపుర చక్రవర్తులలో ఆఖరువాడగు క్షేమకుడును అపుత్రకులుగా గతించినందున ఆ రెండురాజ్యముల ప్రతిభతగ్గి "మగధరాజు" "మహా పద్మనంద" అను నాతడు చక్రవర్తియయ్యెను.

మహాపద్మనందుని కాలమును గురించి పురాణము లిట్లు చెప్పు చున్నవి.

శ్లో॥ "మహాపద్మాభిషేకాత్తు యావజ్జన్మ పరీక్షితః।
ఏకమేవ సహస్రంతు జ్ఞేయం పంచశతోత్తరం"॥

తా॥ పరీక్షిత్తు జననము లగాయతు (కలి పూర్వము 36 సం॥ క్రీ॥ పూ॥ 3138 సం॥) మహాపద్మనందుని పట్టాభిషేకమువరకు వదిహేను వందల సంవత్సరములని తెలియవలెను. అని స్పష్టముగా చెప్పబడి యున్నది.

పరీక్షిత్తుజననము కలి పూర్వము 36 సం॥ మహాపద్మనందుని పట్టాభిషేకము కలి 1468 (36+1468) రెంటిని చేర్చగా పరీక్షిత్తు జననము లగాయతు 1504 సం॥రములగును. కలి 1468 సం॥రము (క్రీ॥ పూ॥ 1634 సం॥) లోపున అయోధ్యరాజులు 30 మందియు హస్తినాపురచక్రవర్తులు 28 గురును, మగధరాజులు 37 మందిరాజ్యము చేసియుండిరి. అందు అయోధ్యరాజులు ముప్పదిమంది 1504 సం॥రములు రాజ్యముచేసిరనగా సగటున రాజు 1 కి యేబది సంవత్సరములయినది. అయోధ్యరాజుల జాబితా ముప్పదిమందిలో "శుద్ధోదన" మహారాజు యిరువదిమూడవవాడు. ఈతనికి కలి 1215 సం॥రమున కుమారుడుద యించెను. ఈతడే "బుద్ధభగవానులు" బుద్ధుడు కలి 1215 సం॥రము (క్రీ॥ పూ॥ 1887 సం॥రము)న అవతరించెను. ఈ కాలముకు సరిగా మగధరాజ్యమును "క్షేమజిత్తు" అనురాజు కలి 1210–1250 వఱకు (క్రీ॥ పూ॥ 1892–1852) పాలించియుండెను. ఈతని కుమారుడు "బింబి సారుడు" కలి 1250–1288 వఱకు (క్రీ॥ పూ॥ 1852–1814)ను, బింబి

సారుని కుమారుడు "అజాతశత్రు" కలి 1288 ల. 1315 (క్రీ॥ పూ॥ 1814–1787) వఱకను రాజ్యముచేసి యుండిరి. బుద్ధభగవానులు యీ మువ్వురి రాజ్యకాలములోను యుండిరి. బుద్ధభగవానుని జననము కలి 1215 సం॥రం (క్రీ॥ పూ॥ 1887 సం॥) బుద్ధుడు సన్యసించిన సం॥ కలి 1244 సం॥రం (క్రీ॥ పూ॥ 1858 సం॥రం) బుద్ధనిర్వాణము – కలి. 1295 సం॥రం (క్రీ॥ పూ॥ 1807 సం॥రం.)

(ఈ వివరములకు కల్హణుని రాజతరంగిణి చూడుడు. లేక కోట వెంకటాచలంగారి కలిశక విజ్ఞానము ద్వితీయభాగం 40 పేజీ చూడుడు.)

బౌద్ధగ్రంథమైన "మహావస్తు" ఇ. సినార్టు మహాశయునిచే తర్జుమా చేయబడిన గ్రంథము Vol. I. P. 253 లగాయతు పుటలలో యిట్లు చెప్పబడియున్నది.

వైశాలినగరమున ప్రజలు పీడాకరములైన వ్యాధులచే బాధ పడుచుండి–అనేకమంది ఆధ్యాత్మికదృష్టి గలిగినవారిని తీసుకొనివచ్చినను బాగుపడనందున వారు "మగధ"లోని రాజగృహ యందుండగా శ్రీ బుద్ధభగవానుని కలుసుకొని తమ నగరమునకు వచ్చిన తాము సుఖులమగుదుమని చెప్పి వారిని తమ వైశాలినగరమునకు రా ప్రార్థించగా బుద్ధభగవానులు తాము మగధరాజైన "బింబిసారుని" కతిథిగానుంటి మనియు, ఆరాజు అనుజ్ఞను పొందిన వచ్చెదననియు చెప్పగా వైశాలిను ప్రజలగు లిచ్ఛవీయులు "తోమర" అనువాని నాయకత్వముక్రింద ఒక సంఘమును మగధ చక్రవర్తియైన "బింబిసార" మహారాజువద్దకు రాయబారము వెళ్ళి బుద్ధుని తమ నగరమునకు పంపవలసినదిగా కోరిరి.

"Tomara was asked (By Buddha) to apply to the King Srenika Bimbisara who insisted on the condition that the Licchavis must welcome the Buddha atv the border of their own dominions and that he himself would follow the great teacher to the boundaries of his own territory. To this the Liechavis readily assented and Bimbisara secured the consent of the Buddha to save the Licchavis from the decimating disease."

(Kshatriya clans in Buddhist India. By Bhimala Charan Law. P. 45. Ed. 1922).

తా॥ బుద్ధుడు తోమరుని కిట్లు చెప్పెను. "మీరు శ్రీనికపోయి సారునికి (మగధరాజు) మనవిచేయుడు" అని చెప్పగా తోమరుడు బింబిసార మహారాజుకు విన్నవించగా ఆయన యిట్లు చెప్పెను. "మీరు మీదేశ సరిహద్దుకువచ్చి స్వాగత మివ్వవలయును" అని బింబిసార మహారాజు తాను తనదేశ సరిహద్దువఱకు తనమంత్రి సామంతాదులతో గూడి బుద్ధభగవానులను వెంబడించి వచ్చెదననియు చెప్పగా వారందు కంగీకరించిన పిమ్మట బుద్ధభగవానునికి లిచ్ఛవీయుల ఆవాస్ని వారణకు వారి రాజధానియైన "వైశాలి" పట్టణమునకు వెళ్ళునట్లు విన్నవించి ఆయన అంగీకారమును పొందెను.

"దివ్యావదాన" అనెడి గ్రంథమున (By Cowell & Niel) 55 వ పుటలో యిట్లు చెప్పబడినది.

"రాజగృహ" (మగధసామ్రాజ్యముకకు రాజధాని) యందు "బింబిసారుడను రాజు పాలించుచున్నాడు. ఆయన భార్యా "వైదేహి" (లిచ్ఛవీయుల ఆడపడుచు.) యువరాజు "అజాతశత్రు" ఆ దంపతులకు కుమారుడు."

(Kshatriya clans in Buddhist India P. 125).

"క్షేమజిత్తు" కుమారుడు "బింబిసారుడు". యీతని కుమారుడు "అజాతశత్రు". బుద్ధుడు క్షేమజిత్తురాజ్యకాలమున 35 సంవత్సరములును ఆతనికుమారుడు "బింబిసార" మహారాజు రాజ్య

కాలమంతయు	38 సంవత్సరములును
బింబిసారుని కుమారుడు అజాతశత్రురాజ్యకాలమున	7 సంవత్సరములును
	నెరసి 80 యైనుబది

సంవత్సరములు జీవించియుండెను.

అయోధ్యరాజులలో 26 వ వాడగు బుద్ధుని తండ్రి శుద్ధోదన మహారాజున్నూ మగధరాజులలో 31 వ వాడగు క్షేమజిత్తున్నూ, సమకాలికులు. భారతయుద్ధమునకు పిమ్మట మగధరాజ్యమును 1500సంవ

త్సరములు పరిపాలించిన 37 మంది రాజులకు పిమ్మట "మహాపద్మ నంద" యొక్క పట్టాభిషేకము జరిగినది. భారతయుద్ధ సంవత్సరమునసే పరిక్షిత్తు జననము. పరిక్షిత్తులగాయతు మహాపద్మనంద వరకు 37 గురు రాజుల రాజ్యకాలము. 1500 సంవత్సరములు. అందులో 31, 32, 33 రాజులైన క్షేమజిత్తు, బింబిసార, అజాతశత్రులకాలమును వారితో సమకాలికుడైన బుద్ధుడును ఈలోపలనే వుండవలయునుగదా! అట్లుగాక క్రీ॥ పూర్వం ఆఱవ శతాబ్దములో పెట్టిన భారతయుద్ధమునకు పిమ్మట 25 శతాబ్దములు జరిగినతరువాత వుండవలసివచ్చును. అనగా మగధ రాజ వంశావళిలో మొదటి 31 మంది రాజులు 2500 సంవత్సరములు రాజ్యముచేసినట్లగును. సగటున రాజు 1కి 80 సంవత్సరములకు యెక్కువగానగును. అయోధ్య రాజులలో చూచిన 23 రాజులు 2500 సం॥లగును. సగటున రాజు 1 కి 109 సంవత్సరములగును. సగటున రాజు 1కి యిరువదిసంవత్సరములకన్న హెచ్చు రాజ్యకాల మంగీకరించని పాశ్చాత్యపండితులు దీనికంగీకరింపరు గనుక బుద్ధుని కాలము కలి 1215–1295 (క్రీ॥ పూర్వం 1887–1807) అని గుర్తించుటయే సత్యమైన నిర్ణయము.

బుద్ధుని కాలనిర్ణయము చేయుటలో పాశ్చాత్యపండితులు చాలా పొరబడిరి. పండ్రెండువందల సంవత్సరములు తగ్గించి యిటీవలి కాలమునకు తేబడినది. ఇట్లే భారతదేశ చరిత్రలో కాలనిర్ణయములన్నియు పొరబాటుగానే చేయబడినవి. ఇ. జె. రాప్సన్ మహాశయుడా విషయము నంగీకరించుచున్నాడు.

"Unfortunately even after all that has been written on the subject of early Buddhist chronology, we are still uncertain as to the exact date of the Buddha's birth. The date 483 B. C. which is adopted in this history must still be regrded as provisional."

(Cambridge History of India. Vol. I. Ancient India. Page 171. By E. J. Rapson)

తా॥ దురదృష్టవశమున ప్రాచీన బౌద్ధగ్రంథములలోని రాజ వంశావళి కాలములుకూడను మనకు బుద్ధుని జనన కాలమును నిర్ణయించు

టకు అనువుగా లేవు. మనము సందేహములోనే యుంటిమి. క్రీ॥ పూ॥ 483 సం॥ అని చరిత్రలో నేనవలంబించినదికూడను చరిత్ర భక్తికొరకు తాత్కాలికముగా నవలంబింపబడినదేగాని వాస్తవమైనదికాదు. అని రాప్సను మహాశయుడు వ్రాసియున్నాడు.

"బౌద్ధ"మత ప్రచారకుడైన బుద్ధుని కాలమును గురించి వి. ఎ. స్మిత్ మహాశయు డిట్లు వ్రాసియున్నాడు.

"The date of Buddha's death is uncertain, but there is good reason for believing that the event happened in or about 487 B. C. possibly four or five years later."

(The Oxford Students' History of India, By V. A. Smith Ed. 1915. P. 44).

తా॥ బుద్ధుని మరణకాలము అనిశ్చయమైనది. అయితే ఆతని మరణము క్రీ॥ పూ॥ 497 సంవత్సరము ఆ ప్రాంతములందుగాని లేక దానికి నాలుగైదు సంవత్సరముల పిమ్మటగాని జరిగినదని నమ్మటకు తగిన కారణములు గలవు. అని వ్రాసియుండెను.

మహావీర, బుద్ధునికాలములును, ఆలాగుననే నేటి చరిత్రలలో వుదహరింపబడిన రాజవంశావళి కాలములన్నియు, సందేహములోనే యుండియున్నట్లు పాశ్చాత్యపండితు లుదహరించి యున్నారు. కాని స్థిరముగా ఫలానా సంవత్సరముగా నిర్ణయించి చెప్పబడిన దొక్కటియు లేదు. వారిచే చేయబడుచుండిన కాలనిర్ణయములు వారికిపూర్తిగా తెలిసియుండు టచే ఫలానా తేదీయని "నమ్మవచ్చును", "ఊహించవచ్చును", "అనుకోవచ్చును," సంభవింపవచ్చును అని సందేహాస్పదముగానే వుంచి వ్రాసియున్నారు. కాని మనవారు వాటిని సత్యముగానే స్వీకరించి వాటినే పారాయణచేసి వప్పగించుచున్నారు. సత్యమైన బుద్ధ జనన కాలము క్రీ॥ పూ॥ 1887. ఆయన మరణము క్రీ॥ పూ॥1807 సం॥.

(కోట వెంకటాచలంగారి కలికకవిజ్ఞానం ద్వితీయ తృతీయ భాగములలో ముద్రణ చేయబడినది.)

"జైన" మతకర్త మహావీరుని కాలమును గురించి వి. ఎ. స్మిత్, మహాశయుడిట్లు వ్రాసియున్నాడు.

"Widely accepted tradition assigns his death (Mahavira's death) to the year 527 B. C, but the exact year is open to doubt. Some authorities assign the event to 467 B. C."

(The Oxford Students' History of India, By V. A. Smith Ed. 1915. P. 43).

తా॥ జైన మతస్థాపకుడైన మహావీరుని మరణ సంవత్సరము క్రీ॥ పూ॥ 527 సం॥రముగా అనేకమంది చరిత్రకారులచే అంగీకరింప బడుచున్నది. కాని సరియైనకాలము సందేహములోనే యున్నది. కొందరు ప్రామాణికులు దానిని క్రీ॥ పూ॥ 467 సం॥రముగా నిర్ణయించు చున్నారు. అని వ్రాసియుండెను. భారతయుద్ధము కలి పూర్వము 36 గా నిర్ణయింపబడినది. కలి 1 సం॥రము క్రీ॥ పూ॥ 3102 సం॥ర ముగా స్థిరపరుపబడినది. కలి పూర్వము 36 సం॥రము క్రీ॥ పూర్వం 3138 సం॥రంలో భారతయుద్ధం జరిగినది. ఆ లగాయతు వరుసను పురా ణములలోని రాజవంశావళులను గుర్తించుచూ వచ్చిన సరియైన కాల నిర్ణయముల చేయగలుగుదుము. పురాణముల నాధారము చేసుకొని చరిత్రలు వ్రాయుటకు ప్రారంభించి వ్రాయుచు కాలనిర్ణయము చేయ వలసినచోట పురాణములను నిరసించుచు వాటిని అప్రమాణములని చెప్పుచు తమ ఊహాగానముతోగూడిన సందిగ్ధవాక్యములతో కాల నిర్ణ యములను పేరున తమకు తోచిన విధమున యేదియో యొక తేదీని తమ చరిత్రలలో నింపుటలో యీ పాశ్చాత్యపండితుల అభిప్రాయ మెట్టిదో భారతీయులాలోచించెదరుగాక! తరు ఊహాగానముకంటె పురాణములు చెడిపోయినవా?

కాళిదాసాదినవరత్నముల కాలము

విక్రమార్కుని ఆస్థానములోనుండి రఘువంశాదికావ్యములను, జ్యోతిర్విదాభరణము మొదలైన జ్యోతిషగ్రంథములను రచించిన కాళిదాసు తన జ్యోతిర్విదాభరణగ్రంథ అంతిమాధ్యాయమున యిట్లు కలి సంవత్సరములలో తన కాలమును చెప్పియున్నాడు.

శ్లో॥ "వర్షే సింధు రదర్శనాంబరగుణైః (3068) యాతేకలే స్సమ్మితే।
మాసే మాధవ సంజ్ఞికేచ విహితో గ్రంథ క్రియోపక్రమః।
నానాకాల విధాన శాస్త్రగదితం జ్ఞానం విలోక్యాదరా।
దూర్ధ్వం గ్రంథసమాప్తి రత్రవిహితా జ్యోతిర్విదాంప్రీతయే."

తా॥ కలిలో 3068 సంవత్సరములు (క్రీ। పూ। 33 సం॥) వెళ్లగా వైశాఖమాసములో "జ్యోతిర్విదాభరణము" అనెడి గ్రంథరచన ప్రారంభింపబడి ఆ సం॥ర కార్తీకమాసములో పూర్తిచేయబడినదని చెప్పియున్నాడు.

కలి 3068 సం॥రములో కాళిదాసుండియున్నటుల స్పష్టము. ఆతడు జ్యోతిర్విదాభరణమును ఆ సంవత్సరము వైశాఖమాసమున ప్రారంభించి కార్తీకమాసములో పూర్తిచేసియున్నాడు. ఇంతవరకు కలిలో జరిగిన సంవత్సరములు 5050 ప్రస్తుతము జరుగుచున్నది 5051–3068 = 1983 సం॥ల క్రిందట కాళిదాసు జ్యోతిర్విదాభరణమును వ్రాసియున్నాడు. ఇప్పుడు జరుగుచుండిన క్రీస్తుశక సం॥రములు 1950. (1983–1950 =) క్రీ॥ పూ॥ 33 సం॥రమున కాళిదాసు జ్యోతిర్విదాభరణమును వ్రాసియున్నాడు. విక్రమార్కుడా కాలమున వుండి క్రీ॥ పూ॥ 57 సం॥రములో విక్రమశకస్థాపనచేసియున్నాడు. గనుక విక్రమార్కుడు కాళిదాసు యొక్కకాలమందుండియుండిరి. విక్రమార్కునికాలమును నిర్ణయింపగల పురాణవాక్య ప్రమాణము ముందురాగల పుటలలో యీ గ్రంథమున యియ్యబడినది. ఇంతవరకు జరిగియున్న కలిశకం 5050 నుండి విక్రమశకం 2006 తీసివేయగా కలి 3044 వచ్చును. విక్రమశక ప్రారంభం కలి 3044 (క్రీ॥ పూ॥ 57 సం॥). (3068–3044 =) 24 విక్రమ

శకంలో అనగా క్రీ॥ పూ॥ 57 – 24 = క్రీ॥ పూ॥ 33 సం॥రములో కాళిదాసు గ్రంథమును ప్రాసియున్నాడు. కాళిదాసు యింకను యిట్లు చెప్పియున్నాడు.

శ్లో॥ "ధన్వంతరి క్షపణ కామరసింహా శంకు।
వేతాళభట్ట ఘటకర్పర కాళిదాసాః।
ఖ్యాతో వరాహమిహిరో నృపతేః సభాయాం।
రత్నానివై వరరుచి ర్నవ విక్రమస్య॥"

(జ్యోతిర్వేదాభరణం అంతిమాధ్యాయం 22 ఆశ్వాసం)

తా॥ 1. ధన్వంతరి, 2. క్షపణక, 3 అమరసింహా, 4. శంకు, 5. వేతాళభట్ట, 6. ఘటకర్పర, 7. కాళిదాస, 8. వరాహమిహిర, 9. వరరుచి యీ తొమ్మండుగురు విక్రముని ఆస్థానమున నవరత్నములు. అని కాళిదాసు చెప్పుచున్నాడు. విక్రమార్కుడు రాజుగా నుండిన కాలములో కాళిదాసాది నవరత్నము లా యాస్థానమందుండుట, ఆకాలము కలిశక సంవత్సరములలో స్పష్టముగా చెప్పబడుట, దానిని క్రీస్తుశకమునకు మార్చిన క్రీస్తుకుపూర్వము 57 సం॥రమునగల విక్రమశకమునకు సరిపోవుట చరిత్ర ప్రసిద్ధమై యుండగా యీ శకములన్నిటిని తప్పులుగా వ్యాఖ్యానించి ఉజ్జయినిలో యెవరో శకరాజువలన ఆ శకము యేర్పాటు చేయబడియుండవచ్చుననియు దానినే పిమ్మట ఐదవ శతాబ్దములో రాబడిన గుప్తచక్రవర్తియై, విక్రమాదిత్యుడని బిరుదు వహించిన రెండవ చంద్రగుప్తుడను చక్రవర్తి శకులను జయించినందున ఆతని పేరుకు తగిలించి వెనుకటి శకమునే సాగించుకొనివచ్చి యుండవచ్చుననియు ఊహించి కల్పనలుచేసి చెప్పి యుండిరి. క్రీ॥ శ॥ అయిదవ శతాబ్దములో నుండిన విక్రమాదిత్యునివద్దనే కాళిదాసాదులుండి నట్లూహించి యీ తప్పు అభిప్రాయమునే చరిత్రలలో నెక్కించి మన బిడ్డలకు పాఠశాలలో నేర్పుచుండిరి. సంస్కృత వాఙ్మయము భారత చరిత్రకారులు చూడనంతవఱకు సత్యమైన భారతదేశ చరిత్ర మనకు లభ్యము కానేరదు.

ఓ మ్

కలియుగరాజవంశములు

మగధసామ్రాజ్యమున రాజ్యము చేసిన రాజవంశముల చరిత్ర భారత యుద్ధానంతరమునుండి అనగా కలి పూర్వము 36 నుండి (క్రీ॥ పూ॥ 3138) పురాణములిట్లు వర్ణించియున్నవి. భారతయుద్ధకాలమును, కలిశక ప్రారంభమును లోగడ గ్రంథమున స్థిరపరచియుంటిమి. భారతయుద్ధమునకు పిమ్మట పరిపాలించిన వంశములు; వాని కాలములు

కలి పూర్వం 86 సం॥ (క్రీ॥ పూ॥ 3138 సం॥) నుండి
కలి పూర్వం 970 సం॥ (క్రీ॥ పూ॥ 2182 సం॥) కలుకు

బార్హద్రథ వంశము :

(1) శ్లో॥ "చాద్యావింశతి నృపాహ్యేతే భవితారో బృహద్రథాః ।
పూర్ణం వర్ష సహస్రం వై తేషాంరాజ్యం భవిష్యతి॥"
(వాయు; మత్స్యపురాణములు)

తా॥ బృహద్రథునివంశము వారలు 22 మంది రాజులు వేయి సంవత్సరములు రాజ్యము చేయుదురు. అని పురాణమందున్నది. విడిగా ప్రత్యేకరాజుల కాలములను కలుపగా వచ్చిన మొత్తం 1006.

(2) ప్రద్యోతవంశము 5 గురు – 138 సం॥

(కలిశకం 97 – 1108; క్రీ॥ పూ॥ 2182–1994)

"పంచప్రద్యోతనాఇమే,"
"అష్టత్రింశోత్తర శతం భోక్ష్యన్తి పృథివీం నృపాః". (విష్ణు. 12 – 2)

తా॥ ఈ అయిదుగురు ప్రద్యోతులు 138 సం॥లు రాజ్యముచేయుదురు

(3) శిశునాగవంశం – 10 మంది రాజులు – 362 సం॥

(కలిశకం 1108 – 1468; క్రీ॥ పూ॥ 1994 – 1684)

"ఇత్యేతేభవితారోవై శైశునాగా నృపాదశ ।
శతానిత్రీణి వర్షాణి ద్విషష్ట్య భ్యధికానితు॥"
(వాయు, 99 అధ్యా, 321 శ్లో॥)

తా॥ శిశునాగులు 10 మంది 362 సం॥రములు పాలింతురు.

ఇందులో లెఖ్ఖకు రెండు తక్కువ వచ్చినందున 360 సంవత్సరములయినది.

(4) నందనంశము - 9 రాజులు నూరు సంవత్సరములు

(కలిశకం 1468 - 1568 ; క్రీ॥ పూ॥ 1634 - 1534)

"మహాపద్మః తత్పుత్రాశ్చ ।
ఏకం వర్ష శతం అవనిపతయో భవిష్యంతి॥"

తా॥ మహాపద్మనంద ఆతని కుమార్లు వక వంద సం॥రములు రాజలుగా నుందురు.

(5) మౌర్యవంశం 12 మంది రాజులు 316 సం॥రములు

(కలిశకం 1568 - 1884 ; క్రీ॥ పూ॥ 1534 - 1218)

"ద్వాదశైతేమౌర్యాః చంద్రగుప్తాదయోమహీం ॥
శతానిత్రీణి భోక్ష్యన్తి దశాధికసమాఃకలౌ॥"
(కలియుగరాజ వృత్తాంత. 3 భాగ. 2 వ అధ్యాయం.)

డాక్టరు యం. కృష్ణమాచార్యుల His. of Classical Literature. మరియు నడింపల్లి జగన్నాధరావుగారి "మహాభారత యుద్ధకాలము" చూడుడు.

తా॥ చంద్రగుప్తాదులైన యీ పంధ్రొండుగురు మౌర్యరాజులు 316 సం॥రములు రాజ్యము చేయుదురు.

శ్లో॥ "ఇత్యేతేదశదా్వవేచ భోక్ష్యన్తి వసుంధరాం ॥
శతానిత్రీణి వర్షాణితేభ్యఃశుంగాగమిష్యతి।"

తా॥ డాక్టరు యం. కృష్ణమాచార్యులుగారివద్దయుండిన మత్స్య పురాణ ప్రాతప్రతినుండి వారు ప్రాసిన ప్రకారం - "ఈ పంధ్రొండుగురు మౌర్యరాజులు మూడువందల సంవత్సరములు యేలిన పిమ్మట వారినుండి శుంగరాజులకు పోగలదు."

(6) శుంగవంశం 10 మంది రాజులు 300 సంవత్సరములు

(కలిశకం 1884-2184 ; క్రీ॥ పూర్వం 1218-918)

"దశైతే శుంగరాజానో భోక్ష్యన్తీమాం వసుంధరాం।
శతం పూర్ణం శతేద్వావేచతేభ్యః కణ్వాగమిష్యతి"

తా॥ ఈ పదిమంది శుంగరాజులు 300 సం॥రములు యేలినపిమ్మట కణ్వరాజులకుబోవును.

(7) కాణ్వనంశం 4 రాజులు 85 సం॥రములు

(కలిశకం 2184-2269 ; క్రీ॥ పూర్వం 918-833)

"చత్వారఏతే భూపాలాః కణ్వగోత్ర సముద్భవాః।
ధర్మేణ భోక్ష్యంతి మహీంపంచాశీతిస్తువత్సరాన్॥"

తా॥ ఈ నలుగురు కాణ్వగోత్రీకులు 85 సం॥ ధర్మయుక్తముగా రాజ్యము చేయుదురు.

(8) ఆంధ్రశాతవాహనరాజులు 32 గురు రాజులు 506 సం॥రములు

(కలిశకం 2269-2775 ; క్రీ॥ పూర్వం 833-327)

"ఏతే ద్వావాత్రింశాంధ్రాస్తు భోక్ష్యంతి వసుధామిమాం।
శతానిపంచపూర్ణాని తేషాం రాజ్యం భవిష్యతి॥"

తా॥ ఈ 32 గురు ఆంధ్రరాజులు 500 సంవత్సరములు రాజ్యము చేయగలరు. ప్రతిరాజుయొక్క రాజ్యకాలము కలుపుకొనిన 506 సం॥లు పచ్చుచున్నది.

(కలియుగరాజ వృత్తాంతం : శ్రీ కోట వెంకటాచలంగారి "కలి శక విజ్ఞానము ద్వితీయ, తృతీయభాగములు చూడుడు.)

(9) గుప్తరాజులు 8 గురు 245 సంవత్సరములు

(కలిశకం 2775-3020 ; క్రీ॥ పూర్వం 327-82)

"భోక్ష్యన్తి చైవతేపంచచత్వారింశచ్చవైసమాః।
మాగధానాం మహారాజ్యం ఛిన్నం భిన్నంచసర్వశః।
సాకమేతైమహాగుప్త వైశ్యైర్భోక్ష్యతి సంస్థితిః॥"

తా॥ (5 + 7 = 12 శాఖలుగా చీలిపోయిన ఆంధ్రుల) మగధ సామ్రాజ్యము ఛిన్నాభిన్నమై మహాగుప్త రాజులను పొందును. వారు 245 సం॥రములు రాజ్యము చేయుదురు.

వంశం పేరు	రాజుల సంఖ్య	పరిపాలించిన సం॥ భారతయుద్ధము నకు పిమ్మట	కలికి సంవత్సరములు
1. బార్హద్రధవంశం	22	1006	కలిపూ॥ 36 – కలి 970
2. ప్రద్యోతవంశం	5	138	కలి 970 – ,, 1108
3. శిశునాగవంశం	10	360	,, 1108 – ,, 1468
4. నందవంశం	9	100	,, 1468 – ,, 1568
(తండ్రి; కుమారుల్లు 8 గురు)			
5. మౌర్యవంశం	12	316	,, 1568 – ,, 1884
6. శుంగవంశం	10	300	,, 1884 – ,, 2184
7. కాణ్వవంశం	4	85	,, 2184 – ,, 2269
8. ఆంధ్రవంశం	32	506	,, 2269 – ,, 2775
9. మహాగుప్తవంశం	8	245	,, 2775 – ,, 3020
	105	3056 కా॥ పూ॥ 36 కలి 3020 వఱకు	

ఆంధ్రరాజుల మహా సామ్రాజ్యము ఛిన్నాభిన్నమై విభాజ్యమైన పిమ్మట మహాగుప్తరాజులలో మొదటిరాజు చంద్రగుప్తుడు మగధను విడిచి పాటలీపుత్రమున పట్టాభిషిక్తుడై చక్రవర్తి కాలేక అల్పరాజ్యాధిపతి మాత్రముగా నుండెను. ఆతని కుమారుడు సముద్రగుప్తుడు దిగ్విజయమునుచేసి అయోధ్యయందు చక్రవర్తి కా గలిగినాడు. కాని ఆయన జీవితకాలములోనే తిరిగి సామ్రాజ్యము విడి సామంతరాజులు స్వతంత్రులైరి. పిమ్మట రెండవ చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కందగుప్తుడు మొదలుగాగల వారలు నామమాత్రము చక్రవర్తులుగా నుండిరి. వారి రాజ్యపరిపాలన కాలమంతయు శక, హూణాదులతో పోరాడుటతో సరిపోయినది. తుదకు కలి 3020 సంవత్సరములో గుప్త రాజ్యమే అంతరించినది. ఇట్లుండగా అవంతి రాష్ట్రమునకు ముఖ్య

పట్టణమగు ఉజ్జయిని యందుండి రాజ్యముచేయుచు గుప్తరాజులకు శత్రువుగానుండిన శకరాజును కలి 3020 సంవత్సరమున "విక్రమార్కుడు" అనెడి అగ్నివంశపు రాజు యోడించి శకులను దేశము నుండి వెడలనడిచి ఉజ్జయినీయందు కలి 3020 సంవత్సరములో పట్టాభిషిక్తుడయ్యెను. అందు వలన కలి 3020 లగాయతు అగ్నివంశములు నాలుగింటిలో యొకటగు "ప్రమర" వంశమునకు చెందిన ఉజ్జయినీ యందధికారమును వహించిన "శకహంత" యగు విక్రమార్కుని నుండి పిమ్మట కాలమును గుర్తించుదము. విక్రమార్కుని కాలమును గురించు భవిష్య మహాపురాణం. 3-1-7-14 ల॥ 16 శ్లో॥ లలో యిట్లు చెప్పబడినది.

(ఈ విషయము లోగడ పుటలలో యిచ్చియున్నప్పటికిని సందర్భానుసారముగా యిచ్చటగూడ నిచ్చుచుంటిమి.)

శ్లో॥ "పూర్ణేబ్దానాంశతే చ్యవ్యే కలౌ ప్రాప్తే భయంకరే ॥ (3-1-7-14)
శకనాంచవినాశార్థ మార్యధర్మ వివృద్ధయే।
జాతః శివాజ్ఞయా సోఽపి కైలాసాద్గుహ్యకాలయాత్ ॥ (౧౫)
విక్రమాదిత్యనామానం పితాకృత్వాముమోదహా
సబాలోపి మహాప్రాజ్ఞ: పిత్రమాత్రప్రియంకరః ॥ (౧౬)

తా॥ కలిలో మూడువేల సంవత్సరములు నిండిన పిమ్మట ((క్రీ॥ పూ 101 సం॥) శకులను నాశనముచేసి ఆర్యధర్మమును వృద్ధి పొందించుటకు శివుని ఆజ్ఞ వలన గుహ్యకాలయమునుండి యొక పురుషుడు ప్రమరవంశములో గంధర్వసేనమహారాజుకు కుమారుడుగ యుదయించెను ఆ పిల్లవానికి "విక్రమాదిత్య" యను నామమునుంచి తండ్రి సంతోషించెను. అతడు మహాప్రాజ్ఞుడును పిత్రమాత్రప్రియంకరుడనైయుండెను.

"విక్రమాదిత్య"డని తండ్రివలన జననకాలమున పెట్టబడిన పేరే గాని అతని కది బిరుదుకాదు. ఈ విక్రమార్కుడు కలి 3020 (క్రీ॥ పూ॥ 81) సంవత్సరమున ఉజ్జయినీలో రాజయ్యెను. గనుక అతనినుండి పిమ్మట భాగల కాలమును గుర్తించుదుము.

(10) ప్రమరవంశం.

కలిశకం 3020—4395 క్రీ॥ పూ॥ 82 - క్రీ॥ శ॥ 1193

కలి 3020 లగాయతు యీ వంశములో విక్రమార్క మహా రాజు లగాయతు రాజ్యముచేసిన రాజులు 24 గురు 1275 సంవత్సరములు.

(11) మహమ్మదీయులు, మహారాష్ట్రులు, బ్రిటిషు మొదలగు వారలు 753 సంవత్సరములు.

కలిశకం 4395-5048- క్రీ॥ శ॥ 1194-1947

1947 సం॥ ఆగష్టు 15 తేదీ, కలిశకం 5048 సం॥

శాలివాహనశకం 1869 సం॥

సర్వజిత్ నామ సం॥ అధికశ్రావణ బ॥ 0 శుక్రవారం. —భారత దేశ స్వాతంత్ర్యావతరణము.

కలి ప్రవేశకాలమునుండి "కలిశకము" ప్రారంభింపబడి లెక్క పెట్టబడుచు నేటివఱకు ప్రతి సంవత్సరమున పంచాంగములలో మొక్కొక సంవత్సరమును కలుపుకొనుచు లెక్క చూపుచుండుటను మనము చూచు చుంటిమి కలిశకము ప్రారంభించి యిప్పటికి 5050 సంవత్సరము లైనది. క్రీస్తుశకం ప్రకారం క్రీస్తుకు పూర్వం 3102 సంవత్సరమునుండి ప్రారంభించి నేటివరకు వరుసను లెక్కింపబడుచున్నది.

క్రీస్తుకు పూర్వం జరిగిన సంవత్సరములు	3101
దరిమిలా క్రీ॥ శకముకిటీవల జరిగిన సంవత్సరములు	1949
వెరసి—	5050 సం॥ర

ములు జరిగినవి. కలి ప్రవేశకాలము క్రీ॥ పూ॥ 3102 సం॥ ది 20 ఫిబ్ర వరి రాత్రి 2-27-30 నిమిషములకు అయియున్నది. కనుక ఈ కాల ములో సప్తర్షి చలనమును రాజవంశావళికాలములో కలిపి పురాణము లలో చెప్పబడినటుల కాలమును గుర్తించుదము.

కలియుగ రాజవంశావళీ కాలము:

సప్తర్షిమండలచలనమును ననుసరించి.

సప్తర్షిచలనము

భారతయుద్ధమైన సంవత్సరమునకే "పరిక్షిత్తు" జననము. యుధిష్ఠిరశక ప్రారంభము. ఆ కాలమున "సప్తర్షిమండలం" "మఖా" నక్షత్రమందుండియున్నది. ఒక్కొక నక్షత్రములో సప్తర్షిమండలం నూరు సంవత్సరముల కాలము గడుపుచు నక్షత్ర చక్రమునంతను 2700 సంవత్సరలలో చుట్టుచుండునని పురాణము చెప్పుచు అది భారత యుద్ధకాలము లేక పరిక్షిత్తు జననకాలమున లేక యుధిష్ఠిరశక ప్రారంభకాలమున "మఖ" యందుండి యున్నటుల చెప్పుచున్నది.

శ్లో॥ "సప్తర్షయో మఘాసుయుక్తాః కాలే పారిక్షితే శతం
ఆబ్రాహ్మం తే సచతుర్వింశే భవిష్యంతి మతేమమ॥"
(వాయు. 99 అధ్యా 423 శ్లోకం)

తా॥ పరీక్షితుని కాలమున "సప్తర్షులు" మఖానక్షత్రమందు శతసంవత్సరములుండిరి. ఆంధ్రరాజ వంశమువచ్చు నాటికి వారు యిరువదినాలుగవ శతమునకు రాగలరు. అని పురాణము చెప్పుచున్నది.

కలిలో 26 సంవత్సరములు జరిగిన పిదప సప్తర్షి మండలం "మఖా నక్షత్రమును దాటి తరువాతగల నక్షత్రములోనికి పోయివున్నది. అనగా మఖ నుండి పూర్వ ఫల్గుణినక్షత్రము (పుబ్బ) నకు బోవును. (సప్తర్షి మండలం వెనుకకు నడచునని (Retrograde motion) కలియుగ రాజవృత్తాంతము చెప్పుచున్నది. అట్లు వెనుకకునడచిన "మఖ" నుండి "ఆశ్లేష" కు జనును. ఎటుతిరుగునన్నెడివాదమునుగాని యిప్పుడెచ్చట నున్నదను విషయముగాని యీ సంబంధమున పరిష్కరించ నవలంబింపక యే గ్రంథమే విధమున జెప్పినదో అదేప్రకారము మనము లెక్కవేసి కాలగణనము చేసికొనుట సమంజసము. ప్రతినక్షత్రమునను సప్తర్షులు శతసంవత్సరములుందురనెడి వాదముభయవాదులంగీకరించినదై యున్నది. పరీ

క్రీత్తు కాలమున "మఖ" యందుండినటుల ఉభయవాదులు అంగీకరించుచున్నారు. మన మెవరివాదము ప్రకారము లెఖ్ఖ వేసినను కాలగణనములో తేడా రాజాలదు. ఇందు మనకు కాలము ముఖ్యముగాని సప్తర్షుల గమనరీతికాదు. దానికి ప్రత్యేక విచారణ అవసరము. (ఆ విచారణ యీ గ్రంథకర్తగారిచే వ్రాయబడిన "కలిశక విజ్ఞానము ప్రథమభాగం" 45_47 పుటలలో పర్యవసానము తేల్చబడి యున్నది. దాని నచ్చట చూచుకొనునది!!).

సప్తర్షి మండలం కలిపూర్వం 7వ సంవత్సరమున "మఖ" లో ప్రవేశించినది. కలి పూర్వం 36 సం॥ రమున భారతియుద్ధము, యుధిష్ఠిర శకప్రారంభము, పరీక్షిన్మహారాజు జననము జరిగియున్నవి. కలిప్రవేశమునకు సప్తర్షి మండలం "మఖాశతము" లో 75 సం॥ గడపియున్నది. శేషం 25 సం॥రములు కలి 25 సం"రమునకు పూర్తిచేసి కలి 26 సం॥ ప్రారంభమున మఖా నక్షత్రమును విడిచి తరువాత గల నక్షత్రములో ప్రవేశించినది. కలి 26 సం॥ర ప్రారంభమున సప్తర్షి శకము లేక లోక కాలము లేక లౌకికాబ్దము లేక యుధిష్ఠిర కాలమనెడి పేరుతో యొక శకము స్థాపింపబడినది. ఈ శకమును గురించి యీ గ్రంథం లోగడపుట లలో వివరింపబడినది.

పురాణములన్నియును, బృహత్సంహితయనెడి జ్యోతిషగ్రంథ మున్నూ, కలియుగరాజ వృత్తాంతమనెడి గ్రంథమున్నూ యుధిష్ఠిర రాజ్యకాలమున లేక పరీక్షిత్తు కాలమున సప్తర్షిమండలం "మఖ"లో నున్నటుల చెప్పుచున్నవి.

1. మఖాశతములో పరీక్షిన్మహారాజు జననము.

2. మఖనుండి సవ్యమైన నడకతో సప్తర్షి మండలం 24 న నక్షత్ర మైన ఆరుద్రశతమునకు వచ్చినపుడు మగధయందు "ఆంధ్ర సామ్రాజ్యస్థాప నము. "రాజు శ్రీముఖుడు. యు శ. 2205 సం॥" (క్రీ॥ పూ॥ 813 సం॥)

3. ఇరువది నాలుగవ ఆంధ్రరాజు "శివశాతకర్ణి" కాలము యు. శ. 2677_2705. సప్తర్షులు యుధిష్ఠిరశక ప్రారంభములో (ఇదే

పరీక్షితుని జననకాలము)మఖయందుండి 2700 సంగరములలో 27 నక్షత్ర ములుగల నక్షత్రమండలమును చుట్టి తిరిగిమఖలోనికి వచ్చియుండిరి. (కలిశక విజ్ఞానం "కలిరాజ వంశావళి" అను గ్రంధమును చూడుడు) ఆంధ్రవంశపు రాజులు 32 మంది యు. శ. 28'1 క్రీ॥ పూ॥ 327 సం॥ వఱకు పరిపాలించియుండిరి. పిమ్మట మహాగుప్తవంశపు రాజులు రాజ్యమునకు వచ్చిరి.

ఈ విషయమునే "కలియుగరాజ వృత్తాంతము" యిట్లు వివరించుచున్నది. సప్తర్షిమండలం అపసవ్యముగా తిరుగుచుండునని "కలియుగరాజ వృత్తాంత" గ్రంధకారునిమతము. దానిననుసరించి లెక్కి చూచునప్పుడు ఆ గ్రంధకారుని మతము ననుసరించి మనము కాలమును లెక్కించుట సమంజసము. అపసవ్యనడక ప్రకారము సప్తర్షిమండలం "మఖానక్షత్రము" నుండి "ఆశ్లేషానక్షత్రము"నకు వచ్చును. ఆ విషయము కలియుగరాజ వృత్తాంతమున యిట్లు చెప్పబడినది.

శ్లో॥ "యదాయుధిష్ఠిరోరాజా శక్రప్రస్థేప్రతిష్ఠితః
తదాసప్తర్షయఃప్రాపుర్మఘాసు పితృహితేరతాః॥

శ్లో॥ "పంచసప్తతివర్షాణి ప్రాక్కలైఃసప్తతేద్విజాః
మఘాస్వాసన్ మహారాజే శాసత్యుర్వీం యుధిష్ఠిరే॥

శ్లో॥ "పంచవింశతివర్షేషుగతే వ్యధ కలౌ యుగే
సమాశ్రయన్త్యా శ్లేషాం మునయస్తే శతం సమాఃః॥

తా॥ శక్రప్రస్థమున యుధిష్ఠిరుడు పట్టాభిషిక్తుడైనపుడు సప్తర్షులు పితృహితమగు మఘానక్షత్రమును ప్రాపుచేసుకొని సంచరించుచుండిరి. కలి పూర్వము 75 సంవత్సరములక్రితము సప్తర్షులు "మఖానక్షత్రము" న ప్రవేశించిరి. సప్తర్షులు మఖానక్షత్రమందుండిన కాలమున యుధిష్ఠిరుడు రాజ్యమును పాలించెను.

కలియుగము లో 25 సంగరములు గడచిన పిదప (26 సంగరమున) సప్తర్షులు "ఆశ్లేషానక్షత్రము"ను చేరి నూరు సంగరములుండును అని చెప్పబడినది.

కలిప్రవేశము క్రీ॥ పూ॥ 3102 సం॥ ఫిబ్రవరి 20 వ తేదీయై యున్నది. కలిపూర్వం 75 అనగా క్రీ॥ పూ॥ 3177 సం॥రములో సప్తర్షి మండలం మఘానక్షత్రములో ప్రవేశించియున్నది కలిపూర్వం 36 సం॥ రము అనగా క్రీ॥ పూ॥ 3138 సం॥రములో భారతయుద్ధము జరిగినది. (అనగా 3177 - 3138 = 39) సప్తర్షి మండలం మఘయందు ప్రవేశించిన 39 సం॥రములకు భారతయుద్ధము జరిగియున్నది. యుద్ధములో జయించి యుధిష్ఠిరుడు పట్టాభిషిక్తుడైనాడు. యుద్ధమునకు పూర్వము గర్భవతిగా నుండిన (అర్జునుని కుమారుడు అభిమన్యుని భార్యా) ఉత్తరాదేవికి "పరీక్షిత్తు" ఆ సం॥రమునసే అనగా క్రీ॥ పూ॥ 3138 సం॥రమున జన్మించెను. క్రీ॥ పూ॥ 3177 సం॥రమున మఘానక్షత్రమందు ప్రవేశించిన సప్తర్షిమండలం మఘానక్షత్రమందు నూరు సంవత్సరములుండి అపసవ్య నడకను "ఆశ్లేషానక్షత్రము"న కలి 25 సం॥రము అనంతరము 26 సం॥ర మున అనగా (3101 - 25 =) క్రీ॥ పూ॥ 3076 సం॥రమున ప్రవేశించి నట్లు పురాణము చెప్పుచున్నది. కనుక సప్తర్షిమండలం అపసవ్య నడ కను వెనుకకు తిరుగుచున్నటులనే యెంచి యీకలియుగరాజ వృత్తాంత కారుని మతప్రకారమే మనము సప్తర్షులగమనమును లెక్కించి రాజ వంశావళి కాలమును సరిచూచుకొందము.

శ్లో॥ "సప్తర్షయోమఘాయుక్తాః కాలే యూధిష్ఠిరేశతం।
శ్రవణేతే భవిష్యన్తి కాలే నందస్యభూపతేః॥

శ్లో॥ "చతుర్వింశేధనక్షత్రే భవిష్యంతి శతం సమాః।
ఆంధ్రరాజ్యారంభ కాలాదారభ్యతే సురర్షయః॥

శ్లో॥ "మహాపద్మాభిషేకాత్తు యావజ్జన్మ పరీక్షితః।
ఏకమేవ సహస్రంతు జ్ఞేయం పంచశతోత్తరం॥

శ్లో॥ "ఆంధ్రరాజ్యోపక్రమాత్తు యావన్నందాభిషేచనం।
అంతరం తచ్ఛతాన్యష్టౌ ప్రమాణజ్ఞైః సమాఃస్మృతాః॥

శ్లో॥ "యదా పునర్వసుం యాస్యంత్యేతే సప్తర్షయః పునః।
తదాశ్లీ గుప్తవంశానాం రాష్ట్రం త్వన్యం గమిష్యతి॥

శ్లో॥ "పూర్వాభాద్రాం యదా తేతు ప్రవేక్ష్యంతి పునర్ద్విజాః ॥
గుప్తే భ్యో మాగధం రాజ్యం తదాపాలా గమిష్యతి ॥"
(కలియుగరాజ వృత్తాంతం. 2 భా. 3 అధ్యా.)

తా॥ యుధిష్ఠిరుని కాలములో సప్తర్షులు మఖయందు నూరు సంవత్సరములుండిరి. మహాపద్మనందుని కాలమున అది శ్రవణ నక్షత్ర శతమునందుండినది. ఆంధ్రుల పరిపాలన (మగధయందు) సాగించు నాటికి సప్తర్షి మండలం మఖనుండి యిరువదినాలుగవ నక్షత్రమందుండ గలదు. పరీక్షితుని జననము లగాయతు మహాపద్మనందుని పట్టాభిషేకము వఱకు 1500 సం॥రములు. నందాభిషేకము నుండి ఆంధ్రరాజ్య ప్రారంభముకు 800 సం॥రములు సప్తర్షి మండలము (రెండవ ఆవర్తిలో) పునర్వసు నక్షత్రమును చేరునాటికి గుప్తరాజ్యము క్షీణదశకు రాగలదు. అది పూర్వాభాద్రానక్షత్రమును చేరునప్పటికి గుప్తులదైన మగధ రాజ్యము "పాలరాజుల" ను చేరును, అని చెప్పబడినది.

(కలియుగ రాజువృత్తాంతం 2 భాగం 3 అధ్యా)

ఈ పైవాక్యములు "సప్తర్షి మండలం వెనుకకు తిరుగునని నిర్ణయించుకుని చెప్పబడినవి. మనకిప్పుడు కావలసినది సప్తర్షిమండల చలన మేపైపుగా నుండునని కాదు. భారతయుద్ధమునకు పిమ్మట ఆంధ్రుల సామ్రాజ్యాంతమునకెంత కాలముగడచెనని విచారించుచుంటిమి. ఈకాల నిర్ణయమును గురించి పురాణములు ప్రతిరాజును, ఆతడు పరిపాలించిన సంవత్సరములనుచెప్పి, పిమ్మట ఆవంశము మొత్త మెంతకాలము పరిపాలించినది విపరించి అంతటితో తృప్తినొందక కాలక్రమమున పాశ్రవచనములలోను, వ్రాతప్రతి వ్రాయునపుడు విద్వాంసులు కాని వ్రాయసకాని లోపములచేతను, వ్రాత ప్రతులచొప్పొత్తించునపుడు దొర్లెడి దోషముల వలనను, గ్రంథమును సవరించి పరిష్కరించెడి పండితుల భావముల ననుసరించి సవరణలు జరుగుచుండుటవలనను గలిగెడి లోటు పాట్లను గుర్తించి రాజవంశావళి కాలములను సరిచేసుకొనుట కనుకూలముగా నుండులాగున యెట్టిస్థితిగతులలోను పొరబాటభిప్రాయములు కెడమీయనట్టియు, ప్రకృతి సిద్ధముగానుండునట్టియు నొకలెక్కి

కూడను పురాణములలో నీయబడినది. దీనిని లోగడ చరిత్రకారులందరు యుపేక్షించి యుండిరి. అదియే సప్తర్షి మండలచలనము. దీర్ఘకాల లెఖ్ఖలను సరిచూచుకొనుట కీ సప్తర్షి మండల చలనమును రాజవంశావళీ కాలముతో వరుసను గుర్తించుచు పురాణము పై వాక్యములను చెప్పి యున్నది. గనుక దాని ననుసరించి మనము భారత యుద్ధకాలమునుండి వరుసను రాజువంశావళుల కాలమును గు రించుదము.

సప్తర్షి మండలం "మఖ" లో ప్రవేశం	కలిపూర్వం 75	క్రీ॥పూ॥ 3177
భారతయుద్ధము జరిగినకాలము	,, 36	,, 3138
(సప్తర్షులు మఖలో 39 సం॥ జరిగిన పిమ్మట భారతయుద్ధం పరీక్షిత్తు జననం.)		
సప్తర్షి మండలం (అపసవ్య నడకతో ఆశ్లేషయందు ప్రవేశము)	కలిశం 26	,, 3076
సప్తర్షి మండలం భారతయుద్ధమునకు పిమ్మట "మఖ"లో గడిపిన సం॥లు కలిపూ॥ 36 + కలిలో 25 = 61 సం॥	కలిపూ॥ 36 లు॥ / కలిశకం 25 వ॥	,, 3137 లు॥ / 3076

భారతయుద్ధమునకు పిమ్మట – అపసవ్యనడకలో సప్తర్షి మండల చలనమును గుర్తింపు.

వరుస సంఖ్య	నక్షత్రం పేరు	గడిపిన కాలం	కలిశక సం॥రములు లగాయతు, వరకు కలి పూర్వం	క్రీ॥శక సం॥రములు లగాయతు, వరకు క్రీ॥ పూర్వం
(1)	మఖలో	61	26-కలి25	3137-3076
(2)	ఆశ్లేష	100	26- 126	3076-2976
(3)	పుష్యమి	100	126- 226	2976-2876
(4)	పునర్వసు	100	226- 326	2876-2776
(5)	ఆరుద్ర	100	326- 426	2776-2676
(6)	మృగశీర్ష	100	426- 526	2676-2576
(7)	రోహిణి	100	526- 626	2576-2476

బాటోవరు			
(8) కృత్తిక	100	626- 726	2476-2376
(9) భరణి	100	726- 826	2376-2276
(10) అశ్వని	100	826- 926	2276-2176
(11) రేవతి	100	926-1026	2176-2076
(12) ఉత్తరాభాద్రా	100	1026-1126	2076-1976
(13) పూర్వాభాద్రా	100	1126-1226	1976-1876
(14) శతభిషం	100	1226-1326	1876-1776
(15) ధనిష్ఠ	100	1326-1426	1776-1676
(16) శ్రవణంలో	42	1468-1568	1634-1534
ప్రవేశించిన 42సం॥		(నందవంశకాలం)	(నందవంశకాలం)

తరువాత మహాపద్మనంద

కాలము $\frac{1503}{1504}$ భారతయుద్ధమునకు పిమ్మట 1503 సం॥ములు జరిగిన పిమ్మట 1504 సం॥రములో మహాపద్మనంద పట్టాభిషిక్తుడై నూరు సం॥ములు భారతయుద్ధమునకు పిమ్మట 1504-1604 వరకు ఆతనివంశము "నందవంశ" మను పేర రాజ్యము చేసియుండిరి. (కలిశక విజ్ఞానము ద్వితీయభాగము "కలిరాజ వంశావళి" చూడుడు.)

పై కలియుగరాజ వృత్తాంతములో చెప్పబడిన

"శ్రవణేతే భవిష్యంతి కాలే నందస్య భూపతేః"

"మహాపద్మనందుని కాలములో సప్తర్షి మండలం శ్రవణములో నుండును" అను వాక్యము ప్రకారం సరిపోవుచున్నది.

పరీక్షితుని జననము లగాయతు మహాపద్మనందుని పట్టాభిషేక కాలముకు 1500 సం॥రములని చెప్పబడినవాక్యమున్నూ సరిపోవుచున్నది.

భారతయుద్ధము లగాయతు 24 నక్షత్రశతములో ఆంధ్రరాజ్యారంభకాలమని పై శ్లోకములలో చెప్పబడినది. దానిని సరిచూచుచుంటిమి.

భారతయుద్ధములగాయతు ధనిష్ఠ ఆఖరుకు 1461 సంవత్సరములు లెక్కకువచ్చియున్నది.

వరుస సం.	నక్షత్రం పేరు	గడిచిన కాలం	కలిశక సం॥రం లగాయతు వరకు	క్రీ॥శక సం॥లు లగాయతు వరకు. క్రీ॥ పూర్వం
	ధనిష్ఠ ఆఖరుకు	1461	1426 వరకు	1676 వరకు
(16)	శ్రవణం	100	1426-1526	1676-1576
(17)	ఉత్తరాషాఢ	100	1526-1626	1576-1476
(18)	పూర్వాషాఢ	100	1626-1726	1476-1376
(19)	మూల	100	1726-1826	1376-1276
(20)	జ్యేష్ఠ	100	1826-1926	1276-1176
(21)	అనూరాధ	100	1926-2026	1176-1076
(22)	విశాఖ	100	2026-2126	1076- 976
(23)	స్వాతి	100	2126-2226	976- 876
(24)	చిత్రలో	44	2269 ఆంధ్ర	833 ఆంధ్ర
	44 సం॥లో ఆంధ్ర సామ్రాజ్యప్రారంభం	2305	సామ్రాజ్య స్థాపనము భారతయుద్ధమునకు పిమ్మట	సామ్రాజ్యస్థాపనము 2305 వ, సం॥ర

ములో సప్తర్షిమండలం మఖ నుండి అపసవ్యనడకను 24 నక్షత్రమైన "చిత్రానక్షత్ర" శతమునకు వచ్చియుండగా ఆంధ్రసామ్రాజ్యము మగధ యందు స్థాపింపబడినది.

(ఈ గ్రంథకర్తగారిచే రచింపబడిన "కలిశకవిజ్ఞానం. ద్వితీయ భాగము కలిరాజవంశావళి" గ్రంథమును చూడుడు.)

మహాభారతయుద్ధ సంవత్సరం లేక పరిక్షిజ్జనన సంవత్సరం నుండి మహాపద్మనందుని పట్టాభిషేకము వరకు 1504 సంవత్సరములు. అంతటి నుండి ఆంధ్రరాజ్యస్థాపనవరకు 800 సంవత్సరములు. వెరశి 2305 సం॥ర ములు జరిగినవి. సప్తర్షి చలనము ననుసరించిన యీ లెక్క సరిగా సరిపోవుచున్నది.

సప్తర్షులు పునర్వసు నక్షత్రమునకు వచ్చునప్పటికి మహాగుప్తుల రాజ్యము క్షీణించిపోవును. అని చెప్పబడిన వాక్యమును సరిచూచుదము. మఖనుండి 23 వ నక్షత్రం స్వాతి ఆఖరుకు మొత్తం సం॥రములు 2261.

(క్రొత్తవరు	2261		
(24) చిత్ర	100	2226-2326	876-776
(25) హస్త	100	2326-2426	776-676
(26) ఉత్తర	100	2426-2526	676-576
(27) పూర్వఫల్గుణి	100	2526-2626	576-476
(28) మఖలో	39	2626 + 39	476- 39
(రెండవచుట్టులో		=2665	=437

(ప్రారంభం) 2700 సప్తర్షి మండలం భారతయుద్ధము లగాయతు అనగా మఖాశతములో 40 సంవత్సరము లగాయతు ఒకచుట్టు పూర్తి చేసుకొని తిరిగి మఖలోనికి వచ్చి 39 సంవత్సరములు తిరిగిన 2700 సం॥ రములు పట్టును. ఆప్రకారము కలి 2665 సం రమునాటికి కలిపూర్వము అనగా భారతయుద్ధము కలి ప్రారంభంవరకు మఖలో గడిపిన 36 సం॥ర ములు కలుపగా 2700 సం॥రములుగల యొకచుట్టు పూర్తిచేసికొని తిరిగి మఘాశతము 40 సం॥రమున రెండవచుట్టు తిరుగ ప్రారంభించును. కలిశకం 2665 సం॥రమునకు యొకచుట్టు పూర్తియగునాటికి యిరువది నాలుగవ ఆంధ్రరాజు "శివశాతకర్ణి" కలి 2641 లగాయతు 2669 వరకు రాజ్యము చేయుచుండినందున ఆతని కాలములో రెండవచుట్టు మఖలో ప్రారంభమవునని చెప్పబడిన పురాణవాక్యము అక్షరాల సరిపోవుచున్నది.

"సప్తర్షయోఃమఘాయుక్తాఃకాలే పరిక్షితేశతం।
ఆంధ్రాంశే సచతుర్వింశే భవిష్యంతి మతేమమ॥"

అని చెప్పబడిన వాయు పురాణము. 99 అధ్యా 423 శ్లోక వాక్యమునకునూ అక్షరాల సరిపోవుచున్నది. అటు పిమ్మట 25 లగాయతు 32 వఱకుగల ఆంధ్రరాజులు 110 సం॥రములు రాజ్యముచేసి యుండిరి. కలి. 2665 + 110 = కలి. 2775 (క్రీ॥ పూ 327) వఱకు ఆంధ్రరాజ్య ముండియున్నది. కలి 2775 (క్రీ॥ పూ॥327 సం॥)లో మహా గుప్తులు రాజులైరి. ఆంధ్రరాజులు ఐకమత్యమును గోల్పోయి సామ్రా

జ్యమును ముక్కలు ముక్కలుగాచేసి విభాగించుకొని యెవరికివారు స్వతంత్రులైరి. మహాగుప్తరాజులు మగధను విడిచి పాటలీపుత్రమున గుప్త చంద్రగుప్తుడును పిమ్మట ఆతని కుమారుడు సముద్రగుప్తుడు అయోధ్యయందును పట్టాభిషిక్తులై అచ్చటనుండి రాజ్యమును పరిపాలించి యుండిరి. ఇకను మనము సప్తర్షిమండల గమనము ననుసరించుదము.

బాటోవరు	2665	కలి సం॥	క్రీ॥ పూ॥ సం॥రలు
(28) రెండవ చుట్టు మఖలో 40 సం లగాయితు ఆఖరుకు	61	2665-2726	437-376
(29) ఆశ్లేష	100	2726-2826	376-276
(30) పుష్యమి	100	2826-2926	276-176
(31) పునర్వసు	100	2926-3026	176- 76

(క్రీస్తుపూర్వం 82 లో గుప్తరాజ్య మంతరించినది.)

సప్తర్షిమండలం తిరిగి (రెండవచుట్టులో) "పునర్వసు" నక్షత్రము నకు వచ్చినపుడు మహాగుప్తరాజ్యము అన్యాక్రాంతమగునని చెప్పబడిన

"యదా పునర్వసుం యాస్యంత్యేతే సప్తర్షయోఽ పునః।
తదాఽఽశీ గుప్తవంశానాం రాష్ట్రం త్వన్యం గమిష్యతి॥"

అనెడి పురాణవాక్యము సరిగా సరిపోవుచున్నది.

మహాగుప్తరాజ్యము కలి 3020 సంరము క్రీ॥ పూ॥ 82 సంర ములో అంతరించినది. ఆ కాలమున సప్తర్షులు పునర్వసు నక్షత్రమం దుండిరి. (ఈ గ్రంథకర్తగారి కలిశక విజ్ఞానం ద్వితీయ తృతీయభాగము లలో ఆంధ్ర, గుప్తవంశముల చరిత్రలు చూడుడు)

సప్తర్షిమండలం భారతయుద్ధము లగాయితు తిరిగిన రెండవ చుట్టులో పూర్వాభాద్రా నక్షత్రమునకు వచ్చినపుడు పిమ్మట రాబడిన గుప్తులయొక్క మగధరాజ్యము పాలరాజులను పొందును అని చెప్ప బడిన వాక్యమును సరిచూచుకొందము.

				క్రీ॥పూ॥	క్రీ॥శ॥
(32) ఆరుద్ర	100	3026-3126			76- 24
(33) మృగశీర్ష	100	3126-3226	క్రీ. శ.		24-124
(34) రోహిణి	100	3226-3326	,,		124-224
(35) కృత్తిక	100	3326-3426	,,		224-324
(36) భరణి	100	3426-3526	,,		324-424
(37) అశ్వని	100	3526-3626	,,		424-524
(38) రేవతి	100	3626-3726	,,		524-624
(39) ఉత్తరాభాద్ర	100	3726-3826	,,		624-724
(40) పూర్వాభాద్ర	100	3826-3926	,,		724 824

భుక్తి 39 సం॥ 3826 + 39 + కలి పూర్వం 36 = 3901 సం॥;

క్రీ. శ. 7 4 + 39 + 36 = 799 + 3102 = 3901 సం॥రములు.

సప్తర్షుల రెండవచుట్టులో 28 నక్షత్రం మఖలో శేషం 61 సం॥రములు. ఆశ్లేష ప్రారంభించి ఉత్తరాభాద్ర ఆఖరువరకు 11 నక్షత్రములకు 1100 సం॥రములు. పూర్వాభాద్రలో 39 సంవత్సరములు. (61 + 1100 + 39 =) వెరశి 1200 సం॥రములు. మొదటిచుట్టు కలి 2665 లో పూర్తిచేసి రెండవచుట్టులో పూర్వాభాద్ర 39 సం॥రములకు 1200 సం॥రములు జరిగినది. (కలి 2665 + 1200) = కలి 3865 కు కలి పూర్వం భారతయుద్ధకాలముకు గల కాలము 36 సం॥రములు కలుపగా (3865 + 36 =) కలి 3901 సం॥రములు వచ్చును. భారతయుద్ధమునుండి 3901 సంవత్సరముల రాజవంశావళి మనకు సిద్ధమగుటయేగాక రాజవంశావళులకాలము వరుస క్రమముగా సిద్ధమగుచున్నది. భారతయుద్ధమునుండి క్రీస్తుశక ప్రారంభముకు 3138 సం॥రములు మినహాయించగా క్రీ॥ శ॥ 763 సం॥రము వచ్చును. అప్పటికి గుప్తరాజుల మగధ రాజ్యము వంగదేశ "పాలరాజు"లకు చేరునని పురాణము వివరించుచున్నది. వంగదేశమున "మొదటి గోపాల" అను పాలరాజు కలి 3864 - 3909 సం॥రములలో (క్రీ॥ శ॥ 763 - 807) బంగాళాదేశమును పాలించుచున్నట్లు చరిత్రకారులు వ్రాసినదానికిది సరిగా సరిపోవుచున్నది.

క్రీ॥ శ॥ 762 లగాయతు 807 సం॥రములలో ఉజ్జయినీయందు భోజరాజుకు పిమ్మట వచ్చిన ఏడుగురిలో రెండవరాజు చివరకాలము క్రీ॥శ॥ 783 లగాయతు 763 వరకుగల కాలమున క్రీ॥శ॥ 763 సం॥రమున నె మగధరాజ్యమును పాలరాజులు జయించిరి. భోజరాజుకు పిమ్మట రాబడిన ఏడుగురు రాజులలో ఆఖరురాజు "వీరసింహుడు" క్రీ॥ శ॥ 933–993 వఱకునూ్నా, పదవరాజు "గంగసింహుడు" క్రీ॥ శ॥ 1113–1193 వఱకును రాజ్యముచేసి మ్లేచ్ఛులతో జరిగిన "కురుక్షేత్ర" యుద్ధమున పృథ్వీరాజాదులతో సహా వీరమరణము నొందెను. (ఈ గ్రంథకర్తగారి "అగ్నివంశపు రాజులు" అను గ్రంథమును చూడుడు.) అటు పిమ్మట మహమ్మదీయులు, మహారాష్ట్రులు, బ్రిటిషువారు మొదలైనరాజ్యములు 1193 లగాయతు 1947 ఆగష్టు 15 తేదీవరకు జరిగియున్నవి. 1947 సం॥ర ఆగష్టునెల 15 తేదీనుండి స్వతంత్ర భారత మవతరించినది.

ప్రసిద్ధ చారిత్రక కాలములు

కలిశక ప్రారంభం: క్రీ॥పూ॥3102 ఫిబ్రవరి 20 తేదీ 2–27'–30" సెకండ్ల కాలమున

	కలిశకం	క్రీ॥ పూ॥
1. భారతయుద్ధము కలిపూర్వం	36	3138
2 యుధిష్ఠిర పట్టాభిషేకం	36	3138
3. పరీక్షిత్తు జననం	36	3138
4. మగధలో సోమాధిపట్టాభిషేకం [బార్హద్రధవంశం]	36	3138
5. బృహద్బలుని పట్టాభిషేకం [అయోధ్యరాజు భారతయుద్ధమునకు పిమ్మట]	36	3138
6. శ్రీకృష్ణ నిర్యాణం		3102
కలిశకప్రారంభం		3102
7. కలిశకం	1	3101

	శకము	క్రీ॥ పూ॥
8. పరీక్షిత్తు పట్టాభిషేకం	1	3101
9. జయాభ్యుదయ యుధిష్ఠిరశకం ["జయ యను] పేరున భారతగ్రంథరచన ప్రారంభింపబడిన సం"రం	1	3101
10. యుధిష్ఠిరకాలము లేక లోకకాలము లేక సప్తర్షిశకము లేక లౌకికాబ్దప్రారంభం	26	3076
11. పరీక్షిత్తు మరణం; జనమేజయ పట్టాభిషేకం	60	3042
12. జనమేజయ దానశాసనపత్రం [ఇతని రాజ్యకాలం 19 సంవత్సరములో] [ఇండియన్ ఆంటిక్వెటి... 331-334చూడుము]	89	3013
13. ఆర్యభట్టు కాలము [జ్యోతిశ్శాస్త్రవేత్త]	360	2743

14. గొప్ప వ్యాకరణవేత్తలైన పాణిని, ఉపకర్షణ, కాత్యాయనులున్నూ, సూత్రకర్తలైన బోధాయన, ఆపస్తంబ, హిరణ్యకేశులున్నూ, గొప్ప నైఘంటికుడైన వ్యాది మొదలగు వారు కలి నాలుగవ శతాబ్దము లోపున నున్నట్లు కనుపించుచున్నది. ఇంకను పరిశోధనలు జరిపి సరియైన కాలనిర్ణయము చేయవలసియున్నది. కలి ప్రా॥ 31 లో॥ నాల్గు శ॥ 28 శ॥ ల్లోగలదు. ల్లోగలదు.

15. మగధరాజులలో బార్హద్రథ వంశమంతరించుట, ప్రద్యోతవంశము రాజ్యమునకు వచ్చుట— 970 2132

16. ప్రద్యోతవంశ మంతరించుట; శిశునాగవంశము రాజ్యమునకు వచ్చుట— 1108 1994

ఈ వంశములో బుద్ధునితో సమకాలిక రాజులు – 1. క్షేమజిత్తు, 2. బింబిసార. 3. అజాతశత్రు. 1210; 1250; 1238. 1891; 1852; 1814

	కలి	క్రీ॥ పూ॥
17. బుద్ధజననము. [క్షేమజిత్తు రాజ్య కాలములో]	1215	1887
బుద్ధుని సన్యాసము - [బింబిసారుని రాజ్య కాలములో]	1244	1858
బుద్ధ నిర్వాణము - [అజాతశత్రుని రాజ్య కాలములో]	1295	1807
18. శిశునాగవంశ మంతరించుట - నంద వంశము రాజ్యమునకు వచ్చుట— [రాజు మహాపద్మనంద]	1463	1634
19. నందవంశాంతము; మౌర్య వంశ ప్రారంభం. [చంద్రగుప్త మౌర్య]	1568	1534
బిందుసార	1602	1500
అశోకపట్టాభిషేకం	1630	1472
20. మౌర్యవంశాంతం; శుంగవంశ ప్రారంభము. [పుష్యమిత్రశుంగుడు]	1884	1218
21 పతంజలికాలము	1884	1218
22. శుంగవంశాంతః కాణ్వవంశారంభం- [వసుదేవకణ్వ]	2184	918
23. కాణ్వవంశాంతం; ఆంధ్రవంశం [శ్రీముఖ]	2269	833
24. మాలవగణశకము	2377	725
25. సైరసుశకము (ఉత్తర హిందూస్థాన మున వాడబడినది]	2552	550
26. శ్రీశంకరుల జననం	2593	509
[సిద్ధినిబొందుట]	2625	477

	కలిశకం	క్రీ॥ పూ॥
27. శ్రీహర్షశకం – [ఉజ్జయినీరాజు]	2645	457
28. ఆంధ్రరాజ్య విభాగము; గుప్తవంశ ప్రారంభం. [గుప్త చంద్రగుప్తుడు]	2775	327
29. గుప్తశక ప్రారంభం	2775	327
30. అలెగ్జాండరు దండయాత్ర	2776	326
31. సముద్రగుప్తుని పట్టాభిషేకము	2782	320
32. గుప్తరాజ్యాంతము	3020	82
33. విక్రమార్కుని జననము; విక్రమార్కుని పట్టాభిషేకము [మాల్వారాజ్యము]	3000 3020	101 82
34. విక్రమశక ప్రారంభం	3044	57–58
35. వరాహమిహిర, కాళిదాసాది నవరత్నములు.	3044	57
36. క్రీస్తుశక ప్రారంభం	3102	క్రీ॥శ॥ప్రారభం
37. శాలివాహన పట్టాభిషేకం శక ప్రారంభం	3179	క్రీస్తుశకం 78
38. భట్టోత్పలుడు [జ్యోతిశ్శాస్త్రవేత్త]	3439	338

(కోట వెంకటాచలంగారి కలిశకవిజ్ఞానం ప్రథమభాగం 71 పుటచూడుడు.)

39. భాస్కరాచార్యులు – సిద్ధాంత శిరోమణి, లీలావతి గణితము, బీజగణితము, క్షేత్ర గణితము మొదలగు వానిని వ్రాసిన గొప్ప జ్యోతిశ్శాస్త్ర, గణితశాస్త్రవేత్త. (ఈతనికాల ప్రశంస కోట వెంకటాచలంగారి కలిశకవిజ్ఞానం ప్రథమభాగం 78 పుట లగాయితు చూడుడు)	కలిశకం 3587	క్రీ॥ శ॥ 486

	కలిశకం	క్రీ॥ శ॥
40. భోజమహారాజు పట్టాభిషేకము	3739	638
41. మహమ్మదు గోరీతో జరిగిన కురుక్షేత్ర యుద్ధము	4295	1193
42. భారత స్వాతంత్ర్యావతరణం	5048	1947

భారతీయ సోదర చరిత్రకారులారా! మనము దైనీకముగా యింతవరకు భారత చరిత్రలోపడిన పొరబాటులను తెలుసుకొని సవరించుకొందము భారతదేశ చరిత్రకు యెంత అపకారము చేయనగునో అంత అపకారము చేయబడినది. అది బుద్ధిపూర్వకమా లేక పొరబడుట వలననా యను విచారణ యిప్పుడు మనకనవసరము. ఇప్పుడు మన పండితులు గొప్ప పరిశ్రమచేసి లోగడ జరిగిన లోపములనన్నిటి చూపుచున్నారు ఇంతవఱకు మనకుండిన అభిప్రాయములను, ఆ తర్క-విధానమును వదలి భారత పండితుల నాదరించి వారివలన తెలిసికొందము! లేక మన స్వంతపరిశ్రమచే ప్రాచీన ఆస్థేయ విజ్ఞానమును భారత సాంప్రదాయానుసారముగా విమర్శించి చరిత్రను మనము వ్రాసుకొందము.

శ్రుతి :— "ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్యవరాన్నిబోధత॥"

తా॥ "నిద్రనుండి లేవండి. మేలుకొనండి. శ్రేష్ఠులైన పండితులను పొంది బోధింపబడండి." అప్పుడు సత్యము మీకు గోచరించును. అని శ్రుతిమాత మనలను మేల్కొలుపుచున్నది. భారతజాతి గత శతాబ్దమంతయు వంచింపబడినది. అవమానింపబడినది. తెలిసికొని సవరించుకొందము. అన్యోన్య సహకారముతో భారతీయ వాఙ్మయమును పరిశోధించి యథార్థ భారత చరిత్రను వ్రాసుకొందము!

యీ దిగువ ప్రాచీన పురుషుల కాలములు కలిశకం 5050 [క్రీ॥ శ॥ 1950] వరకు లెక్క చూపబడినవి.

ఏడవ మనువు అగు ప్రస్తుతము జరుగుచుండిన వైవస్వతమన్వంతరములో రాబడిన ప్రసిద్ధపురుషుల కాలగణనము.

అవతారములు	సౌరమానము ప్రకారం జరిగిన మానవ సంవత్సరములు
(1) మత్స్యావతార గతాబ్దాః	12,49,02,467
(2) కూర్మావతార గతాబ్దాః	12,07,00,469
(3) ఆది వరహావతార గతాబ్దాః	10,58,03,872
(4) శ్రీ నరసింహావతార గతాబ్దా.	8,64,59,129
(5) శ్రీ వామనావతార గతాబ్దాః	4,40,45,050
(6) శ్రీ పరశురామావతార గతాబ్దాః	1,46,01,052
(7) శ్రీ రామావతార గతాబ్దాః	1,46,16,006
(8) శ్రీ బలరామ కృష్ణావతార గతాబ్దాః	5,050
(9) త్రిపుర సంహారణార్థం రాబడిన బౌద్ధావతార గతాబ్దాః (గౌతమబుద్ధుడు కాదు)	46,31,064
(10) రాబోవు కలికావతారమునకు జరుగవలసిన కాలము	4,26,962

శ్రీ రామావతార గతాబ్దములు 1,25,36,984 అని కొన్ని చోట్ల కలదు. పొరపాటుబడి యుండవచ్చును. దీనినే పంచాంగములలో చూపుచున్నారు. ఇది విచారణీయము.

చక్రవర్తులు గతించిన కాలములు :

(1) హరిశ్చంద్ర గతాబ్దాః	11,98,24,232
(2) నలచక్రవర్తి గతాబ్దాః	10,36,17,039
(3) పురుకుత్స గతాబ్దాః	9,36,17,039
(4) పురూరవ గతాబ్దాః	8,16,12,011
(5) సగర గతాబ్దాః	5,10,28,458
(6) శిబి గతాబ్దాః	4,14,80,314

గతించిన రాజుల కాలములు :

(1)	అంబరీష గతాబ్దాః	4,08,31,044
(2)	గయరాజ గతాబ్దాః	3,99,20,454
(3)	పృథురాజ గతాబ్దాః	3,22,09,880
(4)	యయాతి గతాబ్దాః	3,10,31,040
(5)	శశిబిందు గతాబ్దాః	2,70,28,907
(6)	మాంధాత గతాబ్దాః	2,34,40,177
(7)	భగీరథ గతాబ్దాః	2,15,05,237
(8)	భరతరాజ గతాబ్దాః (దుష్యంతుసికొడుకు)	1,56,04,043
(9)	దిలీప గతాబ్దాః	1,56,08,977
(10)	రావణ గతాబ్దాః	1,46,27,012
(11)	కార్తవీర్యార్జున గతాబ్దాః	1,25,47,153
(12)	రంతిదేవ గతాబ్దాః	1,20,37,914
(13)	నహుషాబ్దాః	1,12,25,500
(14)	ఇంద్రద్యుమ్న గతాబ్దాః	49,891

సమాప్తము

"తత్సత్"

ఓమ్

ఆర్యావర్తః — పుణ్యభూమిః

ఆంధ్రమహాజనులకు విజ్ఞప్తి

ఆర్యులారా!

"ఆర్యవిజ్ఞానము" అను గ్రంథమున 1500 పుటలకు పైగాగల వీడు భాగములు మాత్రము 12 పుస్తకములుగ యిప్పటికి ముద్రణము చేయింపగలిగితిమి. అందు రెండవభాగము ఇంగ్లీషులో వేయుబడినది గాని అసలు తెలుగుమాతృక అచ్చుకాలేదు. లోగడ పాశ్చాత్య పండితులచే వ్రాయబడిన మనదేశ చరిత్ర లనేక ప్రమాదములతోగూడి పొరపాటభిప్రాయములతో నిండియుండిన యసత్య చరిత్రలని స్పష్టముగా రుజువుచెయబడినవి. భారతీయ వాఙ్మయమునుండి యదార్థ విషయముల సేకరించి యుక్తియుక్తముగను సప్రమాణముగను, వ్రాయబడిన అత్యుత్తమ గ్రంథములు.

దేశములో ప్రముఖులును, వార్తాపత్రికలును, మా ఆర్యవిజ్ఞాన గ్రంథములమీద చక్కని సమీక్షలు చేయుచుండిరి. గ్రంథములను చదివినవారలు తమ హర్షామోదములను దెలుపుచుండిరి. ఇప్పటికి ఏడు వేల రూప్యములకు పైగా ఖర్చుచేయబడినది. గ్రంథములమీద పెట్టబడినసొమ్ము వెంటనేతిరిగి యొకేమొత్తమున వచ్చునది కాదను సంగతందరు ఎఱింగినదే. ఇంకను యెనిమిదివేల రూప్యములుండినగాని మిగత గ్రంథము లచ్చుకానేరవు. అది యీ గ్రంథకర్తగారి శక్తిని మించిపోయినది. విజ్ఞాన తృష్ణగల ద్రవ్యవంతులు విరివిగా విరాళములిచ్చి పోషించినగాని మిగత భాగములు ముద్రింపబడజాలవు

ఇరువది సంll కంటె నెక్కువకాలము అనేక గ్రంథ వరిశోధన చేయబడి ప్రాచీనవిజ్ఞానమును ఆధునిక ప్రకృతిశాస్త్రముల దృష్ట్యా సమన్వయించి యీతరమువారికిని, రాబోవువారికిని ప్రాచీనార్య విజ్ఞానము పరతలామలక మగునట్లు చేయుటయే యీగ్రంథమాలలోని విశేషము. కాబట్టి భారతీయులందరు మాయుద్యమమునకు తోడ్పడి దీనిముద్రణ కార్యమును పూర్తి చేయించ ప్రార్థన.

సహాయమున్న గోరు విధానము

(1)	మహారాజ పోషకులు	రు 100_0_0
(2)	రాజపోషకులు	50_0_0
(3)	పోషకులు	25_0_0

వారిపేర్లు గ్రంథములో చేర్చబడును. పూర్తి శెట్టు 1 కి ముప్పది రూపాయిల కిమ్మతువరకు అగును. పై వర్గములలో చేరిన వారికి వెంటనే 23 రూపాయిల గ్రంథము లీయబడును. మిగత గ్రంథములు క్రమేపి పంపబడుచుండును. విజ్ఞానాభిమానులు వెంటనే వారుత్సాహించు విశాళమునంపి గ్రంథమాలలో సభ్యులుగా చేరగలందులకర్థింప బడు చున్నారు.

తయారైన గ్రంథములు.		అచ్చులోనున్నవి.
౧. బ్రహ్మాండసృష్టివిజ్ఞానం	రూ 3_0-0	౧. ఆర్యావర్త ప్రాచీనత
౨. మానవ సృష్టివిజ్ఞానము (ఇం)	,, 1_8_0	౨. ఆర్యుల ప్రపంచ వ్యాప్తి [౩ సంపుటములు]
3. కలికవిజ్ఞానం. (ప్ర. భా.)	,, 1_8_0	3. ఆర్యుల మతము
౪. ,, (ద్వి. భా.) (కలిరాజ వంశావళి)	} 2-4-0	౪. ఆర్యుల సర్వతోముఖ విజ్ఞానము
౫. ,, (తృ. భా.) కలిరాజ వంశావళి) శేషం	} 4-8-0	౫. అద్వైతబోధిని
౬. ఆంధ్రులు ఎవరు?	0_6_0	౬. నిర్విచార జీవనము
౭. ఆభాస క్రైస్తవము	1-8-0	౭. మానవ సృష్టి విజ్ఞానము (తెలుగు)
౮. జంబూ ద్వీపము	0_6_0	
౯. ధ్రువనివాస ఖండనం	3-8-0	
౧౦. భారతీయశకములు	2-0-0	
౧౧. గుప్తరాజు లెవరు?	1-8-0	
౧౨. అగ్నివంశపురాజులు (బహ్మక్షత్రశకములు)	} 1-8-0	

ఆర్యవిజ్ఞాన గ్రంథములు

గ్రంథకర్త:
కోట వెంకటాచలం
గాంధినగరం, విజయవాడ – 2

వలయువారు గ్రంథకర్తగారికి వ్రాసిన బడయగలరు.

ఇంతవఱకు అచ్చుఅయిన గ్రంథములు

౧ బ్రహ్మాండసృష్టి విజ్ఞానము

బ్రహ్మాండసృష్టి, భూగోళ, ఖగోళ వివరములు. సప్తసముద్రములు, సప్తద్వీపములు, జంబూద్వీప వివరములు, హద్దులు, చతుస్సాగరములు, దేవమానవాది వర్గసృష్టి, స్వాయంభువ మనువంశము యిత్యాది విషయములు. 234 పేజీలు, అట్టబెండు. వెల 3–0–0

౨ మానవసృష్టి విజ్ఞానము

(ఇంగ్లీషు తర్జుమా)

or

The Genesis of the Human Race

ఇందు వేదములలో చెప్పబడిన స్వాభావిక సృష్టి వివరములు; డార్విన్ పరిణామవాదము సంపూర్ణ సిద్ధాంతముకాదు, మానవసృష్టి, సృష్టికాలము; ప్రథమ సృష్టికి స్థానము; ఆర్యుల జనన దేశము ఆర్యావర్తమేనని దెలుపు ఋగ్వేద మంత్రములు, స్మృతులు, పురాణముల నుండి సూటిగా ఆర్యుల సృష్టిని వారు తూర్పునుండి అనగా ఆర్యావర్తము నుండి పశ్చిమదేశముల నాక్రమించిన వివరములు; సప్తసింధువుల వివరణము; దస్యులెవరు? ప్రాచీన భూగోళము ఇత్యాది వివరములు. భూగర్భ శాస్త్రము, భూగర్భ వస్తు పరిశోధన శాస్త్రవాక్యములతో సమన్వయించి వ్రాయబడిన 114 పేజీల గ్రంథము–వెల 1–8–0

3. కలిశకవిజ్ఞానము

(ప్రథమ భాగం) జ్యోతిస్సిద్ధాంతుల కాలనిర్ణయం

కలిశకం యిప్పటికి 5050 సం॥రములు జరిగినట్లు సప్తర్షి మండల చలనము ననుసరించి బుజువు ఆర్యభట్టు; భాస్కరాచారి మొదలుగాగల సిద్ధాంతుల కాల నిర్ణయములు, లోగడ చేయబడినవి తప్పులని బుజువుపఱచుచు కలిశకం .5050 జరిగినట్లు చూపుట. 124 పుటల గ్రంథం — వెల 1-8-0

4. డిటో ద్వితీయ భాగం

(కలిరాజ వంశావళి)

భారతయుద్ధము జరిగిన కలిశకమునకు పూర్వము 36 సం॥రము నుండి కలి 5050 (క్రీ పూ 3138 క్రీ॥ శ. 1950) వఱకు గల రాజుల జాబితా వారి రాజ్యకాలములు వారి కాలములలో జగిగిన విశేష విషయములను చెప్పుచు పాశ్చాత్య పండితులైన వెబరు, మాక్డనలు, రాప్సన్, స్మిత్, మొదలైనవారలున్నూ, హైందవ హూణ విద్వాధికులయిన భండార్కరు, హరప్రసాదశాస్త్రి మొదలగు వారలచే వ్రాయబడిన చరిత్రలోని పొరబాటభిప్రాయములను ఖండించుచు, సత్యవిషయములతో వ్రాయబడిన భారతదేశ చరిత్ర. కలిపూర్వం 1836 లగాయతు కలి 2775 వఱకు (క్రీ॥ పూ। 4938 ల క్రీ॥ పూ॥ 327 వఱకు) గల గ్రంథం. పుటలు 152— వెల 2-4-0

5. డిటో తృతీయ భాగం

(కలిరాజవంశావళిశేషం)

(గుప్తవంశము; బ్రాహ్మణరాజులు; వివిధ రాజ్యములు.)

ఇందు కలి 2775 ల॥ కలి 5050 వఱకు (క్రీ॥ పూ॥ 327 ల క్రీ॥ శ॥ 1949) ఆంధ్ర శాతవాహన సామ్రాజ్య పతనము; గుప్తవంశపు రాజులు; గుప్తశక నిర్ణయం; ఆంధ్ర సామ్రాజ్య విభాగము; బ్రాహ్మణ

రాజులు; మహమ్మదీయాది యితర రాజ్యముల చరిత్రకు సంబంధించిన వివరములు. జంబూద్వీప విభాగములు గల గ్రంథం – 314 పేజీలుగల వెల 4-8-0
గ్రంథము—

౬. అభిషిక్తవము

శ్రీకృష్ణభక్తులైన బ్రాహ్మణులు పాలస్తీనా మతములలో నుండి శ్రీకృష్ణభక్తిని పాలస్తీనా ఈజిప్టు మొదలగు దేశములలో ప్రచారము చేసియుండిరి. శ్రీకృష్ణ కథనే బైబిలులో యెక్కించుకొని క్రీస్తుగా మార్చియుండిరి. ప్రారంభ క్రైస్తవులు ముఖమున Y మార్కు నామమును ధరించుచుండిరను విషయములా యీ గ్రంథములనుండి సేకరించబడిన ప్రమాణములతో గూడిన గ్రంథం. 94 పేజీలుగల వెల 1-8-0
గ్రంథం.

౭. ఆంధ్రులెవరు?

ఆంధ్రదేశములోని ప్రజలు ఆర్యసంతానమనియు, వారి నొక కాలమున పరిపాలించిన "ఆంధ్ర" అను పేరుగల రాజు తనపేరును నాదేశమునకుంచి వ్యవహరించినందున నీదేశము కాంధ్రదేశమనియు, దేశములోని ప్రజలు ఆంధ్రులనియు వ్యవహరింపబడుచుండిరి. ఆంధ్ర జాతి స్వచ్ఛమైన ఆర్యజాతి అని బుజువుచేయబడిన గ్రంథము.
52 పేజీలు 0-6-0.

౮. జంబూద్వీపము

(అందలి విభాగములు)

ప్రాచీన భూగోళము, అందలి జంబూద్వీపాదులైన సప్తద్వీప ములు, సప్తసముద్రములు జంబూద్వీపమందలి నవవర్ష విభాగములు మొదలయిన వివరములు నవీన భూగోళమునకు సమన్వయించి డిగ్రీలు సహా యిచ్చి సమన్వయము చేయబడిన పుస్తకము. వెల 0-6-0

౯. ధృవనివాసఖండనము

224 పుటలు : : వెల 3–8–0

(శ్రీ తిలక్ మహాశయులచే వ్రాయబడిన "వేదములోని ఆర్యుల ఉత్తర ధృవనివాసము" అను గ్రంథముమీద పూర్వపక్షము. ఆర్యుల యుత్పత్తి ఆర్యావర్తమునందే నని సప్రమాణముగా యిందు బుజువు చేయబడినది.

౧౦. భారతీయ శకములు	వెల 2–0–0
౧౧. గుప్తరాజు లెవరు?	వెల 1–8–0
౧౨. అగ్నివంశపు రాజులు	వెల 1–8–0

గ్రంథములు వలయువారు దిగువ చిరునామాకు వ్రాయుడు :—

కోట వెంకటాచలంగారు
గాంధివగరం
విజయవాడ – 2.

పై గ్రంథములను గుఱించి వార్తాపత్రికలలోని "గ్రంథ సమీక్షలు, ప్రముఖుల అభిప్రాయములు" దిగువ వ్రాయబడినవి చూడుడు.

ప్రముఖుల అభిప్రాయములు

I

రాష్ట్రపతి, డాక్టరు
భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు

న్యూఢిల్లీ నుండి యిట్లు వ్రాసియున్నారు :

నూఢిల్లీ, 26–7–1949

ఆర్యా !

మీవద్దనుంచి యీరోజు వచ్చిన మానవసృష్టి విజ్ఞానము అనే పుస్తకము అందినది కొంచెము హెచ్చుతగ్గుగా పుస్తకం సాంతముగా

చదివినాను. అద్భుతంగా యున్నది. మీరు నిరాడంబరంగా యింత కృషి చేస్తున్నారన్న విషయము మాకు యిదివఱకు తెలియదు. ఆంగ్లమునందు తర్జుమా చేయించుట చాలా మంచిపని జరిగినది. అచ్చులోనున్న 11 పుస్తకములలో రెండవస్థానం వహించిన ఈ పుస్తకముగాక యింకను పదిపుస్తకములు రావలసియున్నవి. అవి అన్నియు ఇంత ముచ్చటగను యింత తేజోవంతముగను ఉందునని చెప్పుటకు సందేహము లేదు. మనవైపునుండి ఇంతటి గ్రంథము వెలువడినందులకు మీరాకు నా కృతజ్ఞత తెలుపు చున్నాను.

చిత్తగించవలెను.

(సరియైన నకలు) భో॥ పట్టాభి సీతారామయ్య

II

శ్రీ పరమహంసపరివ్రాజకాచార్యవర్య శ్రీజగద్గురు

శ్రీ విమలానంద భారతి స్వామివారు

శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతి దత్తాత్రేయమందిరం, కొత్తాళం, తెంకాశితా॥ యిట్లు వ్రాసియున్నారు—

క్యాంపు విజయవాడ,
13_10_49.

ఇంగ్లీషువారు... మనదేశచరిత్రమని, యెవరేది వ్రాసియున్నను అల్లికబుట్ట విధమునసే యున్నది. ఇప్పుడీ కోట వెంకటాచలవండితులు, వెనుకటివారు మనకున్న యాధారముల నేవిధముగ తారుమారు చేసి నదియు నందు కొన్నిటి ముఖ్యమైనవాని యెట్లు అక్షర్ధ చేసినదియు, తెల్పుచు సరియైన మార్గమును త్రొక్కి మన దేశమునుగూర్చి, సత్యమైన చరిత్ర నెట్లు బయలుపరచవలయునో విశదముచేయుచు తమకిక ముందు వచ్చువారలకు మార్గదర్శకులైరని చెప్పుట అత్యంత ముదావహము. ఇత్యాది—

III

కవిసామ్రాట్

శ్రీ విశ్వనాధ సత్యనారాయణ కవిగారు

బ్రహ్మశ్రీ కోటవెంకటాచలంగారి "ఆర్యవిజ్ఞానము" ఆంధ్రులెవరు? మొదలయిన గ్రంథముల వారు దయతో నాకు పంపించిరి. నేను చదివితిని. ఆంగ్లభాషా పండితులు మనపూర్వచరిత్ర భూగోళశాస్త్రమును, ఆర్యవిజ్ఞానమును తారుమారుచేసి మనదేశములో చెప్పరానంత యశాంతిని గలిగించిరి.

శ్రీ వెంకటాచలంగారికృషియు, ప్రతిభయు గొప్పవి. వారుబుజువు చేసిన ఈ విషయములే ఏ "బెర్రిడేల్‌కీత్" ఓ వ్రాసినచో నృత్యము చేయుదురు కాని దేశీయపండితుడు వ్రాసినచో నాదరించరు ఇత్యాది.

శ్రీ వెంకటాచలంగారిని విశ్వవిద్యాలయాలు 'డాక్టరేటు' లిచ్చి గౌరవించవలయును.

శ్రీ వెంకటాచలంగారికి అతృప్తి అక్కరలేదు. విజ్ఞానము అది దానికొరకే దానిని తెలుసుకొను వారికొరకు తెలుసుకొనగలుగు వారే తెలిసికొందురు తక్కినవారు విమర్శింతురు.

(సంతకం) విశ్వనాధ సత్యనారాయణ, 3-3-50.

IV

కె. యస్. రామస్వామి శాస్త్రియార్

రిటైర్డు డిస్ట్రిక్టు జడ్జి యీ ప్రకారం వ్రాసియున్నారు.

రాయపేట, మద్రాసు, 19-7-1949

My Dear Sir,

I thank you sincerely for sending me a copy of your excellent book "Manavasrishti Vijnanam". You have given convincing reasons for your views. I feel sure that your book will receive ever increasing public appreciation.

V

శ్రీ జటావల్లభుల పురుషోత్తము గారు, ఎం. ఏ.

[లెక్చరర్, S. R. R. & C. V. R. College, విజయవాడ.
కొవ్వూరు ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ సంస్కృత కళాశాలకు వెనుకటి అధ్యక్షులు.]

ఇట్లు వ్రాయుచున్నారు :—

సాధారణముగా గొప్పవారనిపించుకొనువారు పూర్వవయస్సులో నేదో కొంచెము సమాజసేవ గావించుటయు, దానిని గురించి గర్వించుటతోను వెనుకటి ప్రతాపమును చెప్పుకొనుటతోను ఉత్తర వయస్సును గడపుటయు జరుగుచుండును. పూర్వ వయస్సును విజ్ఞానాదానకాలముగాను, ఉత్తర వయస్సును విజ్ఞాన విసర్జన కాలముగాను గడపువారు కొలదిమందియే యుందురు.

శ్రీ కోట వెంకటాచలము గారొక గ్రంథకర్తయని వారితో సన్నిహిత పరిచయముగలవారికికూడ చాలమందికి నేటికిని తెలియదు. వీరు ముప్పది సంవత్సరములక్రిందట "అద్వైతబోధిని," "నిర్వికారజీవనము" అను రెండు గ్రంథములను రచించినారని వీరి మిత్రులకే చాలమందికి తెలియదు. అరువది సంవత్సరములు దాటిన తరువాత వీరు రచించిన గ్రంథములే ఇతర మిత్రులకువలె నాకును సువిదితములైనవి.

అంతకుపూర్వము వీరు కొంతకాలము తపస్సు చేసిరనియు, యోగాభ్యాసములో చాలకాలము గడిపిరనియు నేను విని యుంటిని. ఆ తపస్సునకును, సాధనకును ఇతర ఫల ముండుగాక ! కాని జిజ్ఞాసులను ముగ్ధులను గావించినట్టియు, అజ్ఞానాబ్ధిమగ్నుల నుద్ధరించునట్టియు, స్వదేశ వేషభాషా ధర్మాభిమానశూన్యులై, పడమటిగాలిచే శోషించిన ముఖవర్చస్సుగల భారతీయులలో నూతన తేజస్సును నింపునట్టియు, ఇంపుమీరు గ్రంథ పరంపర వీరి లేఖినినుండి బయల్వెడలుటయు, భారత భౌతిక స్వాతంత్ర్యావతరణమున కించుమించు సమకాలికముగనే యీ గ్రంథములు పుంఖానుపుంఖముగా ముద్రణాలయములనుండి బయల్వెడలి వైజ్ఞానిక సంచలనమును కల్గించుటయేకాక, భారతీయతా పునరుజ్జీవనమునకు పునాదులను వైచుటయే వీరి యోగతపస్సులకు దృశ్యఫలమని నేను తలంచుచున్నాను.

ఈ గ్రంథపరంపరపై నొక విపులసమీక్ష వ్రాయుటకు నాకెంతేని వాంఛకలదు. అది మరొకప్పుడు తీరగలదు. పాశ్చాత్య పండితులును, వారి ననుసరించిన దేశీయవిద్వాంసులును వేదములకును, రామాయణ భారతాది గ్రంథములకును నిర్ణయించిన కాలములును వారు సృష్టి క్రమాది విషయములపై తేల్చిన సిద్ధాంతములును సత్యములే యైనచో సనాతన ధర్మమనునది యెవ్వారికిని గ్రాహ్యము కాకపోవుటయు మనము గర్వించుచున్న ఆర్ష సాహిత్యము తప్పులతడకయగుటయు అనివార్యమగును. అంతప్రమాదము ఆధునిక భారతీయవిజ్ఞాన శోధకుల కృషివలన ఉపస్థితమై యున్నను వారిసిద్ధాంతములను సయుక్తికముగ ఖండించుటకు పూనుకొన్నవారు కొలదిమందియే కలరు. ఆకొలదిమందిలో ముందు లెక్కింపదగినవారు శ్రీ వెంకటాచలముగారు. ఈగ్రంథపరంపరా రచనా ప్రచురణములద్వారమున వీరు యావదాంధ్రలోకమును అధమర్ణులను (ఋణస్థులను) గావించినారు. ఈ గ్రంథములు ఇతరభాషలలోనికికూడ పరివర్తనము నొందుట ప్రారంభమైనందున విజ్ఞాన ప్రపంచములో ఆంధ్రుల కీర్తి యేయినుమడింపగలదు. హిందూధర్మవిజ్ఞానముల నీపటిష్ఠమైన ధోరణిలో కాపాడుచున్నందులకు శ్రీ వెంకటాచలముగారికి నా జోహారు లర్పించుకొనుచున్నాను. 25-9-50

VI

కవితిలక, కవితావిశారద, విద్వాన్

శ్రీమతి కాంచనపల్లి కనకాంబగారు

యెక్సు – లెక్చెరర్, క్వీన్ మేరీ కాలేజి – యిట్లు వ్రాసియున్నారు.

బెజవాడ, 6-10-49.

"బ్రహ్మశ్రీ కోట వెంకటాచలంగారు సృష్ట్యాదినుండి మానవజాతి యొనరించిన విజ్ఞానము మన ప్రాచీన గ్రంథములను చక్కగ పరిశోధించి పరించి "ఆర్యవిజ్ఞాన మను కుసుమములచే లోకుల కామోదమును గూర్చినిచ్చినారు -- జిజ్ఞాసువుల పాలిట కల్పవృక్ష మీ గ్రంథమాల యని చెప్పవచ్చును. ఆంగ్లేయభాషలో "మానవసృష్టి విజ్ఞానము"

(The Genesis of the Human Race) అను గ్రంథమును ప్రచురించిరి..... రెండవది అభాగకైస్తవము..... వెంకటాచలం గారి పరిశోధనయొక్క సారము నీ గ్రంథము వెల్లడిచేయుచున్నది. బ్రహ్మాండసృష్టి విజ్ఞానమునందు సర్వశాస్త్రముల సారమును ప్రోగుచేసి రించినారు. "కలిశకవిజ్ఞానము" ప్రథమభాగమును, ద్వితీయభాగమును కూడ చదివితిని. విద్యార్థులకు సైతమీ గ్రంథములు మిక్కిలి యుపకరించును. హిందువులందఱు ఆబాలవృద్ధులు పఠింపదగినవి వీరి గ్రంథములని భావించుచున్నాను."—

VII

శ్రీ దాసు త్రివిక్రమరావు పంతులుగారు

కొత్తగూడెం, 3-9-49.

.....The process of the Evolution of the Universe explained therein is covincing to all unprejudiced minds I have my own doubts as to whether the leaders of our secular state will give the book the attention it deserves. I hope it will enable the present and coming generations to know in an understanding manner the eternal truths contained in our ancient books.

VIII

శ్రీ సొలస బాపనయ్యగారు

బి. ఏ., బి. యల్., వకీలు, రాజమండ్రి.

13—7—49.

Dear Sir,

I thank you once more heartily for sending me the book "Manavasrishti Vijnanam" which I have read with great interest and benefit to myself, and admire the profound knowledge and close reasoning which it displays on the subject which greatly enhances the prestige of the Aryan Race.

IX

ఉయ్యూరు రాజాగారు

"తాము పంపిన 'మానవసృష్టి విజ్ఞానం' అనే ఇంగ్లీషు గ్రంథం గ్ అందినది. చాలా పరిశోధనచేసి తమరు నిర్ణయించిన విషయం." తమ గ్రంథము సావకాశముగా చదివి ఆనందించగలము.

X

శ్రీ ఇవటూరి సానందరావు, యలకుర్రు.

ఆర్యా! తమగ్రంథము లమూల్య విజ్ఞానదాయకములు. 18-9-49

XI

శ్రీ పెద్దిరాజు సూర్యనారాయణ పంతులుగారు

"మీగ్రంథము లామూలాగ్రముగా చదివినారము. భావ్యభ్యుదయమున కెంతయు చేదోడువాదోడుగ వన్నెకెక్కు దగిన చరిత్ర రాజములనుట కెట్టిసంశయము లేదు. 2?-9-50

పత్రికా సమీక్షలు

XII

కృష్ణాపత్రిక యిట్లు వ్రాయుచున్నది: ది 14 మే 1949

విజయవాడ వాస్తవ్యులగు శ్రీ కోట వెంకటాచలంగారు అద్వైత బోధినీ, నిర్వికారజీవనం, ఆభాసకైవల్యస్తవము, బ్రహ్మాండసృష్టి విజ్ఞానము, కలిశకవిజ్ఞానము, మానవసృష్టి విజ్ఞానం అనెడి ఉత్తమ గ్రంథముల రచించి ఆంధ్రమహాజనులకు అపారమైన సేవ చేసియున్నారు.

....."డార్విన్ సృష్టిక్రమము అసంపూర్తిగ నున్నదని ఋజువు చేయగలిగిరి." ప్రపంచ సృష్టి 195,58,85,050 సంవత్సరములక్రింద జరిగి యున్నదని స్పష్టపరచిరి.

భారతదేశ చరిత్ర పునర్నిర్మాణ యుగమున యిట్టి యుత్తమ గ్రంథము లందలి విషయము లెక్కవగా ఆచరణ యోగ్యములుగా నుండగలవు ..... వారి (ఆర్యుల) ఆధ్యాత్మిక శక్తి అపూర్వమని, నాగరికత నిరుపమానమని, ఆచార వ్యవహారములు సైన్సు ముఖ్య సూత్రములపై ఆధారపడి యున్నవని బుజువుచేయబడినది ... ఇత్యాది.

24 డిశంబరు 1949 సం॥ "కృష్ణాపత్రిక" యిట్లు వ్రాయుచున్నది:

"అద్వైతబోధినీ, నిర్విచారజీవనము, అభాసకైస్తవము, బ్రహ్మాండసృష్టి విజ్ఞానము, మానవసృష్టి విజ్ఞానము అనెడి అమూల్య గ్రంథములు ఆంధ్రలోకమున కర్పించి....."కలికకవిజ్ఞానము" ప్రథమ, ద్వితీయ భాగముల "శ్రీ కోట వెంకటచలంగారు" సమర్పించి కృత కృత్యులైరి.....ఆర్యభట్టు, కాళిదాసు, వరహామిహిరుని, భట్టోత్పలుని, భాస్కరాచార్యుల కాలప్రశంస గావించి జ్యోతిష సిద్ధాంతముల కాలనిర్ణయము బలపరచి పాశ్చాత్య విద్వాంసుల వితర్కములు ఖండించిరి..... ద్వితీయ భాగమున భీష్మ నిర్యాణం, శ్రీకృష్ణ భగవానుని కాలనిర్ణయముల నిదర్శనములతో నిర్ధారణచేసి, "పర్గిటరు" మున్నగు వారి సూచనల యందలి దోషముల స్పష్టికరించిరి.....గ్రంథకర్త వెంకటాచలంగారు పూర్వాచార పరాయణులైనను, చరిత్ర పరిశోధకులకన్న మిన్నలై పాశ్చాత్య చరిత్ర కారుల వ్రాతలు విమర్శకదృష్టితో పరిశీలించి సత్యాసత్యముల గ్రహించి జ్యోతిష, ప్రకృతివిజ్ఞాన సిద్ధాంతముల మనమునందిడుకొని సమన్వయింప జూచి తమ నిశ్చితాభిప్రాయముల నిర్భీతితో వెలిబుచ్చుట ప్రశంసనీయము."

XIII

జాగృతి: ది 15-8-1949 తేదీగల పత్రికలో

"ప్రప్రథమంలో మానవుడు యెక్కడ యెలా ఉద్భవించాడు, అతని సంస్కరణ చరిత్ర యేమిటి అన్న మూల సమస్యల్ని క్షుణ్ణంగా చర్చించి ఆర్య విజ్ఞానాన్ని సుబోధం చేస్తున్న ఆంగ్ల పుస్తకం."

XIV

THE HINDU, Sunday, July 17, 1949 (హిందూ పత్రిక).

Manavasrishti Vijnanam. (The Genesis of the Human Race.)

By Kota Venkatachalam (Author)

Gandhinagar, Vijayavada.

"This is an attempt to ascertain the cradle of mankind with the almost exclusive aid of Vedic testimoney. The author believes that the first man was an Aryan and that he was created in Aryavarta - the Valley of the Saraswati. etc.

XV

INDIAN REPUBLIC, Monday, July, 18; 1949.

(ఇండియన్ రిపబ్లిక్ పత్రిక)

Manava Srishti Vijnanam. By Kota Venkatachelam.....He points out that the first abode of the Aryans was Aryavarta. He quotes profusely from the Rigveda, Manusmriti, the Puranas, and the vedic commentaries. He supports his statements from the findings of the Geological and Archaeological researches etc.....An attempt is made in the work to stimulate in the minds of the students the spirit of research into this "all important matter of the writings of foreigners on the subject and rejecting what is not supported by Vedic writings, by the author is a wholsome feature. The maps supplied by Mr. Venkatachalam are useful. (See Pages 27, 81, 83).

The Appendix on the "Ancient Geography of the Puranas" is very interesting study. The section on modern countries which correspond to ancient names may be perused with interest. The problems raised are of practical value and should be solved with the aid of our own ancient literature and by a proper interpretation. The conclusions are thought provoking and deserve to be widely read and thought over.

The need for a reorientation of the study of Indian History is well indicated by the facts brought out in this work.'.

XVI

పెడరేటెడ్ ఇండియా

(The Genesis of the Human Race)

"In this exceedingly well written booklet, the author has collected and set forth all the Vedic and Puranic authorities bearing on the question of the origin of the Human race and original home of the Aryans.

His opening up of the mine of evidence relating to that question must appeal to the heart of every patriotic Indian." etc.

తా॥ గొప్ప అనుభవముతో వ్రాయబడిన ఉత్తమమైన ఈ చిన్న గ్రంథములో మానవజాతియొక్క యుత్పత్తిని గురించియు, ఆర్యుల యొక్క యుత్పత్తిని గురించియు వేదములు, పురాణములు మొదలగు గ్రంథములనుంచి ప్రమాణ వాక్యములను సమకూర్చుచు గ్రంథకర్త గారు వివరించి యున్నారు.

వీటినిగురించి సూటిగా జెప్పబడిన మన ప్రాచీన సారస్వతములో నిక్షేపింపబడియుండిన ప్రమాణ వాక్యములను బయటకు దెచ్చుటవలన, ఇదివరకు తెలియక బోయినను సాంప్రదాయ సిద్ధముగా వినుచువచ్చిన ప్రతి దేశాభిమానికి ఇవి ఉత్తేజము కలుగ జేయక మానవు.

XVII

ఆ. అంధ్రులెవరు? అనెడి గ్రంథముమీద ది 11-12-1949 "ఆంధ్రపత్రిక" సమీక్ష.

యదుకుల సంభూతుడైన ఆంధ్రనృపతి పేర మనదేశము "ఆంధ్ర దేశమై"నదని వీరు చెప్పుచున్నారు. (సంస్కృతభాగవతం, నవమస్కంధము 23 అధ్యాయం 5,6 శ్లోకములు - తెలుగుభాగవతము 9-685 వీరికి ప్రమాణము.)

"అత్యంతసమర్థతో వీరు తమ వాదమును నిలువబెట్టుకొను చున్నారు. ఈ వాదము చాలా బలీయమైనదనుట కెట్టి సందియమును లేదు.....వీరు అత్యంతసమర్థతో ప్రపంచించిన యీ వాదమును ఆంధ్రచరిత్రకారులు శ్రద్ధగా విచారించి నిర్ణయము గావింపదగుదురు. భవిష్యచ్చరిత్రకారులకు తోడ్పడునదగుటచేత వీరి కృషి అత్యంతము ప్రశంసనీయమగుచున్నది."

అభాసక్రైస్తవం

XVIII

తెలుగు స్వతంత్ర మద్రాసు. ది 29-10-49

"ఆభాసక్రైస్తవము" జిజ్ఞాస రేకెత్తించే చురుకైన విమర్శన పుస్తకం.....రెండువేల సంవత్సరాలకి పైనుంచి ఈజిప్టులో "క్రిష్ణయను" మతముంది...ఈవిషయాలన్నిటిని ఆయా గ్రంథాలనుండి సేకరించిన ప్రమాణవాక్యాలతో సహేతుకంగా వివరిస్తోంది" ఇత్యాది.

XIX

విజయవాణి పత్రిక, విజయవాడ. ది 3-11-48

"ఇది ఒక అపూర్వ ప్రజ్ఞాసమన్విత పరిశోధకగ్రంథం. భారత దేశంలో మన సంస్కృతి విజ్ఞానాలకు భంగం కలిగిస్తూ వున్న యీ రోజుల్లో ప్రజల కన్నులను తెరుస్తున్నదీ గ్రంథం" ఇత్యాది.

XX

ఆంధ్రవాణి విజయవాడ. ది 4-12-48

"క్రైస్తవమతము కల్పితమని ఋజువు చేయు గ్రంథము లన్నిటి కంటె యీ ఆంధ్రగ్రంథం యెక్కువ ప్రామాణికము గాగలదని చెప్పక తప్పదు. శ్రీ వెంకటాచలంగారు చేసిన చారిత్రక పరిశోధనకు ఆంధ్రు లెల్లరు ఋణపడియున్నారు."—ఇత్యాది.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA128B129
పుస్తకం పేరు	భారతదేశంలో జాతులసమస్య
తారీఖు	30/10/24
ముందు అట్ట	no
వెనుక అట్ట	no
మొత్తం పేజీలు	124
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	Triveni
పేజీలు విడదీసినది	Triveni
స్కాన్ చేసినది	RAMYA
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good